డబ్బు అహంకారం పుష్కలంగా ఉన్న ధనవంతులకీ
మానం అభిమానం ఉన్న సామాన్యులకీ మధ్య భేటీ!
నవ్వులు పండిన సరికొత్త పోటీ !!



కథ దర్శకత్వం కే బాలచందర్
రచన భమిడిపాటి రాధాకృష్ణ సంగీతం గోవర్ధన్
కెమెరా బాలకృష్ణ

విజయా లిథో

తొలిమాట

ప్రభుత్వరంగంలోని అన్ని శాఖలవారు అహోరాత్రము కృషిచేసి స్వాతంత్ర్య భారతావనికి మరింత వన్నె తేవాలని సర్వ విధాల ప్రయత్నిస్తున్నారు. ప్రతి మంత్రి(ణి) గారి బహిరంగసభ ఉపన్యాసంలో ఎక్కడో చోట ఈ పలుకులు ఎంతో వినసొంపుగా సభికులకు వినిపిస్తూ వుంటాయి. సంతోషం।

అయితే పార్టీలు, రాజకీయలు, పదవులు మారుతూంటాయి. తలక్రిందులౌతూంటాయి. వాళ్ళకొచ్చే నష్టం ఎక్కడా కనుపించదు. అది వారికి మామూలే! ప్రభుత్వ శాఖలలోగాని, రాజకీయాలలో గాని జరిగే అవకతవకలతో ఎదురు దెబ్బలు తినకుండా ప్రతి పౌరుడు తప్పించుకోగలడా? తప్పు జరిగిన తర్వాత ఎన్ని మార్గాలు వెతుక్కుంటే మాత్రం లాభమేమిటి? అలాటి తప్పులు ఖండించి సరిదిద్దవలసినది ప్రజలా? ప్రభుత్వమా?

తే. 27-6-68 దిన రాంచినుంచి, నంద్యాలనుంచి పోస్ట్ చేసిన రెండు రిజిష్టర్డు లేఖలు మూడు సంవత్సరాల తర్వాత తే [illegible]-71 దిన 'జ్యోతి' కార్యాలయానికి చేరాయి. చిరునామా స్పష్టంగా వుంది

తంతి తపాలాశాఖవారు అభినందనీయులు!

వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు!!

* * *

శ్వేత కాష్టం!! చూ. పే. 9

* * *

పెద్ద కథలాటి సీరియల్ 'పచ్చిక' ఈ సంచికనుంచే ప్రారంభం చూ. పే-17

* * *

పరిస్థితుల ప్రాబల్యంతో మనుష్యులు దూరమైనా, నిండుగా పండిన మనసుల్లో ఆత్మీయత మెండుగా వుంటుంది చూపరులు ఊహించలేకపోయినా. కానీ, విధిని ఎదుర్కొనటం ఎవరికి సాధ్యం!! చూ. పే....31

* * *

వచ్చే సంచిక వివరాలు చూ. పే. 16.

* *

[illegible]



దీపావళి ప్రత్యేక సంచిక

దీపావళికి ముందుగానే అన్ని హంగులతో, అనేకానేక ఆకర్షణలతో మీ అభిమాన రచయిత (త్రు)లు పవని నిర్మల ప్రభావతి, ఆచంట శారదాదేవి. తురగా జానకీరాణి, శివల జగన్నాథరావు. ద్విభాష్యం రాజేశ్వరరావు. గోపీచంద్. డి. కామేశ్వరి, సి. నారాయణరెడ్డి. పాలగుమ్మి పద్మరాజు, పొలాప్రగడ సత్యనారాయణ, కొడవటిగంటి కుటుంబరావు, ఆరుద్ర, దాశరధి, శ్రీశ్రీ, బీనాదేవి, యద్దనపూడి, పోల్కంపల్లి శాంతాదేవి, యం. రామకోటి, విహారి శాలివాహన, బొమ్మిరెడ్డిపల్లి సూర్యరావు, పర్వతనేని గంగాధరరావు రచనలతో మామూలు సంచికకు రెట్టింపు సైజులో వెలువడుతుంది.

ఆనవాయితీగా 'జ్యోతి'ని ఆదరించి అభిమానిస్తున్న పాఠకులకు, ప్రకటనదారులకు మా కృతజ్ఞతలు.

అదే విధంగా ఈ ప్రత్యేక సంచికను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

మేనేజరు
'జ్యోతి'
7-A శివాజీ స్ట్రీట్, టి. నగర్
మద్రాసు-17

ఉత్తరాలు

ఎడిటరు గార్కి—

అగస్టు సంచికలో ప్రచురించబడిన పవని నిర్మల ప్రభావతిగారి కథ 'బంధోపహతులు' చాలా బాగుంది. బంధువులతో బాధపడే మాలాంటివాళ్ళకు చక్కటి గుణపాఠం నేర్పిందీ కథ. వారికి మా ధన్యవాదాలు అర్పిస్తున్నాము.

యద్దనపూడి సులోచనా రాణిగారి సీరియల్ 'ఆశల శిఖరాలు' బాగా రక్తికడుతూందిప్పుడు.

ఇట్లు

... శ్రీమతి కె. కేశవరావు.

కోయంబత్తూరు.

* * *

గౌరవనీయులైన సంపాదకులకు,

పూర్వము వుండే 'జ్యోతి' లోని ఆకర్షణ యిప్పుడిప్పుడే కనుపిస్తూ వుంది ఇంకా కొంచెం కృషిచేస్తే యింకా బాగుంటుంది.

కథలు, సీరియల్స్, జోక్స్, కార్టూన్స్, చాలా బాగుంటున్నాయి. మరి కొన్ని క్రొత్త శీర్షికలు ప్రవేశపెట్టండి.

—యం. కాశీప్రసాద్,

బొంబాయి.

* * *

డియర్ ఎడిటర్ గారి ,

దినదినాభివృద్ధి చెందుతూన్న 'జ్యోతి'కి మా జోహార్లు. ఈ మధ్యకాలంలో ఎవ్వరూ వూహించనంత మార్పుతో పాఠకుల చేతుల్లోకి వస్తుంది. మా (మీ) జ్యోతి. ఇలాగే ప్రతినెలా సర్వాంగ సుందరంగా యింకా ఎక్కువ ఆకర్షణలతో వెలువడేందుకు ప్రయత్నించండి.

అగస్టు సంచికలో కథలన్నీ చాలా బాగున్నాయి. ముఖ్యంగా 'బంధోపహతులు' చాలా బాగుంది. రచయిత్రికి మా అభినందనలు తెలిపేది. ''రేవు నావ మరకాదు'' అనువాదమైనా సహజంగా జరుగుతున్నట్లనిపించింది. 'ఆశల శిఖరాలు', 'శిక్ష' సీరియల్స్ చాలా బాగుంటున్నాయి.

ఇట్లు

మీ

కమల

సరళ

విమల

—హైదరాబాద్

రాజకీయాలు

మనకూ రష్యాకీ జరిగిన ఒప్పందం మన దేశ రాజకీయాలలో ఒక ముఖ్య ఘట్టమని చెప్పాలి ఈ ఒప్పందం ప్రకారం మనపై ఎవరైనా దాడి చేస్తే రష్యా మనకు సహాయపడుతుంది బంగ్లాదేశ్ సమస్య కారణంగా మనకి పాకిస్తాన్‌తో విరోధం మరింత ఎక్కువైంది. పాకిస్తాన్, అమెరికా చైనాల ముద్దుబిడ్డ అయి వాటిఆసరా చూసుకొని మనతో కయ్యానికి కాలు దువ్వుతూంది. సరిహద్దుల్లో కొద్ది కొద్దిగా కాల్పులు మొదలెట్టింది. ఇలాంటి సమయంలో మన దేశం రష్యాతో ఒడంబడిక చేసుకుంది.


ఈ ఒడంబడిక జరిగినవెంటనే దాన్ని అందరూ హర్షించారు. రాజాజీలాంటివారే హర్షించారు. ఆ వేడి తగ్గగానే మెల్లగా అపస్వరాలు మొదలైయ్యాయి. ఈ ఒప్పందంవల్ల మన అలీన విధానానికి స్వస్తి జరుగుతుందన్నారు. మన స్వాతంత్ర్యానికి ముప్పు తప్పదంటున్నారు కొందరు రాజకీయ విమర్శ చేసరులు.

ఈ ఒప్పందం జరగనన్నాళ్లూ మన ప్రభుత్వ విదేశాంగ విధానం విఫలమయిందనీ. మన అలీన విధానంవల్ల మనకు మిత్రులు లేకుండా ఒంటరిగాళ్ళమయామనీ గగ్గోలు పెట్టేరు. తీరా రష్యాతో మైత్రీపరస్పరసహాయం ఒడంబడిక చేసుకున్నాక మన అలీన విధానానికి స్వస్తి జరిగిందనీ అంటున్నారు. అదే అమెరికాతో జరిగివుంటే చాలా సంతోషించి వుండేవారేమోకాని రష్యాతో ఒప్పందం యీ దేశభక్తులకు మింగుడు పడడం లేదు.

• • *

అమెరికన్ అధ్యక్షుడు నిక్సన్ చైనా వెళ్ళోస్తానని ప్రకటించాక. చైనాతో సంబంధాలు ఎంత లాభకరమో ప్రజలకు తెలియజేయడానికి అమెరికన్ ప్రభుత్వం ప్రచార సాధనాలన్నీ ప్రయత్నిస్తున్నాయి

మాటవరసకి 'పండా' పిట్టకథే తీసుకోండి. చైనాదేశంలోని ఎలుగుబంటిలాటి ఒకరకం జంతువును 'పండా' అంటారు. అమెరికాలోని 'జూ'లలో 'పండా' లేదని యిప్పుడు తెలుసుకున్నారట. లండన్ జూలో వున్న ఛీఛీ అనేదీ. మాస్కో జూలో వున్న ఆన్‌ఆన్ అనేవి ప్రపంచ ప్రసిద్ధిపొందిన పండాలట. పెకింగ్ జూలో ఏడెనిమిది పండాలున్నాయట. కాబట్టి నిక్సన్ మావోగార్ని కలిసినప్పుడు ఆయన నిక్సన్‌కు ఒక పెద్ద



పండాను బహూకరించక పోతారా అనే ఊహాగానం అమెరికాలో బయలుదేరిందట. అలా జరిగితే అమెరికన్ బాలలు మావోగారి కెంతో కృతజ్ఞులై వుంటారట. నిజమే. అమెరికన్ "కాగితపు పులి"కి చైనావారి 'పండా' సరియైన బహుమానం.

ఇప్పుడు అమెరికన్ పత్రికల్లో చైనా ప్రశంస జోరుగా సాగుతూందట. చైనా జనాభాను 70 నుండి 75 కోట్లనీ 8౦ కోట్లనీ పెంచుకుపోతూ చైనాతో సంబంధాలు ఎంత ముఖ్యమో వర్ణిస్తున్నాయట. ఇప్పుడు అమెరికావారు చైనాను క్రొత్తగా కనిపెట్టినట్టుగా మాట్లాడుతున్నారట. ఒక రెండు దశాబ్దాలపాటు అమెరికావారు చైనా అనే దేశమున్నదని గుర్తించలేదు. రష్యా, ఇండియా తదితర దేశాలు చైనాకు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వమివ్వండాలనికోరుతూ వస్తే అమెరికా అది పనికిరాదని అడ్డు తగిలింది. చైనా ప్రభావం వ్యాపించకుండా చెయ్యడమే ఇన్నాళ్ళూ అమెరికావారి విధానం.

అలాంటి దిప్పుడు హఠాత్తుగా చైనా పట్ల అనురాగం మొలకెత్తింది. వియత్‌నామ్‌లో పరాభవం పొంది, వియత్‌నామ్ యుద్ధంనుండి వైదొలగాలని అమెరికన్ ప్రజలు సాగించే ఆందోళనకు తట్టుకోలేక దేశంలో ఆర్థికపరిస్థితి దిగజారి, డాలర్ విలువ పడిపోయి ప్రభుత్వ ప్రతిష్ఠ గంగపాలవుతూన్న సమయంలో నిక్సన్‌గారు అమెరికన్ ప్రజల దృష్టిని మళ్ళించడానికి చైనాతో ప్రేమకలాపం మొదలెట్టారు. ఈ నాటకం రక్తి కడుతుందో లేదో నాటకం పూర్తి అయితేగాని చెప్పలేం. అది ట్రాజెడీ కావచ్చు కామెడీ కావచ్చు. ఏమైనా ప్రపంచ చరిత్రలో అదొక ప్రఖ్యాత ప్రేమగాథగా నిలిచిపోవచ్చు

—కృష్ణవేణి


GOLD FLAKE FILTER KINGS
సిగరెట్
GOLD FLAKE FILTER KINGS

ఏదైనా సరే అలవాటు చేసుకోవటం చాలా సులభం. తీరా మానాలనుకున్నపుడే ఎదురౌతుంది కష్టం.

నిజంగా అలవాటు చేసుకోవటం ఎంత సులభమో మానటమూ అంత సులభమే. అయితే చిక్కు యేర్పడేదల్లా మానటానికి ప్రయత్నించటంలోనే .... చుట్ట, బీడి, సిగరెట్ అలవాటు అంతే

మరి కవులూ, కళాకారులూ, దర్శకులూ, నిర్మాతలూ, డాక్టర్లూ, ఒకరేమిటి చాలామంది సిగరెట్ అలవాటు కలవారే.

ఆ మాటకొస్తే పెద్దవాళ్ళే కాదు ఈ రోజుల్లో చిన్న పిల్లలు కూడా కొందరు సిగరెట్లు కాలుస్తున్నారు.

సిగరెట్లు ఎందుకు కాలుస్తున్నారు అని ప్రశ్నిస్తే, కాల్చందే రాయటానికి 'కిక్' రాదు అంటారు కవులు. మూడ్స్ రావంటారు కళాకారులు. (పిల్లల విషయంలో అది ఫ్యాషన్; పెద్దవాళ్ళను ఇమిటేట్ చేయటం.) ఐతే సిగరెట్ లేందే జీవితమే లేదనుకునే చాలా మంది సిగరెట్ అలవాటును తుడిచేసుకొని కవిత్వం రాయగల్గుతున్నారు. జీవితాన్ని మామూలుగా గడుపగల్గుతున్నారు....

[illegible]

[illegible]

తాగని వాళ్ళు నిజంగా దున్నపోతులుగా పుట్టారా అంటే వచ్చే జన్మ సంగతి మనకు తెలియదుగాని ఈ జన్మలో చూసే దున్నపోతులన్నిటినీ పూర్వ జన్మలో మన తాత ముత్తాతలే అనుకోవాల్సొస్తుంది. ఈ విషయంలో ఎవరు ఏకీభవించినా ఏకీభవించకపోయినా పొగ తాగటం అనేది, అదే చుట్ట, బీడీ సిగరెట్ — ముఖ్యంగా సిగరెట్ కాల్చటం నేటి నాగరికతకు మార్కుగాని మార్కు ట్రేడ్ మార్కుగా కొంతవరకూ పరిగణించబడుతుంది.

కాదంటారా—పిగరెట్ ప్రకటనలొకసారి చూడండి, సిగరెట్ పరిశ్రమ తన ప్రచారం కోసం నిత్యం కోట్లొల్లలుగా వినాదాల్తో కూడిన ప్రకటనలు చేస్తున్నవి. కొత్త వినాదాల్ని సృష్టించిన వారిని బహూకరిస్తున్నది గూడా....

[illegible] స్నే[illegible]ంచుకోటానికి, పంచుకోటానికి, పెంపొందించుకోటానికి సిగరెట్‌ను మించిన కానుక మరొకటి లేదు....

* అయ్యో! తమరు పరాకు చిత్తగిస్తున్నారు; చిరాకులో వున్నారు ఇదో చిట్కా....

* గుబులుకు, దిగులుకు ఇది టానిక్.

* ఏకాంతంలో మీ కాంతం— సిగరెట్....

* సిగరెట్ మించిన నేస్తం మరొకటి లేదు....

ఇటువంటి ప్రకటనలు మనం తరుచూ పత్రికల్లో చూస్తూ వున్నాం. సిగరెట్ పరిశ్రమ తమ ప్రచారం కోసం ఏవో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నది.



ఆ నినాదాలకు తగ్గట్లే, సిగరెట్ సరదాగా జీవితంలో ప్రవేశించి చివరకు నిత్యావసర వస్తువై కూర్చుంది మరి.... కొందరు భోజనం లేకపోయినా వుండగలరు గాని సిగరెట్ లేందే వుండలేరు. ఉదయం నిద్ర లేచిందగ్గర్నుంచీ రాత్రి నిద్ర పోయేంతవరకూ కొందరి జీవితాల్ని

[illegible]

సిగరెట్లే నడుపుతున్నాయి. అంటే "సిగరెట్ లేందే నిద్ర పట్టదు, కాఫీ రుచించదు, పని చేయటానికి బుద్ధవదు, చదువుకుని వ్రాయను మనసవదు, ఎటు పోవటానికీ, ఏం చేయటానికీ తోచదు; చిరాకు

వేస్తుంది. మనసు పరాకును ఆలా పిస్తుంది....'' అంటారు కొందరు.

వాదం - ప్రతివాదం

సిగరెట్ పుట్టు పూర్వోత్తరాలేమైనా అది మానవాళి పుట్టు పూర్వోత్తరాలకే హాని కలిగించే 'కాన్సర్' వ్యాధికి కారణ మౌతున్నదని కొంచరు డాక్టర్ల వాదం. అందుకు వారు, సిగరెట్లను నిషేధించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావటానికి ప్రయత్నిస్తున్నారు; సిగరెట్లు కాల్చటం మానవుని, లేదా కనీసం తగ్గించమని సలహాలు ఇస్తున్నారు.

వాదానికి ప్రతివాదం ఎప్పుడూ వుండనే వుంటుంది. మంచికి ఎన్నో అవరోధాలు ఎదురౌతాయి మరి....అలాగే సిగరెట్ ఆరోగ్యానికి హాని కల్గిస్తున్నదన్న వాదాన్ని ఖండిస్తూ కొందరు శాస్త్రజ్ఞులు బయలు దేరారు. అది ఏదైనా హాని కల్గిస్తుందని, సిగరెట్లు మితంగా కాల్చటంవలన జరిగే హాని ఏమీ లేదని, సిగరెట్ల వల్ల కాన్సర్ వస్తుందన్న మాట ఒట్టిదని, సిగరెట్లు కాల్చని వాళ్ళలో గూడా చాలా మంది కాన్సర్‌తో బాధ పడుతున్నారని వారి వాదం.

ఏమైనా డబ్బుకు డబ్బు పోయే, ఆరోగ్యానికి ఆరోగ్యం పోయే అన్నట్లు - సిగరెట్లు కాల్చటంవలన డబ్బుకు డబ్బు, ఆరోగ్యానికి ఆరోగ్యం నష్టమౌతాయనేది అక్షరాలా నిజం....

సిగరెట్ పరిశ్రమను గూర్చిన వాస్తవాలు

ఉత్పత్తి :

1959 లో	2900 కోట్ల	సిగరెట్లు
1961 లో	6000 కోట్లు	....
1971 లో	10000 కోట్లకు పైగా	

★

ఎక్సైజ్ సుంకంద్వారా ప్రభుత్వానికి రాబడి	రూ. 250 కోట్లు
సిగరెట్ పరిశ్రమపై ఆధారపడి బ్రతికే కుటుంబాలు	50 లక్షలు




పొగాకుప్రీతి అల్లు రామలింగయ్య.

అవును మరి, సిగరెట్ కాల్చడం వలన ఆరోగ్యానికి హాని ఏదో విధంగా కలుగుతుందనటం నిజం.... శారీరకంగా, మానసికంగా గూడా.... సిగరెట్లలో వుండే నికొటైన్ మనిషిని బలహీనుడ్ని చేస్తుంది: నరాల దుర్బలతను, నిస్తేజాన్ని కలి



వచ్చేసంచికలో

సిగరెట్లు

మానేందుకు

చిట్కాలు

గిస్తుంది. ప్రతి భయంకరమైన కాన్సర్ వ్యాధికిగూడా త్రోవ చూపుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

నికోటైన్ లేని పొగాకు:

ఇందుకు కొందరు జర్మన్ శాస్త్రవేత్తలు నికోటైన్ లేని పొగాకును అభివృద్ధిపరచి, ఆరోగ్యానికి హానిచేయని సిగరెట్‌ను తయారుచేయటానికి ప్రయత్నిస్తున్నారు; ఈ ప్రయత్నాల్లో నికోటైన్ తక్కువశాతం వుండే పొగాకును అభివృద్ధి చేయటంలో వీరు కృతకృత్యులయ్యారు.

నికోటైన్ లేని సిగరెట్లను కాల్చినా ఊపిరితిత్తుల్లోకి పొగ పోక తప్పదుగా, పొగఅంటే కలుషితమైన గాలే కదా, కావున ఎలాగూ ఆరోగ్యానికి హాని తప్పదు; అయితే ఆ హాని అతి మెల్లిగా మనకు తెలియకుండా, తెలుసుకోటానికి అందకుండా జరుగుతుందన్న మాట. అటువంటప్పుడు సిగరెట్లు మానివేస్తే ఏ బాధా వుండదు, అయితే మానటం ఎలాగనేదే బాధ మరి.

నిజం, ఏ అలవాటైనా ఉన్నపాటున మానుకోవటం కష్టమేమరి: హాస్యనటుడు అల్లూరి రామలింగయ్య అన్నట్లు, 'మేడ దిగాలంటే పైనుంచి కిందకి దూకితే యెలా, ఒక్కో మెట్టూ కిందకు దిగాలి గాని....'' అలాగే సిగరెట్ మానటానికి మెట్లులాగా చిట్కాలు.... *

(వచ్చే సంచికలో)

నేడు పాశ్చాత్య దేశాల్లో సిగరెట్లను నిషేధించమనే నినాదాలు ముమ్మరంగా బయలుదేరాయి; అయితే ఈ విషయంలో చట్టం తీవ్రమైన చర్యతీసుకునే అవకాశం లేకపోవడంవలన ఈ సమస్యను మరో విధంగా పరిష్కరించటానికి వారు పూనుకున్నారు. పత్రికల్లో సిగరెట్ల ప్రచారం పరిమితం చేయబడింది; టెలివిజన్ రేడియో ప్రసారాల్లో నిషేధించబడింది గూడా, అదలావుంచి, ప్రతి సిగరెట్ పాకెట్ మీద సిగరెట్టు కాల్చటంవలన జరిగే హానిని గూర్చి హెచ్చరికలు ప్రచురించటానికి పరిశ్రమ అంగీకరించింది. పొగాకు పరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహించటం మానుకుంది.

ఇక మన భారత దేశంలో ప్రభుత్వం సిగరెట్లు కాల్చటాన్ని నిషేధించకపోగా నిరుత్సాహపరచటానికి గూడా ప్రయత్నించటంలేదు. పైపెచ్చుకు పరిశ్రమలో మరింత ప్రోత్సాహ మివ్వటం జరుగుతున్నది. అవును మరి. సిగరెట్ పరిశ్రమ వలన ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం ద్వారా కొన్ని కోట్ల రూపాయలు లభిస్తున్నది. ఈ మొత్తాన్ని అధికంగా రాబట్టుకోటానికి ఏటా సిగరెట్లపై పన్నులు అధికం చేయబడుతున్నాయి. అదేమంటే, ''మీరు మానుతారనీ; మానలేకా ఎక్కువ డబ్బుపెట్టి కొనికాల్చండి'' అంటుంది ప్రభుత్వం. ప్రభుత్వం పన్నులు అధికంచేస్తే పరిశ్రమలో పోయిందేముంది! పన్ను అధికమయ్యే కొద్దీ ధరలు పెరిగిపోతూ ఉంటాయి. కాని కాల్చేవాళ్లు లేకపోతేగా పరిశ్రమకు బాధ. (ఈ యేడాది సిగరెట్లపై ఎక్సైజ్ సుంకంద్వారా ప్రభుత్వానికి 250 కోట్లకు పైగా ఆదాయం లభిస్తుందని అంచనా.)



1959 లో మన దేశంలో 2900కోట్ల సిగరెట్లు ఉత్పత్తిచేయబడ్డాయి. 1974లో ఈ ఉత్పత్తి 6000 కోట్లకు పెరిగింది. ఈ యేడాది ఈ సంఖ్య 10000 కోట్లకు పెరుగుతుందని అంచనా. మన దేశంలో



శ్రీ శ్రీ

ఉత్పత్తయ్యే సిగరెట్లు కొన్ని ఇతర దేశాలకు, ఇతర ఖండాలకు గూడా ఎగుమతవుతున్నాయి.

మన దేశంలో ఉన్నతస్థాయికి చెందిన 11 సంస్థలు, కొన్ని చిన్నసంస్థలు కలిసి సుమారు 160 రకాల సిగరెట్లను తయారు చేస్తున్నాయి. వాటిలో పాతిక భాగం ఫిల్టర్ సిగరెట్లు,

ఈ సంస్థల్లో 93 శాతం (కొన్ని పూర్తిగా, కొన్ని కొంతమేరకు) విదేశాలకు చెందిన సంస్థల అదుపులో వున్నాయి. అంటే భారతదేశంలో సిగరెట్ల పరిశ్రమ గడించే లాభాల్లో ముప్పాతిక భాగం విదేశాలకు చేరుతుంది.

మనదేశంలో సిగరెట్ పరిశ్రమ యాభై లక్షల మందికి జీవనోపాధి కలిగిస్తున్నదనటం నిజం, సిగరెట్లను నిషేధించటంవలన వారి జీవనోపాధి పోతుందని, ప్రభుత్వానికి రాబడి తగ్గుతుందని పత్రికలు అడ్వర్‌టైజ్‌మెంట్ రాబడి కోల్పోతాయని వాదించే వాళ్ళున్నారు. రాబడి పోతుందని ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటామా!

పెద్దకథ



"మూడు రోజులనుండి ఇంటిని సర్దుతూనే ఉన్నావు కదే, సావిత్రీ! అబ్బాయి వచ్చే వేళకు కూడా సర్దుతూనే ఉంటావా?.... నీదో నీ తిక్క. అనవసరంగా ఒళ్లు అలిపించుకొంటున్నావు గాని—ఇది పల్లెటూరి ఇల్లు. ఎంత సవరించినా ఇంకా సర్దేదేదో ఉందనే అనిపిస్తుంది. పట్నవాసంలో ఉండి పెద్దపెద్ద వాళ్ళ ఇళ్ళలో పని చేశావేమో—అలాగే తయారు కావాలంటావు ఈ ఇల్లు!''

ముఖం చాటు చేసుకొని నవ్వింది సావిత్రి.

''ఇక చాలుగాని భోంచేసిరా పో. ఇంకేదైనా ఉంటే తరువాత సర్దవచ్చు గాని.''

''మీ అబ్బాయి వచ్చాక చేసూ కూర్చొంటే ఏం బాగుంటుందమ్మా?

పోల్కంపల్లి శాంతాదేవి

అయిపో వచ్చింది. కొంచెం పక్క బట్టలు, వీధి వసారాలో బాబాయ్‌గారు వాడుకొనే దిండుగలేబులూ మార్చాలి.'' ఇస్త్రీ గుడ్డలు తీయడానికి అల్మైరా తాళం చెవులు తీసుకొని వెళ్ళబోతుంటే కళ్యాణి అంది.

''రెండు మూడు రోజుల కోసం ఇంత ఆర్భాటం చేస్తున్నావు. రెణ్నెల్లు సెలవు పెట్టి అంత దూరం నుండి వాడొచ్చినా ఇక్కడ రెండు రోజుల కంటే నిలువలేడు. పట్నం వెళ్ళి స్నేహితులతో గడపడమే వాడు చేసే పని."

సావిత్రి ఆగి అంది: "అన్నీ మీరే చెబుతారు. ఇల్లు నీటుగా ఉండదని, ఇంత మంది నౌకర్లు చాకర్లు ఉన్నా ఇల్లు అస్తవ్యస్తంగా ఉంటుందని, పట్నవాసపు వాతావరణంతో విసిగి, ప్రశాంతంగా నాలుగు రోజులు పల్లెపట్టున గడిపి పోదామంటే నిమిషం నిలువ బుద్ధి కాదు—అని మీ అబ్బాయి అంటారని చెప్పారు. రెండు రోజులు ఉన్నా, రెండు నిమిషాలు ఉన్నా ఇల్లు నీటుగా, కంటికి ఆనందంగా ఉండడం అవసరమే. వచ్చి పోయేవాళ్ళ కోసం కాకపోయినా ఉన్నవాళ్ళకు ఇల్లు నీటుగా సర్దిపెట్టి ఉండడం అవసరం లేదా?''

జమీందారీ ఫాయిదాకు చెందిన కళ్యాణి వాళ్ళది చాలా గదులున్న పెద్ద మేడ. ఏ ఒక్కటీ కూడా అలంకారప్రాయంగా ఉండదు. ఏ గదిలో చూచినా అస్తవ్యస్తంగా వదిలి వేసిన సామగ్రి. ఓ మూల వాసనొడ్లు, ఓ పక్క వేరుశెనక్కాయ, ఓ పక్క కొబ్బరికాయ, పైన గోడలకుండే చిలక్కొయ్యలకు ఎడ్ల తలుగులో, ఈతనారో ఏదో ఒకటి అసహ్యంగా వ్రేళ్ళాడుతూంటాయి. ఇంటి నిండా ధాన్యపు కుప్పలేమోగాని శుభ్రత అన్నది పోయింది. దొరసాని పిల్లల్ని కనడంలో బలహీనమై ఇంటి పని అంటే బొత్తిగా ఓపలేనిదై పోయింది. పని వాళ్ళతో చెప్పి చేయించే నేర్పు అసలే లేదు. అందుకే ఏ గది చూచినా ఇరకాటమై అసహ్యంగా కనబడుతూంటుంది.

ఏడాది క్రింద రాజమ్మణ్ణి ద్వారా ఇక్కడ పనిలో కుదిరిన సావిత్రికి పైపై పనులతోటే పొద్దు గ్రుంకి పోతుంటే ఇల్లు సర్దితే బాగుంటుందన్న ఊహ ఎప్పుడూ రాలేదు.

మూడు రోజుల క్రితం పెద్దకొడుకు హరనాథ్ నుండి రెణ్ణెల్లు సెలవు పెట్టి వస్తానంటూ ఉత్తరం వచ్చింది. కళ్యాణి అప్పుడప్పుడూ చెప్పే మాటలను బట్టి, అతడి స్వభావమే గాక స్వరూపం కూడా ఊహించుకో గలుగుతూంది సావిత్రి. పాతికేళ్ళ కోడెవయసు. తండ్రి కంటే ఓ బెత్తెడు ఎత్తుగా ఉంటాడంటే బాగా ఎత్తైన విగ్రహమే ఉంటుంది. అంతా వాడిది తండ్రి పోలికేనంటుంది తల్లి.

వయసు ఏభయ్యో పడిలో పడినా ఉమాపతి రావులో ఆడవాళ్ళను అమితంగా ఆకర్షించే హుందాతనం ఇప్పటికీ కొట్టవచ్చినట్టు అగుపడుతూంటుంది. ఆ పోలికలో పాతి కేళ్ళ యువకుడు ఆడవాళ్ళను ఎంతైనా వెర్రివాళ్ళను చేయవచ్చు. ఇదివరకు రెండు మూడు పెళ్ళిచూపులు కూడా జరిగి పిల్ల నచ్చలేదని నిరాకరించాడంటే అతడెంత మన్మథుడో?

ఎత్తవలసినవి గాదెలకూ గంపలకూ ఎత్తి, ఎన్నాళ్ళగానో స్వేచ్ఛనేర్పరచు కొన్న పందికొక్కుల నివాసాలను పూడ్చి, శుభ్రంగా చెత్తా చెదారం ఊడ్చి ఇక్కడివి అక్కడా అక్కడివి ఇక్కడా తీసి పెట్టి— ఇంటిని అందంగా, ఆకర్షణీయంగా మార్చి వేసింది సావిత్రి ఈ మూడు రోజుల నుండి.

అనవసరంగా అలిసి పోతున్నావని విసుక్కొంటున్నా ఓ పక్క మెచ్చు కొంటూనే ఉంది కళ్యాణి. "కొత్తకొత్త సామాన్లు లేకపోయినా ఉన్నవి ఉండ వలసిన చోట ఉంచితే ఎంత అందం వస్తుందో ఇంటికి—చేసి చూపించావే, సావిత్రీ!"

దిండు గలేబులు తీసుకొని అవతలికి వెళ్ళింది సావిత్రి.

అరుగు మీద పరచిన తివాసీ మీద గోడవార దిండ్ల మీద చేరబడి రైతులతో వ్యవసాయానికి సంబంధించిన సంగతు లేవో చర్చిస్తున్నారు రావుగారు. ఆయన లేచేవరకు ఆగాలంటే పట్నం దొరగారు దిగబడతారేమో!

"బాబాయ్, మీరు కొంచెం జరుగు తారా! గలేబులు మార్చి వెడతాను."

సావిత్రి భోజనానికి వెళ్ళేప్పటికి మధ్యాహ్నం రెండు దాటిపోయింది.

2

వెనుక నౌకరు సూటుకేసు పట్టుకు వస్తూంటే ఫుల్‌సూట్‌లో నిండుగా రెండు సంవత్సరాల తరువాత గడపలో అడుగు పెడుతూన్న పెద్దకొడుకును మమ తగా చూస్తూ, "బాగున్నావురా, హరీ? ఎంత పెద్ద ఉద్యోగమైనా రెండేళ్ళా ఇంటి ముఖం చూడకుండా పోవడం?" అంది కళ్యాణి.

"......................" మౌనంగా చిరునవ్వు నవ్వి చేతులో ఉన్న లెదర్‌కేసు తెరిచి చాక్‌లెట్లు తీసిచ్చాడు చెల్లెలికీ, తమ్ముడికీ—హరనాథ్.

"వెళ్ళు. వెళ్ళు! ఈసారి ముక్కుకు తాడు వేసిగాని పంపను."

"......................" తిరిగి చిరు నవ్వే సమాధానమైంది. మరొక్కసారి అందరి క్షేమ సమాచారాలు విచారించి పైకి వెళ్ళబోతూ "నా గది తాళం చేతు లిటివ్వమ్మా!" అన్నాడు హరనాథ్.

'సావిత్రీ!" అంటూ హడావిడిగా

వెడుతూన్న తల్లిని విస్మయంగా చూస్తూ చెవులు రిక్కించాడు.

"పైన గది తాళం చేతులేవీ?"

"ఇదుగోనమ్మా....వచ్చాడా మీ అబ్బాయి?" మృదువుగా, సొంపుగా ఉందా కంఠం.

"ఎవరీ సావిత్రి కొత్తగా!" తల్లి అందిస్తూన్న తాళం చెవి అందుకొంటూ ఆవిడ ముఖంలోకి చూచాడు గాని, అతడి సందేహం గుర్తించకుండా మొదటికంటే హడావిడిగా వెళ్ళిపోయింది—"ఫలహారానికి ఆలూబోండా చెయ్యమని సావిత్రికి చెప్పాలి" అంటూ.

"కొత్తగా వంటకు కుదిరిన మనిషా? ఇదివరకు చేస్తున్న రాజమ్మణ్ణి వెళ్ళిపోయి ఉంటుందా? రాజవ్వ అప్పటికే ముసలిదై పోయింది కదా—బిడ్డ దగ్గరికి వెళ్ళిపోయో, చచ్చిపోయో ఉంటుంది!"

గొంతును బట్టి పడుచు పిల్లగా చక్కని చుక్కగానే ఊహించుకోవచ్చు. ఈ వయసులో వంటకు కుదిరిందంటే బహుశః వితంతువు అయిఉంటుంది.

"చూడాలి. నా ఊహ లెంతవరకు నిజమౌతాయో!" కుతూహలంగా అనుకొంటూ గదితలుపులు తెరిచాడు హరనాథ్. గది ఇదివరకటిలా లేదు. అతడెప్పుడు వచ్చినా తల్లి శుభ్రంగా ఊడ్పించి ఉంచేది గాని. ఏ వస్తువూ ఉన్నచోటునుండి కదిలించబడేది కాదు. ఇప్పు డంతా మార్చివేయబడింది.

కిటికీ దగ్గర టేబిల్ మీద చక్కగా పువ్వుల డిజైను కుట్టి, అప్పుడే ఇస్త్రీ నుండి తీసినట్టున్న టేబిల్ క్లాత్, ఆ పైన ఏవో రెండు వీక్లీలు, పక్కకు విలక్షణంగా తుడిచిఉంచిన అద్దం ముందు బ్రష్షులో నల్లటి దువ్వెనా - ఇటు పక్క పట్టెమంచం, మీద తెల్లటి దుప్పటిపరిచిన మెత్తటిపరుపు-ఎవరిచేతి నాణ్యమో గాని తనకు నచ్చినట్టుగా ఉందా గది. రైలు ప్రయాణంలో అలసినమేను ఒక్కసారి మెత్తటి పానుపు మీద వాల్చాలని పించింది.

దుస్తులు మార్చి తుండూ సబ్బుపెట్టె తీసుకొని క్రిందికి వెళ్ళాడు హరనాథ్. స్నానం చేసివచ్చేప్పుడు, పోయేప్పుడూ కూడా ఆమె కనబడుతుందేమోనని చూచాడు గాని-కనపడలేదు.

"మీరు నూరేళ్ళు బతకగలిగినందుకు ముఖ్యమైన కారణం చెపుతారా?" అన్నాడు పత్రికా విలేఖరి.

"నేను 1871 లో పుట్టి ఉండటమే ముఖ్యమైన కారణం!" అన్నాడు శత వృద్ధు.



"హరీ!" నిద్రనుండి లేచివచ్చారు ఉమాపతిరావుగారు. "ప్రయాణం కులాసాగానే జరిగిందా?"

"ఆఁ "

"వెళ్ళి కాస్సేపు విశ్రాంతి తీసుకో తరువాత మాట్లాడుకొందాం."

పైకివచ్చి ఇస్త్రీ పంచె షర్ట్ తీసి వేసుకున్నాడు ఏం చేస్తున్నా అతడి చూపులన్నీ మెట్లవైపుగానే ఉన్నాయి

తమ్ముడుగాని, చెల్లెలుగాని వస్తే సావిత్రి గురించి అడగాలని. ఎవరూ రాలేదు అరగంటదాకా!

సూట్ కేస్‌లోంచి ట్రాన్సిస్టరు తీసి ట్యూన్ చేసి, ఎక్కడినుండో మళయాళం ఫిల్మ్ సంగీతం ప్రసారమౌతూంటే టేబిల్‌మీద ఉంచేసి వచ్చి పక్కమీద వాలాడు. ట్రెయిన్‌లో కాలక్షేపానికి కొన్న ఇంగ్లీషు మాగజైను తిప్పేస్తూ.

"ఫలహారం తీసుకోండి."

చటుక్కున ముఖంముందు నుండి పత్రిక తొలగించి మెడతిప్పి చూచాడు హరనాథ్.

అప్పటికే ఆమె వెనుదిరిగింది. దీర్ఘమైన జడ పిరుదులమీద నర్తిస్తూంటే చకచకా నడిచి వెళ్ళిపోయింది. రవికకూ, చీరకట్టుకూ మధ్య బెత్తెడు శరీరం తెల్లగా, అరటిరిబ్బలా మెరుస్తూంటే. గుండ్రంగా ఉన్న భుజాలమీద కోలగా ఉన్న మెడ చిన్నగా, అందంగా కదులుతూంటే, షుమారైన ఎత్తుతో-' నా ఊహ అబద్ధం కాదు. తలుచుకొంటే మంచి డిటెక్టివ్‌ను కూడా కాగలనేమో అను కొన్నాడు కొంచెం గర్వంగా.

టిఫిన్‌లు, టీలు ఉన్నచోటికి తెచ్చి అందివ్వడం కొత్త పద్ధతి. రాజమ్మణ్ణి కాలంలో ఎవరికి ఏది కావాలన్నా వంటింట్లోకి వెళ్ళవలసిందే. హరనాథ్ పుట్టక ముందునుండీ ఉంటూన్న వంటమనిషి రాజమ్మణ్ణి. అంతా వెనుకటి తరహా. వయసు తగ్గిపోతుంటే ఓపలేనితనం. చేతగానితనం చోటు చేసుకొన్నాయి ఆవిడలో. ఏదో వెనుకటినుండి తమలో కలసిపోయిన మనిషి అని ఆవిడ పెట్టిందేదో తిని బయట పడడమే గాని ఆమెను పనినుండి మాన్పించి మరో చురుకైన మనిషిని పెట్టుకోవాలన్న ఆలోచన రాలే దెవరికీ.

శంఖును మలిచినట్టున్న చెయ్యి టీ కప్పుతో టేబిల్ మీదికి వచ్చింది ప్రక్కనుండి. తెల్లటి తెలుపును ఎత్తిచూపుతున్నట్టుగా చేతికి రెండు నల్లకాపీలు.

ఆసక్తిగా చటుక్కుని ముఖం తిప్పి చూచాడు హరనాథ్.


"నీలకాంతా!" దిగ్భ్రమగా పిలిచాడు.

సావిత్రి ఇటు ఒకక్షణం శ్రద్ధగా చూచి ముఖం తిప్పుకొని వెళ్ళబోతూ మందంగా అంది: "నా పేరు సావిత్రి నీలకాంత కాదు."

చివాలున లేచి ఆమెను పట్టుకోబోతే చేతికి అందింది నిడుపాటి జడ. "ఏమిటీ నాటకం? ఇక్కడి కెలా వచ్చావు?"

అతడి ముఖంలోకి చురుగ్గా చూచి. కఠినంగా అంది : "ఏమిటిది? వదలండి. నా పేరు సావిత్రి. కళ్ళకు పైత్యం చుట్టుకొందేమో కొంతిపొడి తెచ్చిపెడతా నుండండి!

ఆమె భుజాలుపట్టుకొని ఉద్వేగంతో



గద్దించాడు. "నిజం చెప్పు. అతడు వదిలేసిపోతే బ్రతుకు తెరువుకోసం వచ్చావా ఇక్కడికి"

"........"అర్థంకానట్టు చూచింది.

అసహనంగా అరిచాడు. "పేరు మార్చుకొన్నంత మాత్రాన మనిషివి మారలేవు. ఒకేఒక్కసారి కొద్దిక్షణాలే చూచాననుకో. అయినా నీ ముఖంలో ప్రత్యేకాకర్షణ అందంగా వంగిన ఒత్తయిన ఆ కనుబొమల కలయిక ఎన్ని జన్మలకూ మరిచిపోలేను. చెప్పు! నిజం చెప్పు! మీ అమ్మకు కబురుచేస్తే నువ్వెవరినో తీసుకొనిలేచిపోయావని తెలిసింది."

"మీరు ఎవరి సంగతో మాట్లాడుతున్నారు. రాజవ్వ ఇక్కడ కుదిర్చింది నన్ను. నా పేరు సావిత్రి. శాంతంగా స్థిరంగా అని ఒక్కఊపులో విదిలించేసి కొని మెట్లకేసి పరుగుతీసింది సావిత్రి.

'నీ తెలివితేటలు నా దగ్గర సాగవు. నువ్వెవరివో తేల్చకపోను...." ధీమాగా చేతిలోకి కప్పు తీసుకొన్నాడు హరనాథ్.

నీడలు దీర్ఘమౌతుంటే కిరణాలలో వాడి తగ్గించుకొంటూ పశ్చిమ దిక్కుగా ఒరిగిపోతున్నాడు సూర్యభగవానుడు తరాలనాటి అడవిమొల్ల క్రింద అంతలావు బుడం కట్టుకొని పైకి ఎగబ్రాకి వచ్చి

కిటికీలోంచి తొంగిచూస్తూంది. నిండా మల్లెమొగ్గలు కొద్దిసేపటిలో విచ్చుకోడా నికి తెల్లగా పండుబారాయి.

కిటికీ పక్కగా నిలబడి దూరంగా కనుపించే వీ లాంకేపి చూపులువోనిచ్చాడు హరనాధ్. ఇంకా వర్షరుతువు ప్రారంభం కాలేదు. మోటబూపులక్రింద కొద్ది కొద్దిగా వరిపైరు పెంచారు. మండు వేసవిలో ఎక్కడ ఏ చిన్న మొక్కచూచి నా ప్రాణం లేచివస్తుంది.

క్రింద సావిత్రి గొంతు వినిపించి ఊచల దగ్గరగా ముఖంచేర్చి క్రిందికి తొంగిచూడ సాగాడు హరనాధ్. చిన్న వాడికి గుడ్డలువిప్పి స్నానాల గదికేసి తీసుకుపోతూంది సావిత్రి. "ఎన్నిసార్లు చెప్పాలబ్బా నీకు చినబాబూ? గుడ్డలువేసి అరగంటయినా కాలేదు. అప్పుడే మట్టిలో దొర్లావు" అంది మందలింపుగా. "పట్నంనుండి మీ అన్నయ్య వచ్చాడే? నువ్విలా మట్టిలో ఆడి అస హ్యంగా తయారయ్యావంటే చాక్లెట్లు ఇవ్వడట. ఎంచక్కా మల్లెపువ్వులా శుభ్రంగా ఉండాలి. అలా ఉంటే బోల్డు చాక్లెట్లు ఇస్తాడట మీ అన్నయ్య."

"ఓ! ఈ ఇంట్లో పొందికగా కుదురుకు పోయినట్లుంది సావిత్రి—కాదు, శీల కాంత!"

అలా నిలబడి చూస్తుండగానే చిన్న కూతుర్ని నెమ్మదిగా మెట్లు ఎక్కిస్తూ వచ్చింది కళ్యాణి. కుర్చీ లాక్కొని కూర్చొంది. ఆ సంగతీ ఈ సంగతీ అడుగుతూ. "నెల్లాళ్ళ క్రింద మీ నాన్నగారు వ్రాసిన దానికి జవాబు యివ్వలేదెందుకు?"

"రెండేళ్ళనాడే చెప్పేశాను కదా, ఆ పిల్ల నచ్చలేదని? ఇన్నాళ్ళూ నా కోసం ఎవడు కాచుక్కూర్చోమన్నారు ఆ పిల్ల తండ్రిని?"

"అన్నివిధాలా నువ్వు కోరుకొన్నట్టే పిల్ల ఎక్కడ దొరకాలిరా? ఏదో ఒక లోపం లేనిపిల్ల ఎక్కడుంటుంది? నాకేమో ఆ పిల్ల బాగా ఉంటుందనిపిస్తుంది.... అందుకే పూర్తిగా, ఖచ్చితంగా అక్కర్లేదని చెప్పలేదు వాళ్ళకు ఆ నాడూ ఈ నాడూ కూడా. అదీ ఇదీ చెప్పి నానుస్తూ ఉన్నాం."

"ఏం? ఎందుకు ఉండకూడదూ అని? ఏ విధాలా నేను కోరుకొన్నట్టి పిల్ల? మనింట్లో లేదూ సావిత్రి? ఆవిడకేమైంది?"

కొడుకు చిరునవ్వు చూచి ముందు

మిలిటరీలో పని చేసినవాణ్ణి పెళ్లాడిన స్త్రీ సుఖపడుతుంది. ఎందుకంటే - అతను వంటా వార్పూ తెలిసినవాడు; శయ్యలు అమర్చగలడు; కుట్టుపని చేయగలడు; అన్నిటినీ మించి పై అధికారులనుంచి ఆజ్ఞలు తీసుకునేందుకు అలవడిన వాడూను!

కంగారు పడ్డా నిదానంగా సర్దుకొంది కళ్యాణి. "ఎవరో ఎక్కడో ఉంటే ఏం లాభం? మనకు అందుబాటులో ఉండొద్దూ పిల్ల!"

"రాజవ్వ కనిపించడం లేదేం?"

"చెప్పడమే మరిచాను. రాజవ్వ పోయిందిరా. కూతురిదగ్గరికి వెళ్ళి అక్కడే చనిపోయింది. రాజవ్వ తీసుకు వచ్చింది ఈ సావిత్రిని రాజవ్వకు దూరపు బంధువుల పిల్లట. తల్లి ఈ మధ్యే చనిపోతే ఒంటరిదైన ఈ పిల్లను తీసుకువచ్చింది ఇక్కడికి మెరికలాంటి పిల్లరా. బొంగరంలా చేసుకువస్తుంది పని. ఆ పని ఈ పని అని ఏం లేదు. అన్నిపనులూ చక్కదిద్దుకువస్తూంది నిమిషంలో ... పండుగైనా ప్రయోజనమైనా ఉండాలి ఇలాంటి పిల్ల!"

"బ్రాహ్మణ పిల్లేనా?"

"అదేమిట్రా? రాజవ్వకు వరుసకు కూతురు అవుతుందట."

"తను పొరబడలేదు కదా?" అటు ఇటు ఊగింది మనసు. తల్లి ఎంత నౌకర్ల మీద ఆధారపడినా ఇంకా అనాచారానికి లోబడలేదు. తండ్రి సంధ్యావందనం దేవతార్చన లేనిదే నోట్లో నీళ్ళు పోయడు. అలాంటి శుద్ధ బ్రాహ్మణుల కుటుంబంలో చేరి వాళ్ల ఆచారనిష్ఠల్ని మంటగలపగల సాహసం ఎక్కడిది ఈ సావిత్రికి? బ్రాహ్మలపిల్ల కాదది-వేశ్య యువతి అని చెబితే ఏమౌతారు వీళ్లు?

"ఏమాలోచిస్తున్నావు, హరీ, నా కాపిల్ల తప్పిపోతే అంతపాటి సంబంధం దొరకదనిపిస్తుంది."

"పోనియ్యి. ఇప్పు డేమంత వయసు ముదిరిపోతుందని?"

"పాతికేళ్ళు పైబడ్డాయి. ఇంకా వయసు ముదరడ మేమిట్రా? నువ్విలాగే కాదు కాదంటూంటావు. ఇహ నీ మాట పట్టుకు కూర్చోదలచలేదు. వాళ్ళకు కబురు పెట్టిస్తాను రమ్మని."

"వద్దమ్మా." నిదానంగా, స్థిమితంగా అన్నాడు, "వాళ్ళకు మరో సంబంధం చూచుకొమ్మని చెప్పు."


ఇంకాఅక్కడేఉంటే తల్లి మరే ఉచ్చు మెడకు విసురుతుందోనని బట్టలు వేసుకొని "అలా తోటకేసివెళ్ళివస్తా" నంటూ బయల్దేరాడు.

తిరిగి తిరిగి భోజనాల వేళకు ఇంటికి వచ్చాడు హరినాధ్.

అప్పటికే రావుగారు భోజనం ముగించుకు వెళ్ళిపోయారు.

తల్లీ కొడుకులకు పక్కపక్కనే పీటలు వేసి వడ్డించింది సావిత్రి.

భోజనం మధ్యలో అణకువగా అడిగింది సావిత్రి: 'పప్పు వడ్డించనాఅండీ? బెండకాయ పులుసుకూడా ఉంది."



అమెకు బదులు చెప్పకుండా తల్లి దిక్కు తిరిగాడు హరనాధ్. "ఇంట్లో నీవిద్దరు కుర్రాళ్ళను పెట్టుకొని ఈ వడుచు పిల్లను వంటకు పెట్టుకోవడం క్షేమమే అంటావా అమ్మా? కొంచెం వయసు మళ్ళుతున్నవాళ్ళు ఎవరూ దొరకలేదూ?"

"ఇదేమిటి? ఈపిల్లాడు ఇలామాట్లాడు తున్నాడు ఆ పిల్లముందే?" తెల్లబోయిన కళ్యాణి సావిత్రి నొచ్చుకొందేమోనని సానుభూతిపూర్వకంగా చూచింది కాని, ఏ భావమూ వ్యక్తపరుచని చిత్తరువులా నిలబడింది సావిత్రి.

"పప్పు తీసుకురా." తన మాటకు సిగ్గుతో చితికిపోతుంటే కసిగా నవ్వుకోవా లన్న హరనాధ్‌కు చెంపదెబ్బలా తోచింది సావిత్రి నిశ్శబ్ద ప్రవర్తన.

"సావిత్రి అంటే మామూలు పిల్ల కాదురా. మరోసారి అలాంటి మాటలు అనబోకు!" మందలించింది కళ్యాణి.

"అంత నమ్మకముంటే ఫర్వాలేదు

కంచంలో చెయి కడుక్కొని వెళ్ళి పోతూ, "ఓ గంటతరువాత కొంచెం వేడిగా ఉండేపాలు ఓ గ్లాసుడు తెచ్చివ్వు మందువేసుకొని తాగాలి" అంటూ, ఓ మామూలు పనిమనిషికి చెప్పినట్టు చెప్పాడు.

"వాడు తమాషాగా మాట్లాడు

తున్నాడు. నువ్వేం పట్టించుకొని బాధ పడకు.''

చాలా అమాయకురాలైన అమ్మాయిలా తలూపింది సావిత్రి.

సావిత్రి భోజనమయ్యి వంటిల్లంతా కడిగివేసి శుభ్రపరుచుకొనేటప్పటికి రాత్రి పదిగంట లైంది. బాగా కాగినపాలు గ్లాసులో పోసుకొని మిగిలినపాలలో తోడు పెట్టి కుండ ఉట్టిమీద పడేసి వంటింటి తలుపులు వేసేసి ఇవతలికి వచ్చింది. హాలులో అప్పటికే కళ్యాణి చిన్నకూతురిని పక్కలో వేసుకొని నిద్రలో మునిగిపోయింది. ఆ పక్క మంచంమీద రావుగారు కూడా నిద్రలో ఉన్నారు.

నెమ్మదిగా మెట్లెక్కి హరనాధ్ గదిలో అడుగుపెట్టింది సావిత్రి.

పరుపుమీద అటు తిరిగి పడుకొన్నాడు హరనాధ్. దీర్ఘంగా చూచిం దొక్కక్షణం. తెల్లటి పరుపుమీద తెల్లటి బట్టలు ధరించిన బలిష్ట విగ్రహం! తల్లిపోగ డ్తకు రెండింతలు అందగాడు. కాని ఎందుకింత అహంకారమితడికి? ''పడుకొన్నారా అండీ?.... పాలు తెచ్చాను.'' గ్లాసు బల్లమీద పెట్టి అద్దంతీసి మూతపెట్టింది.

''........''

''పాలు తెచ్చానండీ.'' ఈ సారి కొంచెం గట్టిగా చెప్పింది,

మెలుకువ కలిగినట్టు నటిస్తూ ఇటు తిరిగాడు. ''అర్ధరాత్రికి తెస్తె అందరూ పడుకొని ఉంటారనా?''

''మీ రేదో చిత్తభ్రమలో ఉన్నారు. అర్ధరాత్రి కాలేదు; లేచి గడియారంచూచు కోండి. పది అయింది. నా భోజనంకూడా అయింది.'' విసురుగా వెళ్ళబోతూఅంది.

''మందులోకి కావాలన్నారు?''

''నీ మొహంలోకి కావాలన్నాను.'' లేచి, అంతవేడిగా లేని గ్లాసుడుపాలు గటగటా తాగేసి రెండు మెట్లు దిగిన సావిత్రిని వెనక్కి పిలిచాడు. ''ఏయ్, వంటలక్కా! గ్లాస్ తీసుకుపో.''

తిరిగివచ్చి గ్లాసు అందుకొంది. ''ఒక్కవంటే కాదండీ, మీ ఇంట్లోఅన్ని పనులూ చక్కబెడుతుంటాను.''

రెండు మెట్లు దిగిన ఆమెను మళ్ళీ వెనక్కి పిలిచాడు. ''ఓ దాసీ.''


సావిత్రి పూర్తిగా లోపలికి రాకుండా గడపదగ్గర నిలబడి ''ఏం కావాలండీ!'' అని అడిగింది సాధ్యమైనంత నిదానంతో.

''బయట ఎంతగాలి ఉన్నా లోపల ఉక్కపోత భరించరాకుండా ఉంది పక్క అవతలవేసి వెళ్ళు.''

''గాలి ముమ్మరంగా ఉంది అవతల. దుమ్ము ఎత్తిపోస్తూంది.''

''ఫర్వాలేదు. ఈ ఉక్కపోత కంటే అదే మేలు.''

''మీ ఇష్టమైతే.'' గ్లాసు టేబుల్ మీద



ఇన్‌క్రిమిన్ ఇవ్వండి... అది అధిక ఆహారమును అధిక ఎదుగుదలగా మారుస్తుంది.
ఇన్‌క్రిమిన్ దళంలో చేరండి...
ఎదుగుదల నిచ్చు ఆకలి పొందండి!
అన్ని మందుల షాపులలో లభించుచున్నది
Lederle
* అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు
లింటాస్ - INC. 20-537 TL
10 ml
Incremin drops
ఇన్‌క్రిమిన్* టానిక్
పెద్ద పిల్లలకు (ఐరన్‌తో కూడిన)
ఇన్‌క్రిమిన్ సిరప్—175 మి.లీ. & 57 మి.లీ.
పసి బిడ్డలకు 10 మి.లీ. ఇన్‌క్రిమిన్ డ్రాప్స్

ఉంచి పరుపు చుట్టబోయింది. వెనుక నుండి బలిష్ఠంగా రెండుచేతులు బుజాలను బిగదీశాయి. ఎంత పొగరుమనిషిలా కన బడుతున్నా ఇంత అమర్యాదకూ, అసభ్య తకూ సాహసిస్తాడనుకోలేదు సావిత్రి. విదిలించిపారేయాలనుకొంది. ఆ మె ప్రయత్నం కబంధహస్తంలో చిక్కిన చిన్న పిట్ట రెక్కలాడించబోయినట్టే అయింది. "అబ్బా! మగవాడి భుజంలో ఇంతబల ముంటుందా?" ఈ తరుణంలో తనేమాత్రం పారిపోవాలని ప్రయత్నిం చినా అతడి పురుషత్వాన్ని రెచ్చగొట్టి అవమానానికి లోబడవలసి వస్తుందని పించి అచైతన్యంగా ఆగిపోయి స్థిరంగా. గంభీరంగా అతడి ముఖంలోకి చూచింది. ఆమె భయపడినంతగా అతడి ముఖంలో ఉద్వేగంగానీ, ఆకలిగొన్న చూపులు గాని లేవు. సన్నని మీసకట్టు క్రింద చిన్నగా ఉన్నా మోటుగా కనిపించే పెద వులమీద ఓ చిన్న కొంటెనవ్వు తప్ప.

"ఏమిటి ఉద్దేశ్యం?" తొలకరి ఉరు ములా వినిపించింది. వైశాఖలో ఎండ కాస్తూనే ఉంటుంది. పైన ఆకాశంలో దూదిపింజల్లా తెల్లటి మేఘాలు తేలిపో తూనే ఉంటాయి. గడగడా ఏక్కడి నుంచో ఉరుము అదరగొడుతుంది. అతి శాంతంగా ఉన్న ఆమె మొఖంలోంచి వచ్చిన ప్రశ్నరు నిగ్గదీస్తూ ఎదురు ప్రశ్న వేశాడు: "ఇక్కడ ఈ వేషం కట్టడంలో నీ ఉద్దేశ్యం ఏమిటి?"

"అబ్బబ్బ! ఎన్నిసార్లు చెప్పాలండీ! నేను నీలకాంతను కాదు. నా పేరు సావిత్రి, ఇంకా మీరువినకపోతే పొద్దున్నే చాటించేస్తాను—హరనాధబాబుగారు ఎవరో నీలకాంత అనే అమ్మాయిని ప్రేమించా రట. అది ఎవణ్నో తీసుకొని లేచిపోతే మతి చలించి-పిచ్చెక్కి ఆ వయసులో ఉన్న అమ్మాయిల వెంట 'నీలకాంత నీలకాంత' అంటూ పడుతూ పట్టుకొం టున్నాడని," గంభీరంగా అనబోయినా నవ్వు పెదవుల బిగిని సడలిస్తూంది.

"నీలకాంతను నేను ప్రేమించానని ఎప్పుడన్నాను?"

"మరి, ఇదేంపిచ్చి?"

"అయితే నన్ను బాగా చూడనీ!" రెండుచేతుల్లోకి ఆమె ముఖం తీసుకొని గాఢంగా చూచాడు. చూపులు ముఖం చుట్టూ తిరిగితిరిగి అందంగా వంగిన కను బొమ్మల్ని సన్నని వెంట్రుకలు గీతలా కలుపుతున్నచోట ఆగిపోయాయి. హఠా త్తుగా ఆ నాటి నీలకాంత అక్కడ సాక్షా త్కరించింది, ఆ వెంటనే ఆమెను కలుసుకున్న సంఘటనా గుర్తువచ్చింది.

[సశేషం]



బొమ్మ బొరుసు

విహారిఆశారిహాస

సాంబశివంగారు పద్యాలు చదువుతుంటే చాలా హాయిగా వుంటుంది.

ఆయన తెలుగు మాష్టరుగారు!

పాఠం చెప్పటం పావు గంటయితే, వేరే పద్యాలు చదవటం అరగంట—ఇది ఆయన క్లాసు ప్రత్యేకత!

సాంబశివంగారు పద్యం చదువుతున్నారు—"పాటున కింతు లోర్తురె, కృపా రహితాత్మక! నీపు త్రోయ నిచ్చోట భవన్న ఖాంకు రముసోకె కనం గొనుమంచు చూపి...."

ఇక్కడ ఆయన చాలా స్వారస్యాన్ని పాలికించ సాగేరు. ఆ చూపటాన్ని రకరకాలుగా తన స్వరంలో మెలికలు తిప్పుతూ—తనలో తాను రసానందాన్ని పొందుతున్నారు.

"మాష్టారూ...." ఎవరో కుర్రాడు పిల్చేడు. సాంబశివంగారికి చికాకేసింది. తన ఏకాగ్రతకి భంగం కలిగినందుకు.

"చూపి....చూపి....చూపి....ఎంత సేపు మాష్టారూ, అర్థం చెప్పండి...." వెనక బెంచీలోంచీ మాట వినిపించటం మరో మూలనుంచీ కిసుక్కుమన్న నవ్వు రావటం వొకేసారి జరిగిపోయినై.

సాంబశివంగారు చిరునవ్వు చిలికించేరు. "పిచ్చి సన్నాసుల్లారా! అదే రమణీయార్థ ప్రతిపాదక శబ్దంరా. ధ్వని అంటే అదే; అదే కావ్యాత్మ. 'ఇచ్చోట' అన్న పదంలోనూ, 'చూపి' అన్న పదంలోనే వున్నది వున్న వ్యంగ్యమంతా. దాని ఘనత కవి హృదయాన్నెరిగిన వారికే అంతు పట్టుంది...." అని మరో మారు గుటకలు మ్రింగి, "వాల్లేగానీ పాఠం తీయండి. 'సీతా పరిత్యాగం'....కంకంటి పాపరాజు" అంటూ పుస్తకం తెరిచేరు.

రంగడికి మాష్టారి మాటలు అర్థం కాలేదు.

వెనక బెంచీలోంచి మరోసారి నవ్వు వినిపించింది. ఆ వెనక బెంచీకి ఓ ప్రత్యేకత వుంది. వాళ్ళంతా పరీక్ష తప్పటంలో ఏండ్లు మీరి అక్కడే ఆగిపోయిన వృద్ధులు!

రంగడు అటుకేసి వింతంగా చూశాడు. వాళ్ళలా ఎందుకు నవ్వుతున్నారో అంతు పట్టలేదు.

"సైలెన్స్....సైలెన్స్...." సాంబశివంగారు డస్టర్‌తో టేబుల్ మీద కొట్టి క్లాసం తనీ కలయ జూసేరు.

రంగడు మాష్టారి వైపు పరీక్షగా చూసేడు. ఆయనగారు ప్రస్తుతంలోకి ప్రవేశించారు.

రంగడు కూడా పుస్తకం తెరిచేడు.

* * *

పొద్దు వాటారుతోంది. కోటయ్య కుక్కి మంచంలో పడుకుని ఆకాశం కేసి చూస్తున్నాడు. తెల్లటి మబ్బులు జాలుగా సాగిపోతున్నై. వేపచెట్టు మీద పిట్టలు కిచకిచ లాడుతున్నై.

కోటయ్య నెమ్మదిగా లేచి కూర్చున్నాడు. దగ్గు తెర వచ్చింది. కేకరించి కళ్లెను వుమ్మేశాడు. ఆయాసంతో ఛాతి ఎగిరి పడసాగింది.

రంగడు వస్తూనే కుండలో నీళ్ల గ్లాసులోకి వంచి కోటయ్య కిచ్చేడు. "దగ్గు తగ్గినట్టు లేదే."

కోటయ్య నీళ్ళ గ్లాసు క్రింద పెడ్తూ అన్నాడు, "వచ్చినంత తొందరగా తగ్గిపోవురా రంగా రోగాలు...."

'డాక్టరుగారి మందుకు తొందరగానే తగ్గాలే ఏ జబ్బయినా...' రంగడు మంచం పట్టెమీద కూర్చున్నాడు.

"ప్చ్....ఏందిటో నా ఖర్మకి డాక్టరు బాబేం చేస్తాడు."

"అదిగో, ఆ మాటే అనొద్దన్నది డాక్టరు బాబుకి మంచి మనసు. చల్లని చెయ్యి ఆయనచేత్తో మందిస్తే క్షణంలో

బాధ తగ్గుతుందని నువ్వేగా తాతా చెప్పింది."

"అవున్రా రంగా! విసుగుదల మీద ఏదేవనుకున్నా. ఏ మాట కామాట చెప్పుకో వాలి. ఆ సాయిబాబుగారు దేవుడు లాంటి మనిషి. బీదా బిక్కీ కోసం ఊరికే మందు లిస్తున్నాడా! ఊళ్ళో వున్న కుష్ఠు రోగు ల్నందర్నీ ఒకచోట చేర్చి వాళ్ళందరికీ కూడూ, గుడ్డా, మందులూ ఇస్తున్నాడా! ఎవరే సాయం కావాలని వెళ్ళినా-లేదనడు. తనవల్ల కాదనడు. అరటిచెట్టు లాంటి మనిషి .."

"అంటే .." రంగడు ఉత్సుకతతో అడిగేడు.

కోటయ్యకి ఆయాసం ఎక్కువైంది. మళ్ళీ దగ్గు వచ్చింది.

క్షణాల తర్వాత అన్నాడు. "అరటి చెట్టు నిలువెల్లా ఉపయోగ పడుతుందిరా రంగా....ఆయనా అంతే ..."

"డాక్టరుగారు అంత గొప్పవారన్న మాట."

"ఊఁ" అని మూలిగి నడుం వాల్చేడు కోటయ్య.

రంగడు వంగి మంచం క్రింద చూసేడు. అక్కడున్న సీసాని చేతుల్లోకి తీసుకుని లేచేడు. అది ఖాళీగా వుంది.

"మందు అయిపోయింది తాతా, డాక్టరుగారింటికి పోయి మందు తెస్తాను." రంగడు బయల్దేరాడు.

"సర్లే....వెళ్ళి రా. వద్దన్నా నువ్వూరుకోవుగా...." అంటూ ప్రక్కకి తిరిగేడు కోటయ్య. రంగడు ముందుకు సాగేడు.

చేనుగట్టు మీద నడుస్తున్న రంగడి ఆలోచన డాక్టరు సాయిబాబు చుట్టూ తిరగ సాగింది.

"డాక్టరు చాలా మంచివాడని కోటయ్య తాత చెప్తూ వుంటాడు. డాక్టరు చాలా దయామయుడని అమ్మ కూడా అంటుంది. సాయిబాబుగారి మంచితనాన్ని తనూ అనుభవించాడు ఓసారి.

'జనవరిలో....తనకు స్కూలు ఫైనల్ పీజుకి డబ్బిచ్చేసు సాయిబాబు. ఆ వేళ ఆయనన్న మాటలు తనకు ఇంకా గుర్తున్నాయి. "చదువు చదువుకోసమే అన్నట్లుండకూడదోయ్ రంగా! చదువు జీవితంలో చాలా విషయాలకు అర్ధం చెప్పాలి. అలా దాన్ని మలుచుకోవాలి మనం. గుర్తుంచుకో "

ఆయన మాటల్లో భావం లీలగా అర్ధమయింది తనకు.

ఆ రోజు సాయంత్రం కోటయ్యతాత నడిగితే వివరంగా చెప్పాడు. కోటయ్యతాత చెప్పిన పోలిక తనకు బాగా నచ్చింది. అది చెఱువులో నీళ్ళ పోలిక. ఆ నీళ్ళని కొంతమంది మంచినీళ్ళుగా త్రాగేందుకు ఉపయోగించుకుంటారు; కొంతమంది అవే నీళ్ళని మరికొన్ని అసహ్యపు పను లకూ వుపయోగిస్తారు. చదువూ అంతే నన్నాడు

కోటయ్యతాత తెలివిగలవాడు. డాక్టరు బాబులాగానే తాత కూడా చాలా మంచి వాడు—

గట్టెక్కి రైల్వే లైనుమీది కొచ్చేడు రంగడు. చెక్కలమీద గెంటుతున్నవాడల్లా ఆగేడు. తలెత్తి ముందుకుచూసేడు. డౌటన్ సిగ్నల్ కనిపించింది. పట్టాలు దాటి ఇవతలకి వచ్చేడు. గట్టుమీది కాలిబాటలో నాలుగైదు గజాలు నడిచేడు.

రంగడికళ్ళు ఆర్ద్రమైనాయి. కంకరరాళ్ళగుట్టమీద కూర్చున్నాడు. ఏడాది క్రితం జరిగిన సంఘటన గుర్తు కొచ్చిందతనికి.

-సాయంత్రం ఆరుగంట లౌతోంది. స్కూలునుంచే వస్తున్నాడు తను. రోజూ రైల్వేరైను స్లీపర్‌మీద నడుస్తూ. మధ్య మధ్య పట్టామీద 'బ్యాలెన్స్' చేసుకుంటూ ఇంటిదారి పట్టటం తనకు బాగా అలవాటు. ఆ వేళా అలాగే నడుస్తున్నాడు తను. తన ఆలోచనంతా స్కూల్లో జరిగిన 'కొక్కో' పోటీమీద ఉంది. ఆలోచిస్తూ నడుస్తున్న తనని ఉన్నట్టుండి ఎవరో ప్రక్కకి లాగేరు. గుండెలు దడదడలాడేయి తనకు.

-భీకరంగా రోద చేసుకుంటూ వెళ్ళిపోయింది రైలు. భయంనిండిన కళ్ళతో ఆయనవైపు చూసేడు తాను. వంకీ కర్రని చెయి మార్చుకుంటూ తనభుజంమీదతట్టి, కళ్ళతో నవ్వేడాయన. ఆయనే కోటయ్య తాత. ఇద్దరూకలిసి వూళ్ళోకొచ్చేరు....

రైలు మీదికొచ్చిపడుతున్నా కోటయ్య తాత ప్రక్కకి లాగేవరకూ తనకెలా తెలీకుండా వుందా అనేది-తన కిప్పటికీ చాలా చిత్రంగానే వుంటుంది. ఈ మాట తాతతో అన్నప్పుడల్లా ఆయన తమాషాగా 'లీల' అంటూవుంటాడు.

ఈ లీల అనే మాటని ఆ తర్వాత మరోసారి అంత చిత్రంగానూ అన్నాడు కోటయ్య తాత.

గేటు మలుపు తిరిగి, రోడ్డుమీది కొచ్చేడు రంగడు. జనం, రిక్షాలు, లారీలు, కార్లు. పేవ్‌మెంట్‌మీద నడవసాగేడు రంగడు.

తాతచెప్పినకథ మనసులో మెదిలింది.

"నాకూ వో కొడుకూ, వో కూతురూ వుండేవాళ్ళురా రంగా. తల్లి లేని పిల్లలని చాలా గారాబంగా పెంచేను వాళ్ళని. మా

జంతు ప్రదర్శనశాలలో ఒకే బోనులో సింహమూ, గొర్రె ఉండటం చూసిన ఒక ప్రేక్షకుడు "సహజీవనానికి ఇదో గొప్ప ఉదాహరణ!" అన్నాడు.

కాపలావాడు "ఔను. రోజూ ఒక కొత్త గొర్రెతో సహజీవనం చేస్తూనే వుంటుంది!" అన్నాడు.

రామంకి చదువు వొంటపట్టలేదు. స్వరాజ్యం మాత్రం చాకులాంటి పిల్ల. ఇంట్లో చాకిరీ అంతా చేసుకుని బడికెళ్ళి చదువుకొచ్చేది. ఏ పరీక్షలోనన్నా 'ఫస్టు' మార్కు తప్పిపోతే ఇంటికొచ్చి చాలా బాధపడేది. అక్కణ్ణుంచీ దానిపట్టుదల పెరిగేది. ఇక చదువే చదువు అమితంగా చదువుకునేది. రామంకి పాతికేళ్ళు నిండాయ్. బడితెలా వూరంతా తిరగటం తప్ప మరోపని చేసేవాడుకాదు. చెడుస్నేహాలు మానెయ్యమని ఎంత చెప్పినా వినేవాడు కాదు. అందుకే ఫలితం అనుభవించాడు. ఏదో గొడవలో వాణ్ణెవరో హత్య చేసేరు."

తాత కంఠం పూడుకుపోయింది. తనకు కాళ్ళు చేతులు వణికేయి. క్షణం తర్వాత తాతే చెప్పసాగేడు.

"స్వరాజ్యం యం. బి. బి. యస్. ప్యాసయింది. నా కున్న మూ డెకరాలకు గాను ఎకరం మిగిలింది. విదేశాలకి వెళ్ళే అవకాశమూ వచ్చింది- గవర్నమెంట్ స్కాలర్‌షిప్ సహాయంతో. ఎప్పుడనుకున్నావ్? ఇప్పటికి పదహారేళ్ల క్రితం, రాజ్యం అమెరికా వెళ్ళిన రెండేళ్లదాకా ఉత్తరాలు రాసేది నాకు. ఆ తర్వాత ఓ ఏడాది జాబుల్లేవు. ఉన్నట్టుండి వో రోజు పెద్ద ఉత్తరం వ్రాసింది — 'త నెవర్నో అమెరికన్ డాక్టర్ని పెళ్లాడినట్టూ, ఆ దేశంలోనే స్థిరపడినట్టూ.'"

"చాలా అన్యాయం. నిన్నిక్క వొంటరిగా వదిలేసి." అరిచాడు తను.

తాత నవ్వేడు.

"ఆ అమ్మాయ్ మంచిదికాదు." అ గట్టిగా అన్నాడు తను.

తాత తనవైపు చిత్రంగా చూ "అంతా, లీలరా రంగా" అన్నాడు.

సాయీ నర్సింగ్ హోమ్‌లోకి ప్రవే శించాడు రంగడు. వరండాలో చాలామంది మనుషులున్నారు. అక్కడికి వెళ్ళి వొ బెంచీ మీద కూర్చున్నాడు. ఎదురు బెంచీ మీద కూర్చున్న నడి వయస్సాయన ఏదో చెప్తున్నాడు. చాలామంది వుత్సా

హంగా వింటున్నారు. రంగడికీ కుతూహలం కలిగింది. లేచివెళ్ళి వాళ్ల దగ్గరగా నిలబడ్డాడు——

"లాల్‌బహదూర్‌చౌక్‌లో బస్‌స్టాపు లేదూ. అక్కడ డాక్టరుగారు 'షెల్టర్' కట్టిస్తున్నారుట."

♦ ♦ ♦

రంగడు ఇంటికి చేరేసరికి రాత్రి ఎనిమిది దాటింది.

'వెధవకి డబ్బు మదం. ఆడికి డబ్బుంటే ఎవడికేం గొప్ప. బాగ్గమంతు డైతే పూటకి పదిసార్లు తినమను. ఇరవైసార్లు బయలు కెల్లమను.'’

మల్లన్న అరుస్తున్నాడు.

-చూరుక్రింద అరుగుమీద నులక మంచంలో పడుకుని వున్నాడతను.

మల్లన్న రంగడి తండ్రి. అతను బియ్యపు కొట్లలో ముఠాపనులు చేస్తూ వుంటాడు.

రంగడు ఇంట్లోకెళ్ళి పుస్తకాల సంచీని గోడకు తగిలించేడు. తల్లికోసం చూసేడు. ఆవిడ ఇంట్లో లేదు. రంగడు చొక్కా విప్పి తాటిగుంజకు కొట్టినమేకుకు తగిలించి దొడ్డివైపు వెళ్ళేడు.

చుక్కమ్మ బావిదగ్గర వుంది. తొట్టిలోకి నీళ్ల తోడుతోంది.

రంగడు అటుగా వెళ్లేడు. తొట్టిలో నీళ్ళుతీసుకుని కాళ్ళూ మొహమూ కడుక్కుంటూ అడిగేడు. "ఎవర్నే అమ్మా అయ్య తిట్టున్నాడు."

"ఆఁ....రోజూ వున్న గోలేగా. చుక్క ఎక్కువైన కొద్దీ అయ్యగారి తిక్క ఎక్కువౌతుంది."

రంగడికి అర్థమైంది. అయ్య మళ్ళీ తాగొచ్చేడన్న మాట. రంగడికి మనసులో దడ ప్రారంభమైంది. తాగొచ్చిన తండ్రి చేసేపనులు అతనికి బాగాతెలుసు.

"నువ్వెళ్ళి గిన్నెలో కూడు పెట్టుకు తిను." చుక్కమ్మ బొక్కెనని విసుగ్గా కిందపెట్టి - సందు వైపుగా వెళ్ళింది. రంగడు ఇంట్లోకి నడిచేడు.

అన్నం ముందు కూర్చున్న రంగడికి తండ్రిమాటలు వినిపించసాగినై.

"ఆడి బతుక్కితోడు, నన్నెత్తిపొడుస్తాడా, ఆడు అడ్డమైన ఆడాళ్ళతో తిరగటంలా.——

"ఆ మాటే అనొద్దనేది. ఆడికీ మీకూ పోలికా, ఏనిగుకీ, పీనిగకీ వంతెట్టా.... మా తమ్ముడికేం...."

అమ్మ వాకిట్లో కొచ్చినట్టు గ్రహించాడు రంగడు. తండ్రి తిడుతున్నది ఎవర్నో కూడా అర్థమైందతనికి."

"ఏజే అన్నావ్... నేను పీనిగనీ. మీ తమ్ముడేనుగానా" అయ్య కుక్కి మంచంలోనుంచి లేవటం, అమ్మ వీపు మీద దెబ్బపడటం తెలిసింది రంగడికి.



కంచంలోనే చెయ్యి కడుక్కొని లేచి, బయటికొచ్చేడు కంగారుగా.

మల్లన్న చుక్కమ్మ కొప్పు పట్టుకుని వంచి వీపుమీద కొట్టున్నాడు.

"దొంగలం....తమ్ముడ్నె నకేసు కొండావ్. ఆడేమో నన్ను తాగుపో తంటూ వూరంతా చాటింపేత్తాడా?"

పళ్లుబిగించి, గుప్పెటితో పొడుస్తూ చిందులు తొక్కుతున్నాడు మల్లన్న. అతనిచేతులు పక్కకి తోసేస్తూ,ఏడుస్తూ, "ఆడేం లేనిమాటనలేదు. ఉన్నమాటంటే వులుకెందుకంటా...." అంటోంది చుక్కమ్మ.

"ఏందే వున్నమాట ఎదవముండా, నేను తాగుబోతునా!" చుక్కమ్మను ఈడ్చి పక్కకు తోసేడు మల్లన్న. ఎండిన ముళ్ళ గోరింట పొదలో పడిపోయింది చుక్కమ్మ.

రంగడికి మనసంతా కలచినట్లయింది. చుక్కమ్మ దగ్గరగా వెళ్లి ఆమెని లేవదీసేడు. చుక్కమ్మ చేతులు, కాళ్ళు, నడుము గీరుకుపోయాయి.

"నేను తాగుతాను, తందనా లాడతాను, అది నా యిష్టమే - నా యిష్టం. ఆడేం నాకు పెట్టి పోషించటం లేదు. పిచ్చిపిచ్చిగా వాగారంటే ప్రాణంతీస్తాను జాగ్రత్త." మల్లన్న మంచం మీది కండువా మీదేసుకుని తూలుతూ వెళ్ళిపోయాడు.

"ఛీ....ఛీ....ఏం మనిషో-ఎద్దెమనిషి తాగుడుతో ఇల్లూ, వొల్లూ గుల్లయిపోతుంటే లేదుగానీ, అయ్యగార్ని ఆ దేదో అంటే పొడుచుకొచ్చింది."- ముక్కుపుటా లెగగేస్తూ, విసుగ్గా లోపలికివెళ్ళింది చుక్కమ్మ.

రంగడు అరుగుమీద కూర్చున్నాడు.

అతని మనస్సును రకరకాల ఆలోచనలు ముసురుకోసాగేయి. తనకు వూహ తెలిసి నప్పట్నుంచీ అయ్యకి ఈ అలవాటుంది. అమ్మకీ ఇలా దెబ్బలు తినటం అలవాటై పోయింది. తాగుడు మైకంలో వొళ్ళు తెలీకుండా ఉన్నవాణ్ణి నువ్వెందుకు రెచ్చ గొట్తావంటే ఊరుకోదు అమ్మ. అయ నేమన్నా దురుసుగా అనగానే అంత దురుసుగానూ తనూ సమాధానం చెప్తుంది.

చాలాకాలంగా తెగని ప్రశ్న ఒకటి రంగణ్ని వేధిస్తోంది. సినిమాల్లో చూపి నట్లు, పాఠాల్లో చదువుకున్నట్లు భార్యా భర్తలు నిజంగా అనుకూలంగా ఉంటారా అని. దీనికి కారణం తనతల్లిపట్ల తండ్రి ప్రవర్తనే.

రంగడికో సంఘటన గుర్తుకొచ్చింది.

ఒకరోజు సాయంత్రం —

తను అప్పటిదాకా రామాలయంలో చెడుగుడు ఆడుకుని ఇంటికొస్తున్నాడు. సీమచింతచెట్లకి కాయలు విరగ కాస్తున్న రోజులవి. మునసబుగారి వాముల దొడ్డి చుట్టూ సీమచింతచెట్లు ఎక్కువ. కాసిని కాయలు కోసుకోవాలని తను ఆ దారిన వస్తున్నాడు. మునసబుగారి వాముల దొడ్లోకి వొచ్చేసరికి చాలా మంది పిల్లలు కనుపించారు. వాళ్ళంతా ఆడుకుంటున్నారు.

తను సీమచింతకాయలు కోసుకొని వాళ్ళదగ్గరగా వెళ్ళేడు. ఉన్నటుండి తన దృష్టి గడ్డివామికిపక్కగానక్కికూర్చున్న గాంధీ, సుజాతల మీదికి మళ్ళింది.

గాంధీ మునసబుగారబ్బాయి, సుజాత వాళ్ళచుట్టా లమ్మాయి.

తను వాళ్ళున్నచోటికి వెళ్లాడు.

గాంధీ సుజాత ఎదురెదురుగా కూర్చుని ఇసుకలో పిచ్చికగూళ్ళు కడుతున్నారు. 'ఇక్కడేం చేస్తున్నార్రా?'' తను అడిగేడు: ''ఆడుకుంటున్నాం'' అంది సుజాత. ''అవును. మొగుడు పెళ్లాల ఆట. మా సుజాతని ముద్దుపెట్టుకున్నా కూడా'' గాంధీ. ''ఛీ.... పో.... బావా ....'' సుజాత లేచి పరుగెత్తుకుపోయింది—తను కడుతున్న పిచ్చికగూటిని తనే చెడగొట్టేసి.

''మన వివాహమైతే ఇంట్లో రుచికరమైన భోజనం వండగల వంటమనిషి కూడా ఉంటుంది!'' అన్నదామె.

''అలాగా? నీవు మంచి వంట మనిషివని నాకు తెలియదు.'' అన్నాడు అతను.

''నేనా? నాకసలు వంట చేయటం రాదు ...నాతోపాటు వొచ్చే మా అమ్మ బ్రహ్మాండంగా వంట చేయగలదు!''

గాంధీ, సుజాత చిన్న పిల్లలే అయినా ఎంత ఆనందంగా ఉన్నారప్పుడు, మరి. అమ్మా నాన్న పెద్ద వాళ్లు గదా అలా ఎందుకు వుండరు.? నాన్నేమో ఎప్పుడూ తాగి రావటం, అమ్మని చావగొట్టటం, అమ్మేమో అయన్నీ శాపనార్థాలు పెట్టూ వుండటం— ఏమిటిదంతా? వీళ్ళెందుకని మంచిగా వుండరు? మంచి తనమంటే ఏఁవిటో వీళ్ళకి తెలీదా అసలు.?

రంగడికి బుర్ర వేడెక్కింది. మంచం కోటికి ఆనుకొని నడుం వాల్చేడు. కొద్ది సేపటికీ అతనికి నిద్రపట్టింది.

సాంబశివం గారు పాఠం చెప్తున్నారు. కంఠస్వరంలో ఆర్ద్రతని ధ్వనింప చేస్తూ చదివారు. "నేవిక జానకీ సతిన్ కానల ద్రోయిబంచుట సుఖంబని యెంచితి"—

"అని చెప్పేర్ర శ్రీ రాములవారు లక్ష్మణస్వామివారికి." రంగడు లేచి నిలబడ్డాడు.

"మీ కేమైంది లక్ష్మణస్వామివారూ" ఎవరో కొంటెగా కూసేరు. క్లాసంతా గొల్లుమంది.

"సైలెన్స్-సైలెన్స్" అని అరిచి, ఏఁవిట్రా రంగా?" అడిగేరు మాష్టారు.

"సీతను రాము డెందుకని అడవులకు పంపించాడండీ?" రంగడి ప్రశ్న.

"డైరెక్టరుగారలా చెయ్యమని చెప్పారు గనుక, నాయనా."

మరోసారి పిల్లలంతా నవ్వేరు.

"కూర్చో .. చెప్తాను" మాష్టారు పై పంచెని అంచుపై కొచ్చేటట్టు సరి చేసుకున్నారు. రంగడు కూర్చొని ఉత్సుకతతో డెస్కుమీదికి వంగేడు.

"శ్రీరాములవారు లీలా మానుష విగ్రహుడు, అవతారమూర్తి. లోకోప వాదానికి వెఱచి సీతని త్యజించాడు. అందుకనే ఎంతో బాధగా. "అవనిజకు నాకు తీఱె ఋణానుబంధము" అని వాపోయాడు.

"అవతారమూర్తిగదా - లోకోపవాదం ఏఁవిటి సార్" రంగడు అడిగాడు.

"అదంతే .... కుంటి ప్రశ్నలూ మవ్వూనూ.... కూర్చో ...." సాంబశివం గారు కసురుకున్నారు.

రంగడు బెరుగ్గా ఆయనవైపు చూస్తూ కూర్చున్నాడు. తన సందేహం తీరలేదు రంగడికి. పెళ్ళాన్ని వదిలేసిన రాముణ్ణి తలుచుకుంటే, తల్లిని చావగొట్టే తన తండ్రే గుర్తుకు రాసాగేడు.

రంగడికి మనస్సు చెడిపోయింది.

సాయంత్రం కోటయ్యతాత దగ్గఱ కూర్చున్నప్పుడు, ఆయన్ని అడుగుదా మనుకున్నాడు రంగడు- కానీ వీలుకాలేదు. దగ్గు-ఆయాసంతో బాధ పడుతున్న కోటయ్యతాతకి, ఇలాంటి ప్రశ్నలతో ఇంకా బాధ కలిగించకూడదనుకుని వూరు కున్నాడు——

* * *

మసక చీకటిగా వుంది.

వంతెన దిగి మలుపు తిరిగేడు రంగడు. అతను తన మిత్రుడి ఇంటికి బయల్దేరేడు- ఏవో పుస్తకాల కోసం. తాను కొనుక్కోని పుస్తకాల్ని వాళ్ళ దగ్గఱా-వీళ్ళ దగ్గఱా సేకరించుకుని చదువుకోవటం రంగడికి అలవాటు.

ఉన్నట్టుండి రంగడి చూపులు ఒక చోట నిలిచేయి. డాక్టరు సాయిబాబు—ఆ యింటి గుమ్మం దాటి లోపలికి వెళ్ళి పోయాడు.

రంగడు అప్రయత్నంగా నడక వేగం హెచ్చించాడు. ఆ యింటి దాకా వచ్చి ఆగేడు. అతని చూపులు ఆ యింటి పశిస రాళ్ళి, ఇంటినీ పరీక్షించ సాగినై.

"పేరుకు పెద్ద డాక్టరు, బుద్ధి మాత్రం...."

రంగడు నివ్వెరపోయి ప్రక్కకు చూసేడు. ప్రక్క యింటి గుమ్మంలోంచి ఇద్దరు నడివయస్సు వ్యక్తులు అతన్ని దాటుకు వెళ్తున్నారు.


"ఆ మాటంటే ఊరుకోను నేను. డాక్టరుబాబు బంగారం లాంటి వ్యక్తి. ఈ వ్యవహారమంటావా. దీనికిదే.... ఇది వేరు."

రంగడికి ఉత్సుకత ఎక్కువయింది. వాళ్ళ వెనగ్గా నడవటం మొదలెట్టేడు.

"వేరూ లేదు, మానూ లేదు. అంతా కొమ్మ మహత్యం. అయినా దాని తెలివికి మెచ్చుకోవాల్లే."

"తెలివేం వుంది. అది దాని వృత్తి మరి. సానిది సానిదే గదా!"

రంగడు హఠాత్తుగా 'అబ్బా' అను కున్నాడు: కుడికాలు కొంచెం పైకి ఎత్తి బొటనవేలు పట్టుకు చూసుకున్నాడు. చేతికి నెత్తురైంది. "దీని దుంప తెగ—ఎదురు దెబ్బ" అనుకున్నాడు. కిందికి వంగి



కొంచెం మట్టి తీసి వేలు మీద అద్దేడు. ఇంతలో కుక్క వొకటి ఆప్యాయంగా అతనిమీదికి లంఘించింది-భౌ భౌమంటూ. దాన్ని పక్కకు తోలుతూ ముందుకు కదిలేడు. కొన్ని గజాలు నడిచేడు.

ఇందాకటి వ్యక్తులిద్దరూ టీ దుకాణం లోకి వెళ్లేరు.

రంగడు అక్కడే ఆగి, వెనక్కి తిరిగి ఆ యింటికేసి అదోలా చూసేడు. "డాక్టరు బాబు అరటి చెట్టులాంటి మనిషి' అన్న కోటయ్యతాత మాట అతన్ని కలత పరచింది.

రంగడికి చాలా ఆలోచనలు వచ్చేయి.

* * *

దీపపు బుడ్డి క్రీనీడ తన మీద పడుతోంది. కళ్లు నులుముకుని మళ్ళీ చూసేడు రంగడు. ఆ దృశ్యం అలాగే కనిపిస్తోంది.

కలత నిద్రలో తనను తట్టి లేపినట్లు వినిపించిన మాటలు నెమరు వేసుకున్నాడు రంగడు—"చుక్కా, నువ్ నా పాలిటి దేవతలాంటి దానివే."

రంగడు మరికొంచెం పత్తిగిలి అనువుగా పడుకున్నాడు. ఇప్పుడతనికి తల్లీ తండ్రీ మరీ స్పష్టంగా కనిపిస్తున్నారు.

"చుక్కా...." మల్లన్న గోముగా పిలిచేడు.

"ఊఁ.. ' మత్తుగా అన్నది చుక్కమ్మ

చుక్కమ్మ వొళ్లో తల పెట్టి పడుకుని వున్నాడు మల్లన్న. అతని చేతులు రెండూ ఆమె చెక్కిళ్ళని నిమురుతున్నాయి.... క్షణాల తర్వాత, చుక్కమ్మ తల క్రిందకు వంచింది.

రంగడికి సిగ్గేసింది. కళ్ళు మూసుకున్నాడు. అతని మనసంతా వింత ఆనందంతో తేలిపోసాగింది. కాని, ఊపిరి బిగపట్టి వుండటంతో గుండె బరువెక్కినట్లైంది. నరాల వెంట చలి జివ్వుమన్నట్లైంది. కాని—శరీరమంతా చెమట పట్టింది. భారంగా పక్కకు తిరిగేడు.

రంగడికి డాక్టరు సాయిబాబు, ఆ యిల్లు గుర్తుకొచ్చేరు "అవనిజకు నాకు తీరె ఋణానుబంధము' అన్న రాముడు గుర్తుకొచ్చేడు. సాంబశివంగారు చదువుతూ వుండే పద్యాలు గుర్తుకొచ్చినై. తల్లిని ముళ్ళగోరింట పొదలోకి తోసిన తండ్రి రూపమూ కళ్ళకు కట్టింది.

రంగడి మనస్సు కలచినట్లైంది. వీటన్నిటినీ అతను పాటికి పదిసార్లు నెమరు వేసుకోసాగేడు. కానీ, అతనికి ఏవీ అవగాహన కాలేదు తనకున్న పరిజ్ఞానంతో జరిగిన సంఘటనల్ని ఒక దానితో వొకటి కలపాలని ప్రయత్నించాడు అయితే, ఎక్కడో ఒకచోట ఒకనట్టు తొలగి పోతోంది.

* * *

మర్నాడు—

సాంబశివరావుగారు పద్యం చదువుతూ వుంటే లేచి నిలబడ్డాడు రంగడు.

"ఏమి లక్ష్మణా, నిన్నటి సందేహమే నిన్నుం బట్టి పీడించుచున్నదా నాయనా!"

వెనక బెంచీ పలకరించింది.

"ష్.... సైలెన్స్ ..." అని అరిచి. "ఏమిటి రంగా?" అడిగేరు, సాంబశివంగారు.

"అదే సార్.... నిన్నటి నా ప్రశ్న."

రంగడు నసిగేడు.

"కూర్చో...."

రంగడు కూర్చున్నాడు. సాంబశివంగారు చెప్పసాగేరు 'శ్రీరాముడు అవతారమూర్తే అయినప్పటికీ మానవుడు. కనుక తన ప్రవర్తనలో—కేవలం ఆ సందర్భంలో ఒక మానవుడెలా ప్రవర్తిస్తాడో అలాగే వర్తించాడు. మనిషి అన్న ప్రతివాడూ రాగద్వేషాలకు అతీతుడు కాడు కాలేదు. ఇది గొప్ప సత్యం. అందుకనే మనిషిగా అవతారమెత్తిన రాముని లోనూ రాగద్వేషాలూ, మంచీ చెడూ మనం

- 'రేపు నేనో విస్కీ బాటిల్ తెచ్చుకుంటాను. నన్ను వొదిలెయ్. నీ వ్యవహారం సరిజేసుకుంటాను!" అన్నాడొక నావికుడు కాపలా ఉన్న పోలీసుతో "సరేలే!" అని పోలీసు తల ఆడించాడు.

మర్నాడు నావికుణ్ణి ఆపి, సోదా చేశాడు పోలీసు. ఏమీ దొరకలేదు.

"బాగా ఆలోచించి బాటిల్ తెచ్చుకోలేదు - అవునా?" అన్నాడు పోలీసు

నావికుడు నవ్వి "బాటిల్ నిన్ననే జేరేసుకున్నాను!" అన్నాడు.

జ్యోతి

చూడ గలుగుతున్నాం. అసలు మంచీ చెడుల మిశ్రమమే మనిషి. అందుచేతనే రాముడు సీతని అడవులకు పంపించాడు. తెలిసిందా?"

"తెలిసింది సార్! తెలిసింది...." రంగడి కళ్లు సంతృప్తితో మెరిసిపోయాయి.

* * *

స్కూలు వదలగానే చాలా హుషారుగా కోటయ్యతాత దగ్గరికి బయల్దేరేడు రంగడు. అతనికివాళ చాలా ఆనందంగా వుంది. తాతని అడిగి తెలుసుకోవాలనుకున్న సందేహం సాంబశివం మాష్టారే తీర్చేరు. తాతకే తనిప్పుడు ఆ గొప్ప విషయం చెప్పబోతున్నాడు.

—చేనుగట్టున తాటితోపు పక్కగా ఊళ్ళోకొచ్చేడు రంగడు. అతని అడుగులు త్వరత్వరగా సాగుతున్నై. పంచాయతీ ఆఫీసు మలుపు తిరిగిన రంగడికి ఎదురుగా కనుపించిన దృశ్యం ఆశ్చర్యాన్ని కలిగించింది.

కోటయ్యతాత గుడిసె ముందు చింత చెట్టుక్రింద చాలామంది జనం!

ఒక్క ఉదుటున అక్కడికి చేరుకున్నాడు రంగడు. కోటయ్యతాత కుక్కి మంచంలో నిశ్చలంగా పడివున్నాడు.

రంగడి కళ్ళల్లో నీళ్లు తిరిగినై.

అక్కడున్న వాళ్ళల్లో ఎవరో అంటున్నారు. "పదహారేళ్ళనాడు వెళ్ళిన పిల్ల రేపు వస్తున్నానని రాసిందిట. ఆ ఉత్తరం చూసుకుని ఆ ఆనందంతోనే పడిపోయాడు పాపం. తండ్రి అక్కర్లేదనుకుని పోయిన పిల్లపోక, మళ్ళీ వస్తున్నానని...."

రంగడికి తానెప్పుడో కోటయ్యతాతతో అన్న మాటలు స్ఫురించాయి. 'ఆ అమ్మాయి మంచిది కాదు....' కాని, ఆ వెంటనే సాంబశివంగారి పాఠం గుర్తొచ్చింది.

కాకి కాకి అరవకు!

శ్రీకాంత్

కాకి కాకి
అరవకు కాకి
అదే పనిగ అరిచేవంటే
చుట్టా లొస్తారు బాబోయ్!
అరవకు కాకి

పాలు నిండుకున్నాయి
గేదెనెవరో ఎత్తుకెళ్ళేరు
పెద్ద కేసుల కోసం పోయిన
పోలీసులకు ఖాళీ లేదట
వెదకి తేడానికి నాకు వశం కాదు

కాకి కాకి
అరవకు కాకి
బంధువు లొస్తే ఇబ్బందయ్యేను
నా జీతం నాలుగో తారీఖునే
నిండుకుంది మళ్ళీ అరువు దొరకదు
ఒకటో తారీఖున కొన్నాను
పది లక్షల కోసం ఒక టిక్కెట్టు
పదో తారీఖే లాటరీ డ్రా
ఫస్టు ప్రయిజు వస్తే
పిలిచి చెబుతా అరవమని

అందాక అరవకు కాకి
కాకి కాకి అరవకు

లక్షొస్తే చాలు నీ పనే లేదు
నీకు అరచే శ్రమ లేదు
నీకంటే ముందే
కావు కావంటూ బంధువ లొస్తారు
అందాక అరవకు కాకి
కాకి కాకి అరవకు.

ముసుగు



యస్. పురుషోత్తమాచార్యు

మెయిలెందుకో ఓ చిన్న స్టేషనులో ఆగిపోయింది.

హౌరా మెయిల్లోని ప్రతి కంపార్ట్‌మెంటూ ఓ పుష్పక విమానంలా ఎక్కేవారి కల్లా చోటు చూపుతోంది. రెండవ తరగతి పెట్టెలోనే జనం క్రిక్కిరిసి పోయి ఉన్నారు. కలకత్తాదాకా సుఖంగా

ప్రయాణించాలన్న ఉద్దేశ్యంతో సెకండ్ క్లాస్ స్లీపర్ టిక్కెట్టు తీసుకున్న విశ్వానికి ఆ పెట్టె ద్వారంలో నుంచోవటానికి మాత్రమే చోటు దొరికింది....

సీటు సీటుకి మధ్యలో సామాన్లు పేర్చబడి ఉన్నాయి. దొడ్లో కెళ్ళేందుకు వీల్లేకుండా కొందరు దారి నిండా పడకలు పరిచేరు. పై బెర్తుల నుంచి వినవస్తోన్న గురకల ధ్వనులు. రైలు చప్పుడు కన్నా కర్ణ కఠోరంగా ఉన్నాయి. కంపార్ట్మెంటులో చాలా భాగం చీకటిగా ఉంది.

రైలు కదిలింది.

గూడూరి నుంచి ద్వారంలో నుంచుని ప్రయాణం చేస్తున్న విశ్వానికి నిద్ర ముంచుకొస్తోంది. లోనికెళ్ళేందుకు అంగుళం మేర సందు లేదు. అతను నుంచున్న చోటికి వెనగ్గా తలుపునానుకుని నిలువెత్తు సామాన్ల గుట్ట వెలిసింది. ఆ సామాన్ల దొంతరపై ఓ యిద్దరు వ్యక్తులు చేరగిలబడి కునికిపాట్లు పడుతోన్నారు

పెట్టె రెండో ద్వారం వద్ద మాత్రం ఓ దీపం వెలుగుతోంది. చలిగాలి ముఖాన్ని కోస్తోంది. ద్వారం వెలుపలి రాడ్ ను పట్టుకున్న విశ్వం చేతి వేళ్లు కొంకర్లు పోతోన్నాయి. చలిగాలి ఒత్తిడికి శ్వాస సులభంగా అందటం లేదు. ఇది కాక మరో బెడద వచ్చి పడింది. అడపా దడపా దొడ్లోకెళ్ళే వారికల్లా వెలుపలి మెట్ల పైకి తప్పుకుని దారినివ్వాల్సి వస్తోంది. ఇంత డబ్బు తగలేసి ఈ స్థితిని కొని తెచ్చుకున్న తన అవివేకానికి విచారించేడతను.

తెనాలి స్టేషన్లో అతి చాకచక్యంగా పెట్టెలోకి దూరిన టి. టి. ఇ. వెంటే తానూ లోనికెళ్లేడు విశ్వం. పెట్టెలోని జనం అంతా కూడా గాఢ నిద్రల్లో ఉన్నారు. దీపం వెలుగుతోన్న రెండో ద్వారం వద్ద మాత్రం ఓ యిద్దరు మగవాళ్లూ, మరో యిద్దరు ఆడవాళ్లు కలిపి పేకాడుతోన్నారు. వారి పక్కనే దొడ్లోకెళ్లే సందులో ఓ వృద్ధుడూ, ఓ వృద్ధురాలూ జీర్ణ వస్త్రాల తోనూ, జీవకళను కోల్పోయిన శుష్క వదనాలతోనూ చేరగిలబడి-పేకాడుతోన్న వ్యక్తులు మధ్య మధ్య నవుల్తోన్న జీడి పప్పు వంక ఆశగా చూస్తోన్నారు.

నిద్ర పోతోన్న ప్రతి వారినీ తట్టి లేపుతూ టికట్లు చెక్ చేస్తున్నాడు. టి. టి. ఇ. మేల్కొన్న వారిలో కొందరికి ఉక్క పోసిందేమో కిటికీలు తెరిచారు. పెట్టె నిండా క్రొత్త గాలులు విండి పోయాయి. కొందరు పక్కలు సర్దుకుంటున్నారు. మరికొందరు మంచినీళ్ళు తాగుతున్నారు. కొంత మంది ధూమపానం చేస్తోంటే మరికొంతమంది చుట్టూ నిద్రిస్తోన్న ఆడవాళ్ళ వంక చూస్తోన్నారు.

ఓ ప్రక్క నడవాలో నడుం వాల్చిన

అయిపంట ఆడపడుచు కరు గుక్కపట్టి ఏడుస్తోన్న పాప నోటికి రొమ్మునందించింది. అచ్ఛాదన తప్పి కొందరి దృష్టి నాకర్షిస్తోన్న ఆవిడ వక్షస్థలాన్ని గమనించిన ఆవిడ భర్త పైబెర్తు నుంచి నిద్రలో ఉన్న ఆవిణ్ణి హెచ్చరించలేకా, మౌనంగా ఉండలేకా తలక్రిందులవుతున్నాడు.

రెండో ద్వారం వద్ద పేకాటలో మునిగిపోయిన నలుగురు వ్యక్తులూ టి. టి. ఇ. కంపార్టుమెంటులోకి వచ్చాడన్న సంగతి నంతవరకూ గమనించలేదు. అతను తమ కంఠధ్వనికి ఉలిక్కి పడ్డారా వృద్ధ దంపతులు. భయంతోనూ, వినయంతోనూ లేదన్నట్టుగా తలాడించాడా వృద్ధుడు.

''లేచిలా రండి.' కర్కశంగా పలికాడు టి. టి. ఇ.

అతన్నేదో బ్రతిమాలుతూనే, ఉసూరుమంటూ లేచారు వాళ్ళిద్దరూనూ. వారికో ప్రక్క దారినిస్తూనే పేకాటలో లీనమయిపోయినట్టుగా ఉండిపోయారా నలుగురూనూ. ముసలాళ్ళనేవో ఏవరాలడుగుతూనే ముందుకెళ్ళబోయిన టి టి ఇ. ఓసారి వెనక్కి చూచేడు. టికెట్టు లేకండా

మన సమాజంలో ధనవంతుడే కానక్కరలేదు. ధనవంతుడు లాగ నటించ గలిగినవాడు కూడా లోకాన్ని మోసగించ గలడు.

వంక రావటం చూచి ఓసారి గతుక్కుమన్నారు. కాని అతను వస్తోన్న విషయం గమనించనట్టుగా కూడబలుక్కుని లేనిపోని ఉత్సాహంతో కేరింతలు వేస్తూ ఆటలో మునిగి పోయినట్టుగా నటించసాగారు. అత్యంతాధునిక దుస్తులు ధరించి గొప్పింటి వాళ్ళలా కనిపిస్తోన్న ఆ నలుగురి ఎలుపై నుంచి వెళ్ళి దొడ్డిదారిలో వజవజ వణుకుతూ ముడుచుక్కుచుని ఉన్న ముదుసలి దంపతులపై పడింది టి. టి. ఇ. దృష్టి.

''టికెట్టుందా?' అడిచినట్టున్న ఆతని అంత నిర్భయంగా ఉండలేరనే నమ్మకంతోనూ, పసందుగా నడుస్తోన్న వాళ్ళ ఆటని డిస్టర్బ్ చేయటం ఎందుకను కొంటూ వెళ్ళిపోయేడతను.

ఎక్కడో మధ్యలో ట్రైను ఠిపేయండటంవల్ల ఆగిపోయింది ట్రైను. ముసలాళ్ళ నిద్దర్కి ప్రక్కనే ఉన్న గార్డు పెట్టెలోని రైల్వే పోలీసుల కప్పజెప్పి మరో కంపార్టుమెంటుకేసి వెళ్ళాడు టి. టి. ఇ.

అటునలా వెళ్ళంగానే పేకాట మూసి వేస్తూ ఒకేసారి నవ్వుకున్నట్టుగా

నలుగురూ నవ్వుకోవటం చూచి వారివంక అనుమానంగా చూచేడు విశ్వం.

మెయిలు విజయవాడ దాపుకొస్తూన్నట్లుంది. తూర్పున ఆకాశంలో వెలుగు రేఖలు తెలతెల్లగా కనుపించసాగాయి. దూరంగా మసకగా కనిపిస్తోన్న గాంధీ కొండపై చీకట్లు సన్నగిల్లుతోన్నాయి పెట్టెలోని జనంలో కదలిక వచ్చింది. ముఖాలు కడుక్కోవడానికి రావాల్సిన సరంజామాను సంచుల్లోంచి వెలికితీయ సాగారు.

బండి విజయవాడ అవుటర్ సిగ్నల్ ముందు ఆగిపోయింది. అంతవరకూ పేకాడిన వాళ్ళలోని ఇద్దరు మగాళ్ళు రైలు దిగిపోయేరు.

"మేం ఈ ప్రక్కనుంచెలాగో స్టేషనుముందు కొచ్చి నుంచుంటాం కానీ! మీరుమాత్రం సామానదీ కూలీ జేసుకుని జాగ్రత్తగా బయటికి రండేం!" పెట్టెలో ఉండిపోయిన ఆడాళ్ళిద్దర్నీ ఉద్దేశించి అన్నారు వాళ్ళిద్దరూనూ. సామాన్లవి తలుపులవద్దకి చేరవేస్తోన్న ఆ ఇద్ద రాడాళ్ళ వంకా, హడావిడిగా పట్టాలు దాటుకొంటూ వెడుతోన్న మగాళ్ళిద్దరి వంకా ఆశ్చర్యంగా చూశాడు విశ్వం. తనవంక చూస్తోన్న విశ్వాన్ని చూచి సిగ్గుతో తలలు వంచుకున్నా రా స్త్రీలు. విశ్వం మనస్సులో రాత్రి పోలీసు కస్టడీలోకి వెళ్ళిన వృద్ధదంపతుల దీన వదనాలు లీలగా మెదిలేయి.


బండి కదిలింది. అరగంట దాటేక తూర్పు తెల్లవారినవేళ విజయవాడను వదిలిపెట్టి ఓ రెండుగంటలపాటు ప్రయాణించిన రైలు. నిండుగా ప్రవహిస్తూ గట్లను కోతవేస్తూ వెల్లువలా పారుతోన్న గోదావరిని దాటి రాజమండ్రి చేరింది. రాజమండ్రిలో విశ్వానికి కూచోవటానికి స్థలం దొరికింది. అక్కడే రైలెక్కిన ఓ ఖద్దరుగుడ్డల ఆసామీ, ఆయనగారి సతీమణీ, ఆరుగురు పిల్లలూ కంపార్టుమెంటు నిండా సందు దొరికిన చోటల్లా ఆక్ర

● ఒక క్లయింట్ చిరాకు పడుతూ ప్లీడర్‌గారి దగ్గరకు వొచ్చి "గత నెల 8వ తారీకున రెండుసార్లు తమను కన్‌సల్ట్ చేసినట్లు బిల్లు పంపారు. నేను ఒక్కసారే వొచ్చాను" అన్నాడు

"ఆ రోజు సోమవారం .. వాన కురుస్తోంది కదూ!" అన్నాడు ప్లీడరు.

"ఔను."

"ఆ రోజు మీరు బైటికి వెళ్ళి మళ్ళీ వొచ్చి, మీ గొడుగు ఇక్కడ వొదిలేశా రేమోనని నన్ను అడిగారు. అది రెండో కన్‌సల్‌టేషన్!" అన్నాడు ప్లీడరు.



మించుకున్నారు. ఆ చివరొకడూ, ఈ చివ రొకడూ చేరిన పిల్లల్ని పేరుపేరునా పిలుస్తూ తమదగ్గరికి రమ్మంటూ ఆవిడ వేసే కేకలకు పెట్టె అదిరిపోతోంది.

అక్కడికే వేళ మించిపోయినట్టుగా బండి కదిలిన కాసేపటికే ఇద్దరు ఆసామీ గారి సతీమణి పేము బుట్ట తెరిచి పల హారాలను వెలికితీసి ఎదురుగాఉన్న ఓ పెట్టెపై పరిచింది. ఇక నలుమూలలా చేరిన పిల్లలందరికీ వాటిని చేరవేసేందుకు ఆవిడ చేసిన హడావుడికి పెట్టె అంతా అల్లకల్లోలమయిపోయింది. విశ్వం కొన్న పేపర్ని కాస్తా తీసేసుకుని పఠ నంలో మునిగిపోయాడా ఇద్దరుఆసామీ. అతను పెట్టెలోకి వచ్చినప్పటినుంచీ బండి వాల్తేరు చేరేదాకా ఒక్క-క్షణం కూడా నోట చుట్టలేకుండా ఉండటం విశ్వం గమనించలేదు

వాల్తేరుచేరాక మరచెంబొకటి ఇద్దరు ఆసామీగారిచేతికందించి మంచినీళ్ళకని పంపింది ఆయనగారి సతీమణి. ఆయ నో సారి భుజంమీద అంచులు చెడకుండా మడతవేసినటర్కీకండువా నోసారి తడుము కుని. కళ్ళజోడు నో సారి మృదువుగా తుడుచుకుని స్పెన్సరుచుట్టపొగని గుప్పు గుప్పుమంటూ వదులుతూ రైలు దిగు తూనే ప్లాట్‌ఫారం టిక్కట్టు చెక్ చేస్తోన్న టి. సి. దృష్టిలో పడిపోయాడు.

నోట్లో చుట్టని పెదిమలపై ఆ చివరి నుంచి ఈ చివరకు త్రిప్పుతూ హడా

విడిగా లాల్చీ జేబులన్నీ వెతికా డాయన. మరచెంబును టి సి. గారిచేతికోసారి అందించిమరోసారిజేబులన్నీ వెతికి చెంబందుకుని కిటికీదగ్గరకు వెళ్ళి టికట్లగురించి శ్రీమతి నడిగేడు. ఆవిడగారు ఆర్భాటంగా ఉన్నపెట్టెలన్నీ సంచుల్నీ వెతికి టికట్లు తీసి భర్త కందించింది. హుందాగా రెండు పూర్తి టికట్లనీ, మూడర టికెట్లని టి. సి. కందించా డాయన. ఓసారి వాటిని చెక్ చేసి వెనక్కివ్వబోతూ అనుమానంగా మనుషుల్ని లెక్కవేయసాగాడు టి. సి.

ఖద్దరుఆసామీ నోటినుంచి చుట్ట అప్పుడు ఊడిపడింది! పీళ్లనముల్తూనే చిన్నపిల్లల్ని ముగ్గుర్నీ చూపేడు. కాని అంతలోనే టిఫిన్‌కు తీసినపెట్టెల్నీ సీటు క్రిందకు తోయటానికి ఇబ్బందిపడుతోన్న తల్లికి సహాయం చేసేందుకు వచ్చిన పెద్ద పిల్లలు ముగ్గుర్నీ చూస్తూనే అతనిముఖం పాలిపోయింది.

టి. సి. ముఖం అరుణిమ దాల్చింది. ఇలాంటి వ్యక్తుల్ని పసికట్టకలిగిన అతని అనుభవాన్ని మనస్సులోనే అభినందించాడు విశ్వం. డబ్బు కట్టండంటూ ముగ్గురు పెద్ద పిల్లలకీ టికటు వ్రాయటానికి జేబులోంచి పుస్తకం వెలికి తీశాడతను.

ఖద్దరు ఆసామీలో అందాకా ఉన్న హుందాతనం మటు మాయమయింది. టి.సి. ని బ్రతిమిలాడాసాగాడు. ఇంతలో బండి కూతవేసింది. అలా అతన్ని బ్రతిమిలాడుతూనే కొంతదూరం వెళ్ళిన ఆ ఆసామీ కదులుతోన్న రైల్లోకి దిగాలుగా వచ్చిచేరాడు.

ఆ కుటుంబం కాస్తా విజయనగరంలో దిగిపోయింది.

బండి బరంపురం చేరింది. సందె చీకట్లూ, సన్ననిగాలీ మనస్సు కాహ్లాదకరంగా ఉన్నాయి. జనమంతా రైలుదిగి సేదతీర్చుకోసాగారు. విశ్వం కాంటీను కెళ్ళి మళ్ళీ వచ్చేసరికల్లా అతనిప్రక్కనే ఉన్న బెంచీపై ఓ కుటుంబం అట్టహాసంగా ఆక్రమించుకుని ఉంది. ఆయనగారు ఖరీదైన సూటు వేసి, పైపు కాలుస్తూ టైమ్స్ వీక్లీ చూస్తోన్నారు. అతనిప్రక్కనే ఉన్న బ్రీఫ్ కేసుపై 'సీతాపతిరావు' అన్న అక్షరాలు కొట్టు

''ఎందుకంత భయపడుతున్నారు?'' అన్నాడు డాక్టర్.

''ఆపరేషన్ చేయించుకోవటం నాకిది మొదటిసారి'' అన్నాడు రోగి.

''అందుకని భయపడాలా? ఆపరేషన్ చేయటం నాకూ ఇదే మొదటిసారి. అంత మాత్రం నేను భయపడుతున్నానటయ్యా!'' అన్నాడు డాక్టర్.

వచ్చినట్టు కనిపిస్తోన్నాయి. ఆవిడగారు ధగధగా మెరిసిపోతోన్న పట్టుచీరెలో మెడనిండా బరువైన నగలతో ఎర్రని పెదవులపై చిరునవ్వు పులుముకుని వక్కపొడి పలుకులేర్చి సుతారంగా నోట్లో వేసుకుంటోంది. ఆవిడగారి శరీరంనుంచి మేలురకం సెంటువాసన రైలుపెట్టెంతా గుబాళిస్తోంది. విలువయిన గుడ్డల్లో జుట్టు కత్తిరించబడిన పాపలిద్దరూ కిటికీముందు చేరి కబుర్లు చెప్పుకుంటున్నారు. బెంచీ క్రిందా, ఆ ప్రక్కా, ఈ ప్రక్కనా పెద్ద సైజు తోలుపెట్టెలూ, బెడ్డింగూ, పేం బుట్టలూ, అంతా ఖరీదయిన వాతావరణంలా తోచింది విశ్వానికి.

రైలు కదిలింది.

డైనింగ్‌కార్ వాళ్ళు సరఫరా చేసిన భోజనం వాసనలు ముందుభోగీల కిటికీల్లోంచి, పెట్టెలోపల్నించీ విశ్వంముక్కుపుటాల్ని సోకాయి. మెయిలు వేగంగా వెళుతోంది, మధ్యమధ్య రైల్వే ట్రాక్‌కు దగ్గరలో ఉన్న పల్లెటూళ్ళలోని దీపాలు మిణుకుమిణుకుమంటూ వెనక్కెళ్ళిపోతున్నాయి.

రాత్రి పదిన్నరా ఆ ప్రాంతంలో కటక్ దాటాక, టి. టి. ఇ. పెట్టెలోకి వచ్చాడు. అదంరినీ చెక్‌చేశాడు. సీతాపతిరావుగారు పైమ్స్‌పీక్లీలోంచి తలెత్తకుండానే "పాస్" అన్న పలుకుల్ని విని మౌనంగా ఆయన్ని దాటి వెళ్ళిపోయాడు.

విశ్వానికి మగత ముంచుకొచ్చింది. కిటికీ తలుపుల్ని మూసివేసి నిద్రలోకి జారిపోయాడు. రాత్రంతా రైలు పరుగెడుతూనే ఉంది.


నీరెండ చురుకుల్ని తడిమింది. కళ్ళుతెరిచిన విశ్వానికి కలకత్తా నగర శోభలు కన్పించేయి. ఇళ్ళల్లోంచీ, రైల్వే లైనుప్రక్కనే ఉన్న కొలనులలోనుంచీ చేపలవాసన నాసికారంధ్రాల్ని సోకింది.

మెయిలు హౌరా చేరింది.

స్టేషనంతా అల్లకల్లోలంగా ఉంది. విశ్వం తన సూటుకేసునీ, హోల్డాలునీ చేతబట్టుకుని నడిచాడు. మధ్యలో ఎక్సైజు వాళ్ళతన్ని ఆపి సామానుని చెక్‌చేశారు. పెద్దెమూత వేస్తూ తలెత్తిన విశ్వానికి సీతాపతిరావుగారు నోట్లో పైపుతో ఠీవిగా నడుస్తూ కనిపించేరు. వెనుక ఆర్భాటంగా కూలీలతోనూ,హుందాగానూ నడుస్తోన్న అతన్ని ఏదో ప్రశ్నించబోయి వెనుకాడుతూ ఆగిపోయిన ఎక్సైజు అధి

● "త్వరలో మీరు విధవరికానికి గురవుతారు. తమ భర్త దారుణంగా హత్య చేయబడతాడు...." అన్నాడు జ్యోతిష్కుడు.

"నేను నిరపరాధిగా బైటపడతానా?" అని అడిగిందా ఇల్లాలు.



కారిని దాటి వెళ్ళిపోయారాయన. మౌనంగా ఆ వంక తెల్లమొగం వేసి అలాగే చూస్తూఉండిపోయాడా అధికారి.

గేట్ వద్ద టి. సి. ప్రయాణీకుల్ని చెక్ చేస్తున్నాడు. కుటుంబాన్నీ, లగేజీనీ కూలీలతో సహా బయాటికి పంపి ఓ క్షణం ఆగిపోయారు సీతాపతిరావు గారు. జేబులోంచి వాలెట్ బయటకు తీసి జిప్ లాగుతూ పలికరాయన.

"ఖరగ్‌పూర్ నుంచి వస్తున్నాము. స్టేషన్ కొచ్చే సరికల్లా బండి కదిలింది. టికెట్ తీసికోవటానికి వీల్లేక పోయింది. ప్లీజ్ కట్ ది టికెట్ ఫరవర్ ఫోర్," అంటూ వాలెట్‌లోని నోట్ల దొంతరలోంచి ఓ పది రూపాయల నోటును లాగి టి.సి. చేతి కందించి హుందాంగా ముందుకు సాగిపోయారాయన. టి. సి. పుస్తకం తెరిచి టికట్టును వ్రాసుకో సాగాడు.

ఎక్కడి బిరంపురం? ఎక్కడి ఖరగ్‌పూర్? కళ్ళతో ఇదంతా చూచిన విశ్వానికి ప్రపంచం గిర్రున తిరుగుతోన్నట్టు తోచింది. అతని కళ్ళ ముందు రంగు రంగుల స్వప్న సీమలన్నీ చెల్లా చెదరైపోయినట్టు తోచింది. అతనికి తటస్థ పడిన వ్యక్తుల పై మెరుగుల ముసుగుల్లోని వ్యక్తిత్వపు విలువలు లోకం పోకడను ఎంత వరకు తెలిసేలా చేసాయాతనికి.

అప్పుడే వచ్చి ఆగిన రైలేదో గట్టిగా కూతవేసింది. ఆ కేకకు తృళ్ళిపడిన విశ్వం గబగబా ముందుకు నడిచాడు.



(గత సంచిక తరువాయి)

"రామ్మా! పసిబిడ్డ తల్లివమ్మా! నువ్వు భోజనం చేద్దువురా!" దాదా పిలిచాడు.

"ఆయనను రానియ్యి దాదా!" ఆమె మాట పూర్తికాక పూర్వమే తలుపు బాదిన చప్పుడయినది.

దాదా తలుపు తీశాడు. సుధీర్, గడగడ వణుకుతున్న వృద్ధుణ్ణి లోపలికి పట్టి తీసు స్తున్నాడు. పెరిగి నెరసిన గడ్డం. లోతుకు పోయిన కళ్ళు. ఒక ప్రక్కకు చెవి దగ్గరగా వంగిపోయిన మూతి. యెక్కడో చూచిన పోలికలు! వెనకాల వచ్చిన వ్యక్తిని చూచి ఉలిక్కి పడినది సుశీల.

శరీరంలో బిగుతు సడలి. నగలేమి లేక అతి సామాన్యంగా ఉంది.

"మామయ్యా!" ఒక్క అంగలో అతన్ని చేరింది. "మీరా మామయ్యా! శరీరంలో యెముకలు తప్ప కండరాలు

ఏమయ్యాయి?'' అత్తవి వంక చూస్తూ ఏడ్వసాగింది.

"ఏడుస్తే ఏమొస్తుంది? వెళ్ళి బట్టలు పట్టుకురా. అసలే జ్వరంగా ఉన్నారు.'' సుశీలభర్త అలమార తీపి, చలువచేసిన ధోవతి, షర్టు పట్టుకువచ్చింది. దాదా సహాయంతో బట్టలు మార్చి: సుశీలకు ముందు అమర్చిన చెక్కల గదిలో మంచమువేసి పడుకోబెట్టారు. దాదా వేడి ఓవల్టీను కలిపి తెచ్చాడు. అది త్రాగించి రగ్గు కప్పాక మనిషిచూపులో జీవమువచ్చింది. సుశీలకు అత్తగురించి జ్ఞాపకం వచ్చింది. ఆమె బట్టలు కూడా తడిసి ముద్దయిఉన్నాయి. తన చీరె పరికిణా, టవల్ తెచ్చిఇచ్చింది. ఇంటిని దేగకళ్ళతో పరీక్షిసూ బట్టలు అందుకుంది.

"సుశీ, మీ అత్తగారికి భోజనం ఏర్పాటుచెయ్యి. ప్రొద్దున ఇంటినుండి బయలుదేరారట, ఉస్మానియాలో ఎక్సరే కని వెళితే మళ్ళీవారం రమ్మన్నారట. బస్సులో యింటికి వెడుతుంటే, బస్సు ఫేలయింది. చెట్టు క్రింద తడుస్తున్నారు. గుర్తు పట్టగలిగాను. నయమైంది.''

"మీరు బట్టలు మార్చుకోండి. బాగా తడిశారు." భర్తకు పొడిబట్టలుయిచ్చింది. కనకదుర్గమ్మ జాకెట్టు మార్చుకుంటే మరొకటి లేదు. వణకసాగింది. సుశీల తనకోటు తెచ్చి యిచ్చింది. "మార్చుకోండి అత్తయ్యా. ఫ్యానుక్రింద ఆరవేస్తాను తెల్లారేసరికి ఆరుతుంది.''

జవాబు చెప్పకుండానే మార్చుకుంది. సుశీల అందుకొనక పూర్వమే ఆయాలేచి రవిక పిండి ఆరవేసింది. మవునంగావెళ్ళి భోజనాల బల్లదగ్గర కూర్చుంది.

"మీరు రండి. చల్లారిపోతుంది.'' భర్తను పిలిచింది. అతను వచ్చి కూర్చున్నాడు.

"రాజా త్వరగా నిదురపోయాడేం?'' అన్నాడు.

"బావుంది. మీరు ఆలస్యంగా వచ్చి వాడు త్వరగా నిదురబోయాడంటారేం?''

"నిజమే, నువ్వేరా దాదా!" అని పిలిచాడు.


"కూర్చోండమ్మా చాలా వుంది అన్నం, చపాతీలూ ఉన్నాయి.'' దాదా చెప్పాడు. సుశీల కూర్చుంది. దుర్గమ్మ పని బోనులో ఎలుకలా ఉంది. నాల్గు రకాల ఆధరువులతో సుశీల భోంచేస్తుందని తెలియదు, ఏ శంకర్‌లాంటి వెధవో అయివుంటాడు సుశీలభర్త అనుకుంది. అందరూ కూర్చుని భోజనంముగించారు. జావకాచి తెచ్చాడు దాదా. మగతగా త్రాగి నిదుర బోయాడు ఉమాపతి. అతని ప్రక్కనే నేలమీద దుర్గమ్మకు ప్రక్క పరిచింది పనవ్వ. బ్లాంకెట్లు తెచ్చి యిచ్చి పోయింది సుశీల. ఆమెకు యెంతో

సీరియల్

జరిగిన కథ

సుశీల చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని మేనత్త దుర్గమ్మ కట్టడిలో పెరుగుతుంది. ఉదయం నాలుగు నుంచి రాత్రి పది వరకు విశ్రాంతి లేకుండా పని చేసినా ఇంట్లో వారి తిట్లు, దీవెనలు మాత్రం తప్పవు. ఒకసారి ప్రసన్నని చూడటానికి వచ్చిన పెళ్ళికొడుకు సుశీలను చూసి ముగ్ధుడై కట్నం లేకుండా ఆమెను వివాహం చేసుకుంటాననడంతో దుర్గమ్మ మండి పడుతుంది. అదే వేడిలో సుశీలను అరవయ్యేళ్ళ ధనవంతుడైన చలపతి కిచ్చి వివాహం చేయడానికి ముహూర్తం నిర్ణయిస్తుంది. గత్యంతరం లేక సుశీల పెళ్ళినాటి రాత్రే నగలన్నీ తీసివేసి ఇల్లు విడిచిపోతూ సుధీర్ అనే అతని కారు క్రింద పడుతుంది. అదే ముహూర్తానికి అప్పటికే అక్రమంగా గర్భం ధరించిన తన రెండో కూతురు శశిని యిచ్చి వివాహం చేస్తుంది. హాస్పిటలు నుండి తిరిగి వచ్చిన సుశీలను, సుధీర్‌ను కలిసి నానా దుర్భాషలు మాట్లాడుతుంది దుర్గమ్మ. సుధీర్ పంతంగా ఆమెను తన ఇంటికే తీసుకు వెళతాడు. అతని సహాయంతో గురుకులంలో చేరుతుంది. కాని అది నచ్చక తిరిగి సుధీర్ వద్దకే వచ్చి ట్యుటోరియల్ కాలేజిలో చేరి మెట్రిక్ పాసౌతుంది. ఒంటరిగా, వయస్సులో ఉన్న ఆడపిల్లని ఇంట్లో ఉంచుకోవడం మంచిది కాదని సుధీర్‌కు అతని బాస్ చేసిన హెచ్చరిక. దానికి అతని సమాధానం విని సుశీల ఆశ్చర్యపోతుంది. అదే మనసులో ఉంచుకుని మర్నాడు గుడి నుంచి తిరిగి వస్తున్నప్పుడు తను అతన్ని వివాహం చేసుకుంటానని చెపుతుంది. వివాహం క్లుప్తంగా జరిగి పోతుంది. ఢిల్లీకి వెళ్తూ ఏరోడ్రోమ్‌లో సుశీల శశిని కలుస్తుంది పెళ్ళాయ్యాక ఏడు నెలలకే ఆరోగ్యంగా పుట్టిన పాపవైపు అనుమానంగా చూచే చలపతిని, తన ప్రియుని బెదిరింపులను గూర్చి చెప్పి రోజూ నరకం అనుభవిస్తున్నాను అంటూ నిట్టూర్పుతుంది శశి. చితికి పోయిన తన మేనత్త కుటుంబ పరిస్థితులు తెలుసుకుని సుశీల చాల బాధ పడుతుంది. శంకర్ రాక ఎక్కువై శశి మానసికంగా కృంగిపోతూంది. జీవితాలు తారుమారైనా దుర్గమ్మ మనస్తత్వం మారలేదు. సుశీల సుముహూర్తాన మగపిల్లవాడు 'రాజాను' ప్రసవించింది. బీదలకు అన్నదానం చేసి ఎంతో తృప్తి పడ్డారు సుశీల, సుధీర్‌లు. భర్త పూర్వ వృత్తాంతం తెలుసుకొనేందుకు ప్రయత్నించి, విఫలురాలైంది సుశీల. శశి తీరిక సమయాల్లో సుశీల యింటికి వచ్చి తన వారి విషయాలు సమగ్రంగా చెప్పి వెళుతూంది.

ఇక చదవండి.



తృప్తిగా ఉంది. అత్త తన సంసారము, భర్తను చూచింది. అదే తనకు కావాలి. తనకోర్కె ఈడేరింది. చాలు అనుకుంది.

మర్రమ్మ అంతరంగము ఇంకొకరకంగా ఉంది. తను పెంచిన అనాధ! తన చేతి క్రింది నీరుత్రాగే కుల గోత్రం లేనిదాని కూతురు! ఆహా! మకుటంలేని మహారాణిలా తిరుగుతుంది. దేవుడు గుడ్డివాడు. వాడి గుడ్డికంటికి మంచియేదో చెడేదో తెలియటంలేదు. వీడు ఓ పిల్ల జమీందారులా ఉన్నాడు. యిదివరకే పెండ్లి పెడాకులు అయ్యాయి కాబోలు! కానీలేకుండా దీన్ని చేసుకోవటానికి వాడేం వెర్రి వీనుగా! అయ్యో ఉంటుంది. ఇది చూడబోయిందా పాడా? యెవడూ దిక్కులేక యెలా ఉంటుంది?'' యెప్పుడో నిద్రబోయింది.

ఉమాపతి ముఖం ప్రశాంతముగా ఉంది. సుశీల ఇచ్చిన వేడి, వేడి పాలు త్రాగినాడు. ''ఇప్పుడు పరవాలేదు మామయ్యా! రాత్రి మీ అవతారము చూచి యెంత భయపడ్డానో! పలుకరించటానికి కూడా ధైర్యం చాలలేదు'' అతనికి భుజాల మీదుగా శాలువా కప్పింది అతను నవ్వాడు. ''నీ భర్తనూ, నీ సంసారాన్ని చూచాక తృప్తిగా ఉందమ్మా! విధాత

వెర్రివాడు కాదు తల్లీ! నా మాట నమ్ము నిన్ను అన్యాయం చేయాలని కాదు.... నిన్ను కోడలిగా చేసుకోవాలని యెన్నో కలలు కన్నాను. కల్లలవుతాయని అనుకో లేదు. నా సోది యెందుకు నీ కొడుకును చూపించు. పడుకుంటే వద్దులే."

"లేచే వేళయిందండి" వెళ్ళి గదిలో నుండి కొడుకును యెత్తుకు వచ్చింది.

బొద్దుగా, అచ్చు సుధీర్‌లా ఉన్నాడు. వాడి బుగ్గలు పునికి సంబరముగా చూచాడు. కనకదుర్గమ్మ లేచినా స్వతంత్రంగా తిరుగ లేకపోతుంది. ఆమె అలవాట్లు యెరిగిన సుశీల, ఏ ఏ సమయాలకు ఏం కావల యునో అమర్చి పెడుతుంది. హాస్పిటల్లో ఎక్స్‌రె తీయించాడు. రెండు రోజుల తరు వాత రమ్మన్నారు. అందరిని యింట్లో దించి, ఆ రోజు వచ్చిన పోస్టు చూసు కున్నాడు సుధీర్. అతని ముఖం ఎర్ర బడింది. వెంటనే లేచి "సుశీ! నాకు వారానికి సరిపడే బట్టలు సర్దు. మీ మామయ్య ఉంటానంటే సరే. రాజా, నువ్వు అతనితో జాగ్రత్తగా ఉండండి. వెళ్తానంటే దాదాతో చెప్పు కారు నడప టానికి డ్రైవరును తెస్తాడు."

ఎక్కడికి వెళ్తున్నారని అడుగబో గ్గి మాటలను మింగేసింది.

ఆమె భావము గ్రహించినట్టు ఆమె దగ్గరగా వచ్చాడు. "సుశీ! మనము మీద వారము కాము. నాన్నగారు పోగానే ఆస్తి అంతా హస్తగతం చేసుకున్న ప్లీడర్లకు లంచము పెట్టి మా బాబాయి నాటకం ఆడాడు ఇప్పుడు అతని కుమారులు, నాటకం యింకా ఆడబోతున్నారుట. ప్లీడర్‌గారి కుమారుడు ఉత్తరం వ్రాశాడు. అతని దగ్గర నాన్నగారి ఆస్తికి సంబం ధించిన డాక్యుమెంట్స్ ఉన్నాయట. నన్ను త్వరగా రమ్మని వ్రాశారు. వివరాలు వచ్చి నాక చెప్తాను. మా విషయాలు యెప్పుడూ చెప్తామని, 'చచ్చిన గేదె' పాల సామెత అవుతుందని చెప్పలేదు." త్వరగా చెప్పి కొడుకును ముద్దాడి వెళ్ళిపోయాడు.

భర్త చెప్పిన విషయాలు గుర్తున్నా ఉమాపతికి దూరంగా ఉండలేకపోయింది. సుధీర్ వెళ్ళిపోయాక దుర్గమ్మ తేలికగా ఊపిరి పీల్చింది. అతను ఉన్నంత సేపు ముండ్లపై కూర్చున్నట్టే ఉంది. "పైై ఆడంబరమే కాని నగలు, గిగలు లేనట్టు న్నాయి ఏమండీ?" అన్నది భర్తతో.

ఒక నత్త నా నా అవస్థపడుతూ మామిడి చెట్టు ఎక్కుతోంది. దాని అవస్థ చూసి "ఎందుకు కాలం వృధా చేసుకుంటావు? నీవు ఎంతో ప్రయాసపడి పైకి ఎక్కుతున్నావు కాని, అక్కడ మామిడి పళ్ళేమీ లేవు." అన్నది.

దానికి నత్త ఇలా అన్నది: "నేను చెట్టు ఎక్కగలిగే సమయానికి మామిడి పళ్ళ కాలం ఎలానూ రానే వొస్తుంది!"



అతను నవ్వి ఊర్కున్నాడు. ఆమె భావము గ్రహించినట్టే సుధీర్ తనకు చేయించిన నగలు తెచ్చి చూపింది సుశీల. రెండు నెక్లెసులు, ఒక రెండు పేటల గొలుసు, ముత్యాల హారము, నాల్గు జతల గాజులు, చిన్న చిన్నవి చాలా ఉన్నాయి.

"అదృష్టవంతురాలమ్మా." అన్నాడు ఆయన.

దుర్గమ్మ తన నగలను తలుచుకొని నిట్టూర్చింది. "రిపోర్టులు రాగానే, రేపు వెళ్ళిపోదామండి" అన్నది.

"మంచిది." సుశీల వినకుండా జరిగి నది సంభాషణ.

ఆ యింట్లో దుర్గమ్మకు నచ్చని యింకో విషయం ఏమిటంటే దాదా సుశీల యెడ అంత ప్రేమా భక్తి ప్రదర్శించడం.. అంతా నటనలా తోచింది. ఉమాపతి కడుపు నిండా భోజనం చేశాడు. అర్ధరాత్రివరకూ సంతోషంగా మాట్లాడుతూనే కూర్చు న్నాడు. సుశీల బలవంతము మీద నిదుర పోయాడు.

ఉదయము కనకదుర్గమ్మ అరుపులు విని ఆదరా, బాదరాగా పరుగెత్తుకు వచ్చింది సుశీల.

"పిలిస్తే పలకటం లేదర్రో. ఎటు వేసిన చెయ్యి అటే పడుతుందర్రో! .. నేనేం చెయ్యాలి దేవుడో ..."

అత్తను తప్పించుకుని వెళ్ళి అతని ఒంటిమీద చెయ్యి వేసింది. చల్లగా, చల నము లేదు. ఉమాపతి జీవుడు ఎప్పుడో ఈ అనంత విశ్వములో లీనమయ్యాడు. సుశీలకు అత్తను చూడగానే దుఃఖం ముంచుకు వచ్చింది స్వయంగా మేనత్త రక్త సంబంధం యెక్కడికి పోతుంది. ఎంత కష్టమున్నా, పూలు తలలో లేనిది బయటికి వెళ్ళేది కాదు నిండుగా బొట్టు, కాటుక, పసుపుతో కలకలలాడే మనిషి! మనిషి .. ఇక ఊహించలేక పోయింది. "అత్తయ్యా!" అంటూ ఆమె మెడను వాటేసుకుంది

పది గంటల వరకు రావలిసిన వారు వచ్చారు. చలపతి కూడా వచ్చాడు. సుశీల కేమీ తోచటం లేదు. ఈ సమయములో భర్త లేకపోవటం యెంతో లోటుగా కని పించింది. డబ్బు బీరువాలో ఉంది. తనెంత వాడినా సుధీర్ అడగడు. కాని తనకు ఎప్పుడు, ఎలా ఉపయోగించాలో తెలియదు డబ్బిస్తే, అత్తయ్య ఏమను కుంటుందో; ఇవ్వకపోతే ఉన్నదో లేదో! ఆమె ఆలోచనలు పూర్తి కాకముందే ప్రసన్న, శశి పెరటువైపు వెళ్తూ రమ్మ న్నట్టు సైగజేశారు. సుశీల కళ్ళు వత్తుకుని వెళ్ళింది.

"సుశీలా! నాన్న మనసులో నీ దిగులే ఉండేదేమో. ఎన్నోసార్లు ప్రాణం పోయి నట్టే చేసేవారు. మరల కోలుకునే వారు. నిన్ను చూశాక ఆయన ఆత్మ తృప్తిగా

పోయింది.'' నిట్టూర్చింది. "ఉన్నా లాభం లేదు. మా పాట్లు చూచి బాధపడే వారు. వెంకట్ యింతవరకు రాలేదు చూడు. మరేం అనుకోకు - మన పొలం దగ్గరే ఆయనను దహనం చేస్తే ఆయన ఆత్మ తృప్తిగా....'' మాటలు మింగింది ప్రసన్న.

''అలాగే చేద్దాము వదినా! నన్నేం చేయమంటావు? ఎంత డబ్బు కావాలి?''

''ఉంటే ఒక మూడు వందల రూపాయలు పట్టుకురా! చెల్లి కొంత తెచ్చానంటోంది.''

"మంచిది వదినా! నాకివ్వన్నీ ఏమీ తెలియవు. కొన్ని పరిస్థితుల ప్రాబల్యం వల్ల విడిపోయినా, మనమంతా ఒక్కటే! సందేహ పడకుండా అడగండి. వదినా! నీకు శకీ, నేను వేరు-వేరు కాము.''

''సుశీ! నువ్వెప్పుడూ సుశీలవే. మాకెవరున్నారని. తప్పక అడుగుతాము." ప్రసన్న సుశీల భుజం మీద తల వాల్చి వెక్కి-వెక్కి ఏడ్చింది.

జరుగవల్సినదంతా జరిగి పోయింది. దుఃఖం మిగిలి పోయింది. దుర్గమ్మకు ఏడ్పు కూడా రావటం లేదు. ఒక విధంగా

బంతబారి పోయింది. ఆమె కళ్ళ ఎదురుగా పిల్లలు అన్యాయమయి పోయారు. ఆస్తి పోయింది....ఆరోగ్యం దిగజారింది.... కడకు సౌభాగ్యం పోయింది....పోనీ! పోయేవి తను పట్టుకుంటే ఆగుతాయా? ఖర్చులన్నీ సుశీల భరిస్తుందని తెలిపి నప్పుడు మాత్రము ఆమె హృదయంలో గడ పలుగు దిగపడింది.

"భగవంతుడా! అన్ని విధాలగా శిక్షించినావు. సరిపోలేదా? ఎవరి సీడను నేను అసహ్యించుకునే దాన్నో ఆ సీడనే ఆధారం చేస్తావా! కనికరం లేదా!" ఎవరు చూడకుండా విలపించింది.

సుధీర్, ఉమాపతి మరణం విని వాటా విచారించాడు. పదవరోజు వెళ్ళి కర్మ కాండలు జరిపించారు. చలపతి, వెంకట్ పేకాట మొదలు పెట్టారు. సంపత్ సంతాపసందేశం పంపాడు. తీరికగా వచ్చి తల్లిని చూచి వెళ్తానని ఉత్తరం వ్రాశాడు. వీరి పేకాట చూడగానే శశికి మండిపోయింది. చరా, చరా అక్కడికి వెళ్ళింది. "ఏరా అన్నయ్యా! సిగ్గు.శరం లేదా? నాన్నగారి పెద్దదినం అవ్వటంటే నువ్వు పేకాట ఆడుతావా? చూచినవారు ఏమనుకుంటారు? నీకు యింతయినా విచారం లేదుట్రా?"

"విచారం దేనికే? ఆయన బ్రతికి మనన్ని బాగుచేసింది ఏముంది? మందుల ఖర్చు తప్పిందని సంతోషించు. మీరంతా పడి ఏడుస్తున్నారు. ఎం తీసుకొచ్చారు?"

"ఛీ! నీతో మాట్లాడటం నాదే బుద్ధి తక్కువ. మనిషివయితే కదా! నీ సంపాదనతో కద్రుట్రా నాన్నకు మందులు పెట్టించావు." శశి శివమెత్తినట్టు చూచింది.


'యెవరిదో ఒకరిది! మంచముతో పడుకుని ఊరెక్క ఏవో నీతులు వల్లించే వాడు అవి మనకు కూడు పెట్టాయా గుడ్డ పెట్టాయా! యింట్లో కట, కటలాడిపోతూ పెళ్ళికి డబ్బంటూ బ్యాంకులలో దాచారు. నా అవస్థ మీ కేం తెలుసు?"

"అందరూ అవస్థలు పడుతూనే ఉన్నారు. హాయిగా కాపరం చేసుకుంటూ

● "జీవితం దుర్భరంగా ఉన్నది. బ్రతుకుమీద భ్రమ విడిపోతోంది!" అన్నాడు రోగి.

మన స్తత్వవేత్త "నిజమే. మనందరికీ ఏదో రకమైన విషమ సమస్యల ఉండనే ఉన్నవి....వారానికి యాభై రూపాయిల చొప్పున ఒక సంవత్సరం పాటు చికిత్స అవసరమౌతుంది మీకు" అన్నాడు.

రోగి ఒక్కక్షణం ఆలోచించి "బాగానే వుంది. అందువల్ల మీ సమస్య తీరు తుంది. మరి నా సమస్య సంగతేమిటి?" అన్నాడు.



అత్తగారింట్లో ఉండాల్సిన అక్కయ్య ఉద్యోగం చెయ్యటం లేదూ? నువ్వేదైనా పని చెయ్యి.... '

''నీ సోది యేందే! పోయినవారితో పోతామా? అతను మీలాగా అడముండా 'ఓ' అంటూ ఏడ్వడానికి ... అయినా ముసలాడు. కాలం తీరింది పోయాడు. ఏలపతి కసురుకున్నాడు.

''అక్కడికి మీరు బాలా కుమారు అయినట్లు! వయొసురాగానే సరా?'' కొరకొరచూచి అక్కడనుండి లోపలికి వెళ్ళిపోయింది.

సుశీల కొన్నాళ్ళు దిగులుగా తిరిగినా, రాజా అల్లరితో, భర్త లాలనలో మామూలుమనిషి అయింది. కేసు, కేసు అంటూ సుధీర్ యెక్కువ యింటిదగ్గిర ఉండటమే లేదు. అది సుశీలకు బాధాకరంగా ఉంది. ''యెన్నాళ్ళండి ఈ తిరుగుడూ! చిక్కి నల్లబడిపోయారు."

అతను ప్రయాణము అయినప్పుడు అడిగింది. ' దాదా నడుగు కేసువిషయం యింత పెద్దగ్రంథము చెప్తాడు. ''కచ్చేరిలో కాగితంపడ్డా. కోళ్ళగంపలో పిల్లి పడ్డా'' త్వరలో తెమలవుట. ఏం చెద్దాము.'' అన్నాడు బూట్లుకట్టుకుంటూ.

''పత్రికల వాళ్ళ ఉత్తరాలు రాస్తున్నారు. మీ రేమో యిల్లు యిల్లాలిని విడిచారు.''

''అబ్బే యిల్లు విడిచాను. యిల్లాలిని మాత్రం గుండెలలో భద్రంగా దాచుకున్నాను. చిత్తుకాపీలలో కొన్ని అచ్చు

గావి కథలున్నాయి ఫేర్ చేసి పంపు. నీ పేరనే పంపు.''

"వాళ్ళు అచ్చు వేయొద్దూ? పేరును చూస్తూనే కొన్ని చెత్త బుట్టదాఖలా అవుతాయి. మీ పేరునే పంపుతాను లెండి. ఈ సారిఅయినా త్వరగా రండి''అన్నది.

''సుశీ! మిమ్మల్ని విడిచి ఉండటం నాకు మాత్రం సరదానా? .... ఈ సారి కేసులో టయంతప్పదు, హాయిగా ఈ ప్రదేశం వదలి మన పొలాలదగ్గ రుందాము,''

''ఎక్కడనండి? ఏం చెప్పరు ఏం మనుషులో,''

''ఇన్నాళ్ళు కాపరం చేసి ఏం మనిషి నినో తెలుసుకోలేదా? అన్నీ చెప్తాను సుశీ! నువ్వు అతిసున్నితమైన మనసుగలదానివి ఒకేసారి అన్నివిషయాలు వింటే తట్టుకో లేవు. నెమ్మదిగా చెప్తాను, రాజా ఆరోగ్యం జాగ్రత్త. వీళ్ళ దగ్గరే ఆడుతాడు.''

''మరేం పరవాలేదు. మీరే జాగ్రత్తగా ఉండండి. మీరింట్లో లేకుంటే ప్రొద్దు గడవదు.''

''ఒక పని చెయ్యనా? మీ బాబాజిని పిలిపించుతాను. 'ఆర్యసమాజం' 'వైదిక్ ధర్మము' గురించి ఉపన్యసిస్తాడు'' అన్నాడు కొంటెగా నవ్వుతూ.

"మీరొకరు! యెప్పుడూ అతన్ని జ్ఞాపకం చేస్తారు,'' తనూ నవ్వుతూ భర్తను సాగనంపినది. కనిపించినంత వరకూ చూస్తూ నిల్చున్నారు.

అనసూయమ్మా వాళ్ళు ఆ ఊరికి వచ్చి నెలకు పైగా అయింది. వెళ్ళి తన రాజాను చూపించాలని ఉన్నా ఏ రోజుకా రోజు అశ్రద్ధ చేస్తుంది. 'తాము క్షేమంగా ఉన్నామని, వెంకట్ మళ్ళా యిల్లు విడిచి వెళ్లాడని ప్రసన్న ఉత్తరం రాసింది. అది చదివి అవతల పెట్టింది. సుధీర్ సొరుగు లాగి ఓ కథ తీసి కాపీ చేద్దామని కూర్చుంది. దాదా వచ్చాడు.

''అమ్మా! ఎవరో మద్రాస్ అట... అతనికి అవసరముందట, కొన్ని నగలు తెచ్చాడు. అవి కొంటే చవకగా యిస్తాడుట. లేదు. వాటిని ఉంచుకుని తనకు కావల్సిన డబ్బు యిస్తే తరువాత తెచ్చి యిస్తాడట. ఈ చుట్టు ప్రక్కల వారు అయ్యగారిపేరు చెప్పారట....''

''గమ్మత్తుగా ఉందే! ఆయన లేరని చెప్పలేక పోయావా? నగల విషయము మనకేం తెలుసు దాదా! ఇంకెక్కడయినా ప్రయత్నం చేయమను. మార్వాడీలు చాలా మంది ఉన్నారు.''

''అన్నీ చెప్పాను తల్లీ! కంసాలిని పిలిపించమంటున్నాడు. అతనికి వెయ్యి రూపాయిలు కావాలిట. నగల విలువ పది వేలు ఉంటేనే యివ్వమంటున్నాడు....'' దాదా చెప్పాడు.

''వేలు మన దగ్గరెక్కడివి? చుట్టు

పక్కలవారు మీ అయ్యకు బిరుదు యివ్వటము, అది విని యెవరో రావటం కలల్లో జరుగుతుంటే, అలా ఉంది."

"అతనికి మీరు వచ్చి చెప్పండి."

సుశీల లేచి వెళ్ళింది. బయట వరండా బెంచి మీద కూర్చున్న వ్యక్తిని చూచి గంతులు వేసినంత పని చేసింది. 'మీరా బాబాయ్!" యెదురుగా వెళ్ళింది.

అతను కూడా పరిసరాలు మరిచి ఆమెను దగ్గరగా తీసుకున్నాడు. "నువ్వా యిక్కడున్నావా సుశీ! ఈ పిన్ని రోజూ నా ప్రాణాలు తీస్తుంది. ఎన్నాళ్ళయిందమ్మా నిన్ను చూచి" అన్నాడు సంతోషంగా.

"రండి, ఇంట్లోకి." సుశీ వెనకాలే వెళ్ళాడు. హాల్లో కూర్చున్నాడు.

సుశీల రాజాను నడిపించుకు వచ్చి, అతని చేతిలో పెట్టింది. "మీ మనుమడు బాబాయ్." అన్నది

"ఏమిటేమిటి మనుమడా! అయితే అల్లుని వివరాలు చెప్పు" రాజాను ఎత్తుకుని అడిగాడు.


"అన్నీ చెప్తాను. మీరు మద్రాసీలు యెప్పుడయ్యారు? నగలు తాకట్టు పెట్టవలసినంత అవసరం ఏమొచ్చింది? పిన్ని బావుందా?" సుశీల అతనికి దగ్గరగా స్టూలు లాక్కుని కూర్చుంది.

"అదా! పోలీసువాడిని కదా! ఏదో కేసు విషయంలో తిరుగుతున్నాను. పిన్ని ముందటి కంటే లావయింది. నీ కోసం కలవరిస్తుంది." అన్నాడు.

(సశేషం)

పదబంధ ప్రహేళిక

శ్రీ-శ్రీ



అడ్డం

2. 10 నిలువు గాంధీ శిష్యుడు.
   1 నిలువు కోరుతాడు.
5. ఒక నది. ఒక రైలుస్టేషను.
7. మన రాష్ట్రపతి
9. ద్రాక్షపళ్ళు విమర్శకుడా.
11. తిరగేస్తే జంతువు ఇంగ్లీషులో ఆలస్యం.
12. సర్వనామము.
13. దక్షిణ గంగ.
15. టీ కలిపితే వెలుగిచ్చే స్వర్గం.
17. 18 కోసం. (ఎలుకకోసం కూడా)
19. కవలలలో ఒకడు.
21. కవలలు స్వప్నాలు కావడానికి ఒక అక్షరమే అడ్డు;
23. చితికిన బ్రతుకులకు చివరిగతి మొదటే చెడి.
24. అరసనాకెం ఆకారమా?
26. తన కవసరమైనవానిలో 2.
27. సభకు తలకట్టు.
29. ఇబ్సెన్ నాటకం.
30. పెరుమాళ్ళ కెరుక!

నిలువు

1. చూడు 2. 10.
2. పువ్వు ఆకారంలేని ఆవిరి.
3. వంగ పెరట్లోమాత్రం కాదు.
4. 29 నిలువు. బుచ్చిబాబు నవల.
6. ఇది లేకుంటే వినాకులే!
8. ఖరీదైన లోహం.

1●. చూడు 2 అడ్డము.
2. ప్రాచీనాభరణం.
13. బహూమతి.
14. శత్రులు.
16. మనవి, విజ్ఞాపన.
20. మన చరిత్రలో సైన్యం
22. భారతంతో ఇల్లు.
23. చూడు 4 నిలువు.
25. కంట్లోనూ, ఇంట్లోనూ ఉంటుంది.
26. కులం ఉత్తరం.
28. దకాలు చేరిస్తే నువ్వుల నీళ్లు.
29. తిలకం, నామం, బిందువు.

ప్రతి నెల 20 వ తేదీ లోగా పూరించిన పజిలు మాకు చేరవలయును,
ఆల్ కరెక్టు వాళ్ళకు ఒక 'జ్యోతి'ని బహుమతిగా ఇవ్వగలం.

ఆగస్టు నెల పజిల్ క్లూ

కొ	క్కొ	రో	కో		క	ట	క	టా
ప్ప		జు		ఆ		పా		ట్రా
త	ష్కె		స	లు	పు		బా	టా
పు		ప	ది		వి	పి		టా
	బా	రీ				ద	శ	
మ		కృ	మ		కృ	ప		ధై
నో	రా		హా	ర	తి		యు	వ
ర		జ్యో		వి		బా		భ
మ	ల	యా	ళ		ప్ర	జా	శ	క్తి

ఆల్ కరెక్టు

శ్రీమతి కె. లక్ష్మీరావ్, మద్రాస్-18
వై. శ్యామల, ఎం. ఎ. కర్నూలు.
కుమారి టి. పద్మిని, హైద్రాబాదు



నోరు మెదపని న్యాయం

ఆకొండి సత్యనారాయణమూర్తి

సాయంకాలం అయిదయినా ఎండ తీవ్రత ఏమాత్రం తగ్గ లేదు. అంతవరకూ ఆఫీసులో ఫాన్‌కింద చల్లగాలి అనుభవిం చిన నాకు ఆఫీసువదలి బయట పడేటప్పటికి స్వర్గంలోంచి నర కంలోకి అడుగుపెట్టిన ట్టయింది. నిస్త్రాణగా కాళ్ళీడుస్తూ బయ ల్దేరాను

ఇంతలో కాంతారావ్ వెస్పా స్కూటర్ నన్ను దాటుకుని పోసాగింది కాంతారావ్ లక్కీ పెలో నావంక చిరునవ్వు నవ్వుతూ నడిపుకుపోయాడు అలా నవ్వడం అత నికో విలాసం నాకు స్కూటర్ లేదనే దెప్పిపొడుపు అందులో స్పష్టంగా కన

ఖరుస్తారు. నే నుండే ఇంటిపక్కనే అతనూ ఉంటున్నాడు. అయితేనేం ఒక్క మారుకూడా నన్ను ఇంటిదగ్గర డ్రాప్ చేస్తానన్న పాపాన పోలేదు. ఒక విధంగా అతన్ని అడగడానికి నా మన సంగీక రించదు కూడా. నా కొలీగ్స్ ఒకరిద్దరు లిఫ్ట్ అడగడం, అతను ఏ మాత్రం మొహమాటం లేకుండా తిరస్కరించడం జరిగింది. దాంతో వాళ్ళు తన్ని వేళా కోళం చెయ్యడం మొదలెట్టారు. అతడు వాళ్ల కోర్కెల్ని మన్నిస్తే ఏం చేద్దురో

మరి వాళ్ళకు మల్లే నేనూ ఓ రోజున అడిగి లేదనిపించుకోవడ మెందుకు? స్థోమత ఉంటే ఒకటి కొనుక్కోవాలి గాని. అతన్ని దేబిరించడం మంచిది కాదని తోచింది.

కాంతారావ్‌ది చాలా రాష్ డ్రైవింగ్. అప్పటివరకూ ఆక్సిడెంట్ ఏమీ జరగక పోవడంతో అతనిగర్వం మరి కాస్త ఇనుమడించింది.

బజారమ్మటనడుస్తున్న నాకు స్టోర్స్‌లో కొత్తగా వచ్చిన కిసాన్ స్క్వాష్‌బాటిల్స్ కనబడ్డాయి. ఆ వేళ ప్రొద్దుట ఆఫీసుకు వచ్చేముందు శ్రీమతి చెప్పిన మాటలు గుర్తొచ్చి, ఓ బాటిల్ తీసుకుని బిల్ వ్రాయించాను.

స్టోర్స్ క్లర్కు నాకు పరిచితుడు కావ డంతో కాసేపు ఆఫీసు గొడవలు చర్చిం చాడు. ఇక ఇంటికి పోదామని లేచాను.

ఇంతలో సీట్‌గా డ్రస్ చేసుకుని శ్రీమతితోసహా స్కూటర్‌మీద వస్తున్న కాంతారావ్ కనిపించాడు. "బుద్ధివచ్చేలా, ఒక్కటంటే, ఒక్కటి ....యాక్సిడెంట్ జరిగితేనో...." నాలో వక్రబుద్ధి తల

న్యాయానికి కళ్ళులేవు - ఇది మనుగడ వున్నంతకాలం
మన చుట్టు మెదిలే వాక్యం!
మరి ఈర్ష్య?!

పంచినది. నా నోట్లో ఏం శనిఉందో ఏమో! (కొందరు వాక్శుద్ధి అంటారు). సరిగా స్టోర్స్ ముందుకు వచ్చేసరికి దారిన పోతున్న ముసల్దాన్ని స్కూటర్ టైర్ గుద్దుకోవడం, నిముషాలమీద జరిగి పోయింది. జనం విపరీతంగా ప్రోగ య్యారు. అందరూదృష్టి అక్కడే కేంద్రీక రిస్తూన్నా ఏకాభిప్రాయానికి రావడంలేదు. కొందరు స్కూటర్ వాలాది తప్పనీ, కొందరు ముసలిదానిదేతప్పని వాదించుకో సాగారు. నిజానికి కాంతారావ్‌దే తప్పు.

అది కాంతారావ్‌కు గొప్ప అనుభవం

పతిమంటి పోగయి అతని స్తోమత, అంతస్థూ లెక్క చెయ్యకుండా "కళ్ళు మూసుకు నడిపాతని", "కాస్త ముందు చూస్తు వుండాలి. రోడ్డు మీదింకెవరూ నడవక్కర్లేదా అనీ" తలో కలాగా విమర్శించేసరికి అతనికి తల తిరిగిపోయినట్టుంటి. అతని భార్యకూడా ఈ హఠాత్పరిణామానికి గాంభీర్యాన్ని కోల్పోయింది. కాంతారావ్ బ్రతిమాలుకునే ధోరణిలో పడ్డాడు. ఎవరి ప్రాణం వాళ్ళకు విలువైనది. ముసల్దానికి కాలుమీద రక్తం కారసాగింది. కొంతమేర కమిలింది. ఆమె కాంతారావ్‌ను నోటికొచ్చినట్టు శపించసాగింది. కాంతారావ్ భార్య అవన్నీ వినలేను మొర్రోఅన్నట్టు చెవులు రెండుచేతుల్తో మూసుకుని తల అడ్డంగా ఆడిస్తోంది.

స్టోర్స్‌లోంచి చూస్తున్న నాకు అంతా చిద్విలాసంగా కనబడింది. నా పెదాలమీద ఓ వంకరనవ్వు మొలకెత్తింది. అప్పటికప్పుడు సర్దిచెప్పినా ముసల్ది ఊరుకోవడం లేదు. గొంతుచించుకుని అరుస్తూనేవుంది.

దగ్గరున్న సెంటర్‌వరకూ పోయి అక్కడ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్‌కు అంతా వివరించాను. మేము వచ్చేటప్పటికి గలాభా మరి కాస్త పెరిగింది. ప్రమాదం ఏ విధంగా జరిగినదీ విపులంగానూ ఉత్సాహంగానూ చెప్పుకుపోతుంటే నా మొహం ఆశ్చర్యంగానూ, బాధగానూ మారిపోతోంది, కేసు బుక్ చేస్తున్న కానిస్టేబుల్ అవసరమైతే కోర్టులో సాక్ష్యం చెప్పాలన్నాడు. అతని ఓ. కే. చెప్పి ఇంటికి వచ్చేశాను.

మర్నాడు మామూలుగా ఆఫీసుకు వచ్చాను. నేను చేసిన ఘనకార్యాన్ని చెబుతుంటే కొలీగ్స్ ప్రశంసాపూర్వకంగా విన్నారు. దీనంగావున్న కాంతారావ్ మొఖం చూశాక నా ఉత్సాహం కొంచెం తగింది. స్కూటర్‌వున్న అతని అదృష్టానికి నేను అసూయ చెందానా? అందువల్లనే అతనికి అపకారం తలపెట్టానా? లేక ఒక పౌరుడుగా నా విధి నెరవేర్చానా? మథనపడే మనసుకు అలా చెయ్యడంలో నా తప్పేమీ లేదని, ఓదిన్ని

● చాలా కాలానికి కలుసుకున్న స్నేహితుడితో అతను ఇలా అన్నాడు: "ఏరా నీవు చనిపోయ్యావనుకున్నానే!"

"ఎవరు చెప్పారు?" అన్నాడా స్నేహితుడు.

"ఎవరూ చెప్పలేదు. ఇటీవల నీవు చాలా మంచివాడివని అందరూ అంటూంటే బహుశా చనిపోయి ఉండాలని నేను అనుకున్నాను!" అన్నాడు అతను.


ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం
వున్నది
LIFEBUOY
for health
LIFEBUOY SOAP
లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ
క్రిములను కడిగివేస్తుంది

నిర్వహించిన వాడ్ని నా అంతరాత్మ సమాధానం చెప్పింది. నా ఆర్థికస్థితిని విమర్శిస్తూ కొలిగ్స్‌తో ఏవో నా గురించి అనడంకూడా నా అక్కసుకు కారణం.

సమన్లువచ్చాయి. కోర్టుకి వెళ్ళాను. నా సాక్ష్యం యావత్తూ కంఠోపాఠంగా అప్పజెప్పి తృప్తిగాబోనుదిగాను. తర్వాత ముద్దాయి తనను డిఫెండ్ చేసుకుంటూ వాదించాడు. అది ఎలాగూ ఊహించిన విషయమే. కాని నన్ను ఆశ్చర్యపరచిన దల్లా ముసలిదాని ప్రవర్తన మాత్రమే. కాంతారావ్ సరైన మార్గాన్నే వస్తున్నట్టు తనే హారన్‌విని కంగారుపడి అడ్డుగా వచ్చినట్టు చెప్పింది ముసల్ది. నా కళ్ళూ చెవులూ రెండింటినీ నమ్మలేకపోయాను.

కేసు కొట్టేశారు. కాంతారావ్ ఆమెకు కావలసిన డబ్బిచ్చి ఆమెచేతనే అబద్ధం పలికించాడని నే ఊహించాను.

మనం జంతువులంచే నాగరికంగా బ్రతకగలుగుతున్న మాట నిజమే. కాని న్యాయం విషయంలో మాత్రం కాదు. ఏ జంతువుకైనా అపకారం తలపెట్టిచూడు. అది ప్రతీకారం తీర్చుకుంటుంది మానవులు మాత్రం తమ కపకారంచేసినవాళ్లు అందించిన ప్రతిఫలానికి బదులుగా తమ హృదయాన్నే అర్పించేసి. న్యాయం నోరు మెదపకుండా చేసుకుంటున్నారు. ముసలిదాని అమాయకత్వానికే నేను బాధ పడేది. ముసలిదానివంటి వాళ్లు ఎంద రున్నారో లోకంలో!

ఒకసారి కారు యాక్సిడెంటుకు గురై మరణించిన కుర్రాడి తలిదండ్రులు గుర్తొచ్చారు పోయిన కొడుకు ఎలాగూ పోయాడు. ఇక ఎడిస్తేమాత్రం వస్తాడా? అనుకుని పార్టీతో సంజాయిషీపడి సొమ్ము పుచ్చుకుని వాళ్ళని వదిలేశారు. దాంతో కుంటుబడ్డవాళ్ళ కుటుంబానికి కొంత చేయూత దొరికినమాట వాస్తవమేఅయినా బ్రతికున్న మనుషులు చనిపోయినకుర్రాడి ఆత్మ శాంతికి భంగం కలుగజేశారనే భావిస్తాను నేను.

కోర్టు ఆవరణలోని హాకర్‌వద్ద, మన వడికోసం కాబోలు, ఓ జత రెడీమేడ్ బట్టలు బేరంచేస్తోంది ముసల్ది! "రిచెడ్ ఉమన్" మనసులో తిట్టుకుంటూ ముందుకు కదిలాను.

ప్రక్కనే స్కూటర్ చప్పుడు. అదే చిరునవ్వుతో హుషారుగా పోతున్నాడు.

ఈసారి తాత్కాలికంగానైనా అతన్ని జయించానన్న తృప్తి కూడా నాకు మిగల్లేదు.

● "ఇది నీకు సంబంధించిన కాగితం కాదు అందుకని నీవు చేసిన సంతకాన్ని చెరిపేసి, అది చెరిపేసిన గుర్తుగా సంతకం చెయ్!" అన్నాడొక ఆఫీసర్ గుమాస్తాతో.

మ హా మే ధా వి

దేశములోనున్న వున్నత పదవులను భర్తీచేయటానికై నిర్దేశించబడిన బోర్డు జరిపిన పర్సనల్ యింటరవ్యూ (మౌఖిక పరీక్ష)లో వొక అభ్యర్థిని యీ విధముగా ప్రశ్నించటము జరిగినది

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — మీ క్వాలిఫికేషన్।

అభ్యర్థి — బి యె (ఆనర్స్)

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — మీ అభిమాన విషయం?

అభ్యర్థి — ఆంగ్లం అందులోనే విశేషమైన కృషి చేసాను

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — మీకు నచ్చిన "మా స్ట ర్ పీ సె స్" యేమైనా వున్నాయా?

అభ్యర్థి — ''మాస్టర్ పీ సె స్'' నచ్చుటమేమిటండీ? అన్నీ ఒకే లాగుంటాయి

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — అన్నీ ఒకే లాగుంటాయా? మాస్టర్ పీస్ అంటే అర్థం?

అభ్యర్థి — ఉపాధ్యాయుని తల వెనుకనున్న చిన్న పిలకను ఆ విధంగా అంటారు

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — అలాగా। అదే ఉపాధ్యాయురాలైతే యేమంటారు

అభ్యర్థి — ముక్కు కాకుండా పొడవాటి జడ వుంటుంది కాబట్టి ''మిస్ట్రెస్ టెయిల్" అంటారు

ఇంటర్వ్యూ బోర్డు చైర్మన్ — సంతోషం। ఇక శలవు, మీరు వెళ్ళి రావచ్చును

—పోతూరి దత్తాత్రేయ



ఆ సందులో గది అద్దెకు తీసు ఆ సందులోని వాళ్ళ గురించి,
కుని ఇంకా వారం రోజు చుట్టుప్రక్కల వాళ్ళ గురించి
లయినా కాలేదు అప్పుడే దాసు ఆరా తీయడం ప్రారంభించాడు.

అందరి సంగతులూ దాసుకి కావాలి. అందుకే నాకు దాసు అంటే అసహ్యం. దాసుకి ఇతరుల విషయాలంటే, ముఖ్యంగా స్వంత విషయాలంటే ఆసక్తి ఎక్కువ. అవి సేకరించడం ఒక హాబీ అయిపోయింది దాసుకి. వాళ్ళని గురించి వీళ్ళనీ, వీళ్ళని గురించి వాళ్ళనీ అడిగి సంతోష పడుతూంటాడు.

ఆ తెలుసుకున్న విషయాలు ఇతరులతో చెప్తేగాని తృప్తి వుండదు దాసులాంటి వాళ్ళకి. ఎప్పటికప్పుడు నాకు ఆ సందులో వాళ్ళ గురించి చెప్పసాగాడు, నాకు వినడానికి ఇష్టం లేకపోయినా.

"ప్రక్కింటి ఆవిడ చెల్లెలి భర్త చిన్నప్పుడే పోయాడట. అక్క, బావల దగ్గరే వుంటోంది."

"సందు చివర ఇంట్లో కుర్రాడు బి.ఏ నాలుగోసారి కూడా తప్పాడు."

"ఈ చివర ఇంట్లో ఆయన కల్తీ వ్యాపారం చేస్తున్నాడు.

"ప్రక్కింటావిడ కడుపుతో వున్నట్లుంది...."

రోజుకో కొత్త సంగతి కనుక్కొని చెప్తున్నాడు నాకు. ఇతరుల గురించి వినాలంటే, ముఖ్యంగా ఇలాంటి ఆడవాళ్ళ కబుర్లంటే నాకు విసుగు. అయినా వినక తప్పదు. ఎన్నిసార్లు వద్దని వారించినా చెప్పటం మానడు. అసలు చెప్పకుండా వుండలేడు.

అద్దం ముందు నుంచోని తల దువ్వుకుంటుంటే అడిగాడు. "ఎదురింటి మేడ మీద గదిలో అద్దెకుంటున్నారు ఇద్దరు - చూశావా?"

"చూడలేదు. అవసరం కలగలేదు." అన్నాను వీలయినంత విసుగును ప్రదర్శిస్తూ. లేకపోతే సంభాషణ పొడిగిస్తాడు. ఏదో విశేషం లేకపోతే అడిగి వుండడు వాళ్ళ గురించి.

నా విసుగుదల చూపి కొంచెం సేపు

ప్రొద్దస్తమానం కావు కావుమంటూ చెట్టు మార్చి చెట్టు మీదకు ఎగరడం చేతనే—దాన్ని 'కాకి' అన్నారు. పేరు పెట్టి పిలవక పోయినా కాకి బుద్ధులు చూపి 'నేను కాకిని' అని నామాన్ని సార్థకం చేసుకుంటుంది.

మాట్లాడలేదు. బూట్లు తొడుక్కుంటుం డగా అడిగాడు మళ్ళీ.

"వాళ్ళిద్దరూ ఒకే గదిలో కలిసి వుండటం ఆశ్చర్యంగా లేదూ?"

"ఏం? మనిద్దరం కలిసి వుండటం లేదూ?" అన్నాను.

"మనిద్దరి సంగతి వేరు వాళ్ళిద్దరూ ఆడా, మొగా వయస్సులో వున్నారు. నిజంగా విచిత్రంగా లేదూ?"

"ఏ మాత్రం లేదు." కరకుగా సమా ధానం చెప్పి, బూటు లేసులు బిగించి, ముడి వేసి, బయటకి నడిచాను.

సాయంత్రం కాలేజీ నుంచి తిరిగి రాగానే గదిలో కూర్చుని పేపరు చదువు తున్నాడు దాసు. నేను మొహం కడు క్కొని టేబిల్ ముందు కూర్చున్నాను, ఇంటికి వుత్తరం రాయడానికి.

"అతను సేల్సు టాక్సు ఆఫీసులో గుమాస్తాగా పని చేస్తున్నాడుట. ఆ అమ్మాయి బి. ఏ చదువుతోంది. మొదటి సంవత్సరం అనుకుంటాను." చెప్పాడు దాసు.

"ఎవరు?" అడిగాను.

"మర్చిపోయావా అప్పుడే? వాళ్ళే, ఎదురింట్లో పైన గదిలో అద్దెకుండే వాళ్ళు."

"అయితే?" అడిగాను.

"అబ్బే! ఏం లేదు. సందు చివర బి. ఏ తప్పాడన్నానే-అతను చెప్పాడు." అన్నాడు.

"ఇంటికి వుత్తరం రాస్తున్నాను." అన్నాను. ఏమనుకున్నాడో బయటకి వెళ్ళిపోయాడు వెంటనే.

మర్నాడు వుదయం "వాళ్ళిద్దరి ప్రవ ర్తనా ఏం బాగా లేదు...." అని చెప్ప బోయాడు. నాకు అర్థమయింది ఆ వాళ్ళి ద్దరూ ఎవరో!

"ఎవరు?" అడిగాను అయినా తెలియ నట్లు.

"ఎదురింటి మేడ మీద అద్దెకున్న వాళ్లు." చెప్పాడు.

"వాళ్ళిద్దరి ప్రవర్తన బాగుండకపోతే ఫర్వాలేదు. నాకు వాళ్ళ విషయంలో ఏ మాత్రం ఇంట్రెస్ట్ లేదు. దయచేసి నాకు. మాత్రం చెప్పకు వాళ్ళ గురించి ..." అన్నాను తీవ్రంగా. మొహం మాడ్చు కున్నాడు దాసు.

రెండు రోజుల దాకా వాళ్ళ విషయం నా దగ్గర ఎత్తలేదు దాసు. రెండు రోజుల తర్వాత "ఛీ-ఛీ! సిగ్గూ-ఎగ్గూ లేదు వాళ్ళిద్దరికి. సినిమాలూ, షికార్లూ. ఒకే రిక్షాలో కలిసి వెళ్తున్నారు సెకండ్ షో లకి...." అని ఆగి నా వంక చూశాడు.

కొంచెం సేపు నేనేమయినా సమా ధానం చెప్తానేమోనని ఎదురు చూశాడు. నోరు మెదపలేదు నేను.

"అయినా ఆ పెద్దవాళ్ళకి బుద్ధి వుండ



క్కర్లా! ఇద్దరూ ఒకే గదిలో వుంటూంటే ఎలా ఒప్పుకున్నారో!'' అన్నాడు కాన్సే పాగి.

నేనేమీ మాట్లాడకుండా, పుస్తకం మూసి లైటార్పి పడుకున్నాను.

'విద్ర వస్తోందా?'' అడిగాడు దాసు.

సమాధానం చెప్పలేదు నేను. కోపం వచ్చినట్లుంది.

''ఛీ-ఛీ! వట్టి బుద్ధావతారం నువ్వు. ఎందుకూ పనికి రావు, లోకంలో ఏం జరుగుతోందో కూడా తెలియదు నీకు. నీకేం పట్టదు.'' అన్నాడు.

దాసు తత్వం తెలుసు కాబట్టి నాకు బాధ అనిపించలేదు ఆ మాటలు విని.... దాసు నోరు ఎప్పుడూ వాగుతూండాలి. అతను వాగేవి నేను విని, వూకొట్టాలి.

జ్యోతి

దాసుకి ముఖ్యంగా చుట్టుప్రక్కల వున్న వాళ్ళ గురించి మాట్లాడుతూంటే తేనె తాగినట్లుంటుంది.

మర్నాడు ప్రొద్దునే లేచి స్నానం చేయగానే, ప్రక్కింటికి వెళ్ళాడు దాసు. ఆవిడకి ఎన్నో నెలో మరిచిపోయి వుంటాడు. అడగడానికి వెళ్ళివుంటాడను కున్నాను.

"వాళ్ళిద్దరూ పెద్దాపురం నుంచి లేచి పోయి వచ్చారుట. ఇక్కడ కాపరం పెట్టారు."

హోటల్‌లో భోజనం చేస్తుంటే మళ్ళీ మొదలు పెట్టాడు దాసు.

ఎప్పటిలాగే మౌనం వహించాను నేను. "మన ప్రక్కింటావిడది పెద్దా పురం దగ్గర ఏదో పల్లెటూరు. ఆవిడ చెప్పింది...." అన్నాడు.

"దయచేసి భోజనం చేసేటప్పుడయినా వాళ్ళను గురించి మాట్లాడకు. ముఖ్యంగా ఇలాంటి విషయాలు. నాకు బాగుండవు." అన్నాను.

"దేనికీ అంత విసుగు? మాట్లాడేది నేనుగా? నోరు మూసుకుని వినడానికేం? నాకేగా నోరు నొప్పి. రేపు నీ ఇంట్లో ఏం జరిగేదీ నీకే తెలియదు."

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియ లేదు.

"బాగా బరి తెగించారు." అన్నాడు.

"వాళ్లు పెద్దాపురం నుంచి లేచిపోయి వచ్చారో, చిన్నాపురం నుంచి లేచిపోయి వచ్చారో తెలుసుకుంటే నాకు జరిగేది ఏమిటి?" అన్నాను.

సాయంత్రం మళ్ళీ కొత్త సమాచారం సేకరించాడు. ఆ అమ్మాయి క్రిష్టియన్‌ట. అతను బ్రాహ్మడు. అతను క్రిష్టియన్ మతం పుచ్చుకుని పెళ్ళి చేసుకుంటాడట ఆ అమ్మాయిని. కలిసి వ్యాపారి చెప్పాడుట.


"నీకు చెప్పినా, ఆ గోడకి చెప్పినా ఒకటే." అన్నాను. నేను ఏం కామెంట్ చేయబోతే.

♦ ♦ ♦

"ఆమె యవ్వనంలో ఉన్న ఐశ్వర్యవంతురాలైన విధవ. ఆమెకు ఒక్కటే అందాలు చిందే పంచకొమ్మిదేళ్ళ కూతురు. ఆ విధవను పెళ్లాడితే మీరు చాలా సుఖపడతారు." పెళ్ళిళ్ళ పేరయ్య.

"నా మనసంతా ఆ పంథొమ్మిదేళ్ళ కూతురు మీదే వుంది." అన్నాడు కాబోయే వరుడు.

"వొద్దు. మీరా కూతుర్ని పెళ్లాడితే గయ్యాళి గచ్చపొదలున్న అత్తగార్ని కొని తెచ్చుకున్నట్లువుతుంది!" అన్నాడు పెళ్ళిళ్ళ పేరయ్య.



"లోపలికి రావచ్చా!" బయట నుంచునే అడిగాడు మర్యాదగా.

"రండి" అన్నాను బయట నుంచుని ప్రశ్నార్థకంగా చూసి. లోపలికి వచ్చారు ఇద్దరూ. ఆమె చేతిలో పసుపు రాసిన కవర్లు శుభలేఖలు అనుకున్నాను.

"మేము మీ ఇంటి ఎదురుగా వున్న సీతమ్మగారి ఇంట్లో అద్దెకు వుంటున్నాము" అన్నాడు అతను.

"గ్లాడ్ టు సీ యూ" అన్నాను మర్యాదగా. చెయ్యి చాపాడు అతను. షేక్ హాండ్ ఇస్తూ ఆమెవంక చూశాను. ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది ఆశ్చర్యం. నోరు తెరచుకుని ఇద్దరివంకా చూస్తున్నాడు.

"బహుశ మీ పెళ్ళనుకుంటాను," అన్నాను నేను చేతిలో శుభలేఖలు చూస్తూ.

"నాదికాదు. మా చెల్లాయి పెళ్ళి. రేపు వూరు వెళ్తున్నాం. ఇంకా వారం రోజులుంది పెళ్ళి. మీ తో చిన్నసహాయం చెయ్యాలి" అన్నాడు.

"చెప్పండి" అన్నాను.

"మీరేమీ అనుకోకపోతే, దయచేసి నాకు వచ్చే వుత్తరాలు ఈ అడ్రసుకు రీడైరెక్టు చేయాలి."

జేబులోంచి చిన్న కాగితంతీసి అందించాడు. కాగితంమీద అడ్రసు చదివాను. పెద్దాపురం కాదు కర్నూలు.

"తప్పకుండా చేస్తాను" అన్నాను.

"థాంక్స్, పోస్ట్‌మెన్‌తో చెప్పాను. నా వుత్తరాలు మీకే ఇవ్వమని, మీకే ఇస్తాడు. ఒక ముఖ్యమయిన వుత్తరం కోసం ఎదురుచూస్తున్నాను. అందుకనే ఈ ఏర్పాటు. మీకు ఇబ్బంది ఏమీ వుండదనుకుంటాను" అన్నాడు.

"నో ట్రబుల్" అన్నాను.

శుభలేఖ అందించాను. మా పేర్లు అడిగి, కవరుమీద పేరురాసి ఇచ్చాడు దాసుకళ్ళు శుభలేఖ మీదకి పరుగెత్తాయి. వెంటనే శుభలేఖ దాసుకి అందించి అతనితో అన్నాను.

"కూర్చోండి.నిలబడేవున్నారు" అని.

"పర్వాలేదు.థాంక్స్. ఇంక వెళ్తాము" అన్నది ఆమె.

"మీ చెల్లెలు ఏంచేస్తుంటారు?" అడిగాను నేను.

చిన్నగా నవ్వాడు అతను.

"సారీ ఇంకా పరిచయం చేయలేదు కదూ" అన్నాడు.

"ఇతను మా అన్నయ్య. నాదే పెళ్ళి" అన్నది ఆమె కొంచెం సిగ్గుగా, తల వంచుకుని.

"బి. ఏ. సెకండ్ ఇయర్ చదువుతోంది" అన్నాడు అతను.

శుభలేఖచదువుతున్న దాసుమొహంలో కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు. మొహం పాలిపోయింది. నా వంకచూసి, వెంటనే కళ్ళు తిప్పుకున్నాడు.

"కంగ్రాట్స్" అన్నాను ఆమె వంక చూస్తూ.

"థాంక్స్" అన్నది.

"పెద్దాపురం ...పెద్దాపురమా మీది?" అడిగాను.

"పెద్దాపురం!కాదు కర్నూలుఅన్నాడు.

దాసు తలవంచుకున్నాడు.

"మీరు సేల్స్‌టాక్స్ ఆఫీసులో పని చేస్తున్నారా?" అడిగాను వెంటనే.

"లేదు. యూనివర్శిటీలో రీసెర్చి చేస్తున్నాను" చెప్పాడు అతను కొంచెం ఆగి. "ఏం అలా అడిగారు?" అన్నాడు.

"ఏం అనుకోకండి. సేల్స్ టాక్స్ ఆఫీసులో పనిచేసే ఒకతను అచ్చు మీ లాగే వుంటాడు. అందుకని అడిగాను." జవాబు చెప్పాను. దాసు శుభలేఖ చదువుతున్నట్టు నటిస్తున్నాడు.

"మీరు తప్పకుండా రావాలి" అన్నది ఆమె మమ్మిద్దరినీ ఉద్దేశించి.

"అలాగే" అన్నాడు దాసు.

"మీ రేం అనుకోకుండా వుంటే ఓ ప్రశ్న అడుగుతాను." ఆమెవైపు తిరిగి అన్నాను.

"నిరభ్యంతరంగా!" అన్నది.

ఏం అడుగుతానో అన్నట్లుగా చూసాడు దాసు?

"మీరు బొట్టు పెట్టుకోలేదు. క్రిష్టియన్సా?"

సమాధానం చెప్పలేదు ఆమె.

"నేను రోజూ చెప్తూనే వుంటాను. బొట్టు పెట్టుకోదు, ఫేషన్‌ట." అన్నాడు అతను.

"సారీ! ఏం అనుకోకండి, ఊరికే

అడిగాను." అన్నాడు.

"ఫర్వాలేదు, ఇక నుంచి పెట్టుకుంటాను," అన్నది.

"విష్ యు గుడ్ లక్!" అన్నాడు దాసు.

థాంక్స్ చెప్పి వెళ్ళిపోయారు ఇద్దరూ.

దాసు బొమ్మలా నిల్చుండి పోయాడు. ఏం మాట్లాడలేదు. ఏం మాట్లాడాలో తెలియలేదనుకుంటాను.

"దాసూ!" పిల్చాను.

నా వంక చూసాడు.

"నువ్వూ, పక్కింటావిడ, బి. ఏ చదివే అతను, కలప వ్యాపారీ మీరంతా కాకులు. కట్ట కట్టుకుని వెళ్ళి గంగలో పడి చావండి!" అన్నాను కోపంగా.

మాట్లాడలేదు దాసు.

"వాళ్ళు నిజంగా పెద్దాపురం నుంచి లేచిపోయి వచ్చినా మనకెందుకు? లోకులు కాకులని వూరికే అనలేదు!" అన్నాను.

ఆశల శిఖరాలు

(గత సంచిక తరువాయి)

"వద్దు నాకిష్టం లేదు"

"అయితే సరే!"

"అంకుల్! మిమ్మల్ని బాధ పెడుతున్నానా?"

"లేదు నీ కాళ్ళమీద నువ్వు నిలబడ కలిగిన రోజున నాకు నిజంగా సంతోషంగా వుంటుంది"

ఎందుకోగాని కుసుమ కళ్ళల్లో గిఱ్ఱున నీళ్ళు తిరిగాయి.

"ఏం చెయ్యను! మిమ్మల్ని అడగకూడదనే అనుకుంటాను ఇంట్లో పస్తులు, పిల్లల ఏడుపులు, పిన్ని తిట్లు, నాన్న మూలుగులు - యివి చూస్తుంటే వెర్రెక్కుతోంది ఎంత వద్దనుకున్నా రాక తప్పటం లేదు"

"ఇదుగో! యిటువంటి మాటలు మాట్లాడావంటే నెత్తిన రెండు మొట్టుతాను. నేనేమీ అనుకోను నువ్వు నిరభ్యంతరంగా ఎప్పుడు కావాలంటే అప్పుడు నా దగ్గరకి రావచ్చు ఇలా రా బహుశా నేను మళ్ళీ వూరు వెళ్ళాల్సి వస్తుందేమో! ఇదుగో! యీ డబ్బు కూడా దగ్గర వుంచుకో!"

కుసుమ డబ్బు తీసుకుంది

"ట్యుటోరియల్ కాలేజిలో చేరటం అశ్రద్ధ చేయద్దు" హెచ్చరించాను

అలాగే అన్నట్టు తల వూపింది

వెళ్ళటానికి వెనక్కు తిరిగిన కుసుమ అప్రయత్నంగా ఆగిపోయింది

నేను కూడా తలెత్తి అటువైపు చూసాను

ఎదురుగా గుమ్మం పక్కన గోడకి ఆనుకుని తీరికగా నిలబడి యిటే చూస్తున్నాడు భాస్కరం! ఎప్పుడు వచ్చాడో మేం గుర్తించనే లేదు

కుసుమ చప్పున నా వైపు చూసింది

సీరియల్

ఆ ఆల్చాల బదంన లడిలా రెండంగల్లో ఆ గదిలో నుంచి వెళ్ళిపోయింది.

కుసుమ అలా పారిపోవటం నాకు నచ్చలేదు. చిరాకు వేసింది కూడా. దొంగ తనం చేసి పట్టుబడిన దానిలా ఏమిటా పరుగు అనుకున్నాను.

భాస్కరం గోడ దగ్గర నుంచి కదిలి విలాసంగా నడుస్తూ నా టేబిల్ దగ్గరకి వచ్చాడు.

"ఊఁ! ఎన్నాళ్ళ నుంచి జరుగుతోంది యీ నాటకం?"

నేనతని ప్రశ్నకు జవాబు చెప్పలేదు. రన్న సంగతి వాళ్ళకి తెలియదు. నేను వాడిగా సమాధానం చెప్పాను.

"భాస్కర్! దయ వుంచి అనవసర మైన ప్రసంగం చేయద్దు. నువ్వు వచ్చిన పని చూసుకో!"

భాస్కరం మండి పడ్డాడు.

"అనవసరమా! నువ్వు ఆఫీసులో యిష్టం వచ్చినట్టు వేషాలు వేస్తుంటే అదేమిటని అడగటం అనవసరమా?"

"పూర్తిగా అనవసరం! ఎందుకంటే నీకు ఈ ఆఫీసుకి సంబంధించిన ఏ విషయా ల్లోనూ [illegible]క్యం లేదన్న సంగతి గుర్తు

అతను ఎందుకు వచ్చాడో నాకు తెలుసు. నెల మొదటి వారం అది. డ్రాయర్‌లో సిద్ధంగా వుంచిన డబ్బు తీసి అతని ముందు పడేసాను.

"విన్నే అడిగేది? ఎన్నాళ్ళ నుంచి జరుగుతోంది యీ భాగవతం?"

భాగవతమా! ఈ మాట వినగానే నా మనసు చర్రుమంది.

భాస్కర్‌లాటి కుబుద్ధులకి ప్రతి విష యమూ వంకరగానే కన్పిస్తుంది. ఈ ప్రపంచంలో, నిస్వార్ధంగా, నిష్కా మంగా కొంతమంది కొన్ని పనులు చేస్తా చేసుకో!"

"నీ కళ్ళు నెత్తికెక్కినాయి!"

"మాటలు మీరవద్దని ముందే చెబు తున్నాను."

"ఏం చేస్తావు? కొడ్తావా?"

"అధిక ప్రసంగం వద్దు."

"సరే! అడగవలసిన వాళ్ళ చేతనే అడిగిస్తాను. అయినా విన్ను అనాల్సిన పని లేదులే! పిన్ని నీకు అతి చనువి యిచ్చి నెత్తిన ఎక్కించుకుంది!"

"అడగవలసిన వాళ్ళు అడిగితే తప్ప కుండా సమాధానం చెబుతాను! ఇందులో

నేను చేస్తున్న దొంగతనం ఏమీ లేదు."

"దొంగతనమా? అయ్యో! తమలాంటి పెద్దవారు దొంగతనం చేస్తారా? హై క్లాసుగా దోచేస్తారు గాని!"

"భాస్కర్!"

"సిగ్గు లేకపోతే సరి! దొరబాబులా పిల్లలని ఆఫీసుకే రప్పిస్తున్నావు. బాహాటంగానే డబ్బు యిస్తున్నావు."

"భాస్కర్!" నేను కుర్చీలో నుంచి లేచాను.

"మొత్తానికి సుడిగల వాడివి! చల్లగా చేరి అత్తయ్య కళ్ళలో కారం కొట్టావు! పత్రిక మీద సర్వాధికారాలు దక్కించుకున్నావు! సత్యని చల్లగా వూళ్ళూ, షికార్లూ తిప్పుతూ మచ్చిక చేసుకుని లోబరుచుకున్నావు. ఇది కాక.. "

"భాస్కర్! గో! ప్లీజ్ గో యవే!" పళ్ళ బిగువున అర్థించాను.

"ఏం? సత్యా. నువ్వూ కలిసి కేరింతలు కొడుతూ వూళ్ల తిరుగుతున్న మాట అబద్ధమా?"

"భాస్కర్! గెటవుట్!"

"ఏమిటి! నన్ను గెంటే వరకూ వచ్చావన్న మాట! నీ రోజులు మూడినాయి! నీ అంతు తేల్చుకోపోతే చూడు."

"ఐ సే.... గెటవుట్!" ఆఫీసు దద్దరిల్లేలా అరిచాను.

నా అరుపులు విని కాటోలు ఎక్కడో పని చూసుకుంటున్న సూర్యం పరుగెత్తుకు వచ్చాడు.

భాస్కర్ నా వైపు నిప్పులు కక్కుతున్నట్టు చూసి వెళ్ళిపోయాడు.

"ఏమిటి సార్? ఏమైంది?" సూర్యం ఆదుర్దాగా అడిగాడు.

నేను నీరసంగా నుదుట చేయి ఆనించుకుని కుర్చీలో కూలబడ్డాను. ఈ మధ్య నాకు తరచుగా-త్వరగా ఆవేశం వస్తోంది. యిది నా స్వభావానికే విరుద్ధం. ఎందుకిలా అవుతోంది?"

"ఏమైంది సార్!" సూర్యం భయంగా అడిగాడు.

"ఏం లేదు. గ్లాసుతో కాసిని మంచి నీళ్ళు యివ్వు." అన్నాను.

ఆఫీసుల్లో పనిచేసే అమ్మాయిలకు అనుభవం మీద ఒకామె ఇచ్చిన సలహా ఇది: "ఎప్పుడూ మినీ స్కర్ట్సు వేసుకో. మోకాళ్ళ పై భాగం బాగా కనిపిస్తూ ఉండాలి, అప్పుడు నీవు చేసే పని మీద ఎవరికీ దృష్టి ఉండదు. అందరూ నీ కాళ్ళనే పరిశీలిస్తూ ఉంటారు. పని విషయమైన తొందర లేకుండా ప్రశాంతంగా ఉండొచ్చు.

శో.ర.



''ఊహూ. షికార్లూ తిప్పి సత్యాని వల్లగా లోబరుచుకున్నావు।''

భాస్కర్ కంఠం ప్రతిధ్వనించింది. నా చేతులు కంపించ సాగినాయి। అదృష్ట వంతుడు। త్వరగా వెళ్ళిపోయాడు।....

ఇంకొక్క నిముషం వుంటే దవడలు పగిలి వుండేవి।

• • •

ఆ పాయంత్రం ఎన్నిపనులు ఉన్నా సరే అర్జెంటుగా వచ్చి తనతో మాట్లాడి వెళ్లవలసిందిగా కోరుతూ సుభద్రమ్మ గారు చీటీ వ్రాసి పంపించారు. అదిచూడగానే నేను ఆవిడకి ఫోన్ చేసి ఏమిటి అని అడిగాను.

'ఫోన్‌లో మాట్లాడాల్సింది కాదు. నువ్వు యింటికి రా.'' అని ఆవిడ పెట్టేశారు. ఆ కంఠం అధికారంతో కరకుగా వుండటం తను గమనించకపోలేదు.

జరిగిన కథ

అసలు ఎక్కడా ఉద్యోగం రాకపోవడం, వచ్చినా నిలువకపోవడం నాకు పరిపాటి అయింది. ఓ యింటర్వ్యూలో గోపాలంతో పరిచయం ఏర్పడింది అతనికి సుస్తిచేయటంతో అతని డ్యూటీ నేను చేపట్టటం విధి నిర్వహణంలో దొంగగా ఊహించబడ్డాను.

బాబాయి ఉత్తరానికి సమాధానంగా వివాహం చేసుకోననని, అతని అప్పు తీర్చలేనని వ్రాశాను, గోపాలంవలన సినిమాహాలులో గేటు కీపరుగా చేరి తలవని తలంపుగా పాత స్నేహితురాలు శాంతిని చూశాను. ఒక్క సారి గతమంతా గుర్తుకు వచ్చింది.

తర్వాత జ్వాలముఖిలో ఉద్యోగం దొరికింది, శాంతి వాళ్ళ ఫ్యాక్టరీలో మేనేజరుగా చేరమంది. నేను చేరకుండా ఆ ఖాళీ గోపాలానికి ఇప్పించాను. పత్రిక అభివృద్ధికోసం పాటుపడసాగాను. పరిస్థితుల ప్రాబల్యంవలన పత్రికలో భాగస్వామి అయ్యాను.


కుసుమను ఆత్మహత్యా ప్రయత్నంనుండి రక్షించి లైబ్రరీ గుమాస్తాగా చేర్పించాను. సుభద్రమ్మగారు తను చనిపోయిన కొడుకు పోలికలు నీలో ఉన్నాయి అన్నారు. నా కృషికి ఫలితంగా పత్రిక అభివృద్ధి చెందుతోంది ఈ మధ్య.

గోపాలం ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఇంతలో పిడుగులా "సుదర్శనంగారు మరణించారు" అన్న వార్త నా మనసును కలచివేసింది. పత్రిక సర్వాధికారాలు నా చేతికి వచ్చాయి.

సత్యను పెళ్ళికి ఒప్పించమని సుభద్రమ్మగారు నన్ను కోరారు' కాని నా ప్రయత్నమేమి ఫలించలేదు. మా ఆఫీసు మరొక చోటుకు మార్చి 'పార్టీ' ఇచ్చాను. గోపాలం నాతో ముభావంగా ఉండటానికి కారణం శాంతి అని తెలిసి అతన్ని హెచ్చరించాను. భిల్లుజాతులవారి గురించి పత్రికలో వ్రాయుటకు ఊరు వెళ్ళవలసి వచ్చింది అనుకోని విధంగా సత్యతో కలిసి వెళ్ళాను. అక్కడ దగ్గరలో కోటఉందని తెలిసి కోటకి వెళ్ళాము.

వర్షం కురవటంతో దారితప్పాము. సత్యను ముట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నాలో తెలియని మార్పువచ్చింది. ఆమె యిష్టాయిష్టాల్ని ప్రశ్నించలేదు. ఇంటికి వచ్చినతర్వాత నెలరోజులు కనుపించలేదు. సత్యను చూడకుండా వుండటం అసాధ్యంగా వుంది. కుసుమ అప్పుడప్పుడూ తప్పుకు వస్తూంది.

——ఇక చదవండి.



Shilpi-HPMA-31A/71 Tel.

సాయంత్రం ఎంత త్వరగా వెళ్లాలని ప్రయత్నించినా వీలుకాలేదు. అర్జెంట్ పని పూర్తిచేసి, మిగతాది పక్కన పెట్టి రాత్రి 8 గం. అవుతుండగా సుభద్రమ్మ గారి యింటికి వెళ్ళాను. నేను వూహించి నటు భాస్కర్ అక్కడ లేడు. కానీ ఊహించనట్టు సత్య కూర్చునిఉంది. సత్యని చూడగానే నేను గతుక్కు మన్నాను. ఆ రోజు రాత్రి తర్వాత నేను-సత్య మళ్ళీ యింతవరకూ ముఖా ముఖి కలుసుకోలేదు. ఒకటి రెండుసార్లు సుభద్రమ్మగారింట్లో నా కెదురైన సత్య నన్ను చూడగానే ముఖంతిప్పుకొని లోప లకు వెళ్ళిపోయింది. ఇది నాకు అవ మానంగానే అనిపించింది.

ఎంత పనుల వత్తిడిలో వున్నా. ఒక్కనిముషం తీరిక దొరికితేచాలు. సత్య జ్ఞాపకం తీయటిబాధగా నన్ను వేధించేది. నేను ఆలా ప్రవర్తించడం సత్యకి ఇష్టం లేకపోతే యింకెప్పుడు అలాటి తొందర పాటు జరగకుండా జాగ్రత్త పడటానికి నేను సిద్ధంగా వున్నాను. కానీ సత్య నా ముఖం చూడటంకూడా యిష్టం లేనట్టు ప్రవర్తించటం నాకు కష్టంగానే వుంది. సత్య నా గురించి ఏమను కుంటూం దీ: ఆడపిల్లని చూడగానే వికారచేష్టలు ప్రవ ర్తించే రోడ్డు సైడ్ రోమియో అనుకుం టోందా? నాకు బుద్ధితెలిసిన తర్వాత ఏ ఆడపిల్లపట్లా కలగని ఒక అపురూప మైన భావం సత్య అంటే నా మనసులో కలిగిందని ఆమెకి ఎలా తెలియచేయటం? ఒకటి రెండుసార్లు యీ విషయం స్పష్టంగా చెప్పేసి దూరంగా వుందామని అనిపించింది. సత్యని నేను వంటరిగా కలుసుకోవాలంటే నాకు అసాధ్యమైన పనేమీకాదు. కానీ అలా చేసేందుకు నా అహం అడ్డువస్తోంది. సత్యపట్ల నేను ప్రవర్తించిన విధం నాకు దోషంగా అని పించటం లేదు. అది క్షణికోద్రేకం కాదని నాకు తెలుసు। సత్య నన్ను సరిగ్గా అర్థం చేసుకోలేనప్పుడు ఆమె వెనకపడి నా మనసు వివరించడం అనేది నాకు సభ్యతగా అనిపించలేదు.

అందుకే సుభద్రమ్మగారి యింట్లో- యీ రోజు అడుగుపెట్టగానే ఆ అమ్మా యిని చూస్తున్నందుకు నాకు ఆనందంగా

- "మీ ఇద్దరి మధ్యా ఏం నడిచిందో వివరంగా న్యాయస్థానానికి నివేదించు।" అన్నాడు న్యాయాధిపతి భర్తతో.

  "ఎనిమిది సీసాలు, రెండు సాసర్లు, ఒక బుట్ట టొమాటోలు, ఆరు కోడిగుడ్లు రెండు గరిటెలు, ఒక పెనం, ఓక చీపురుకట్ట. ఒక అట్లకాడ।" అన్నాడు భర్త.



అనిపించినా, నా అంతట నేను పలక రించలేకపోయాను. సత్యకూడా నా వైపు చూడలేదు. మర్యాదకైనా విష్ చేయలేదు. అపరిచితుడిని చూసినట్లు పుస్తకం తిర గేస్తూ కూర్చుంది.

సుభద్రమ్మగారు అనవసరమైన తాత్సారం చేయకుండా, వెంటనే అడగ దల్చుకున్నది బైట పెట్టేశారు.

"రవీ; ఏమిటిది? కుసుమకి నువ్వు నెలనెలా డబ్బు యిస్తున్నావుటా?"

"అవును."

ఆవిడ నేను వెంటనే ఒప్పుకోవ డంతో ఆశాభంగంపొందినట్టుగాచూసారు.

"వుద్యోగం చూపించావంటే అర్థం ఉంది. కానీ డబ్బు యివ్వడం అంటే-"

"కుసుమ చిన్నపిల్ల. తండ్రికి ఒంట్లో బాగాలేదు. ఆ కుటుంబ భారంఅంతా ఆ అమ్మాయిమీద వుంది. కుసుమకి సాయం

చేయాల్సినబాధ్యత నాకుందనుకున్నాను.''

''కుసుమకి బంధువులు, తెలిసినవాళ్లు అంతమంది వుండగా-''

''అది నా స్వవిషయం! మీకు సంబంధించినంతవరకూ నేను పత్రిక డబ్బేమీ దుర్వినియోగం చేయటంలేదు. కుసుమకి యిచ్చేడబ్బు నా జీతంలోది.''

''రవీ! ఎంత చిత్రంగా మాట్లాడుతున్నావు! నువ్వు ఏ డబ్బు యిస్తున్నావని నేను అడగడం లేదు. ఎందుకు ఇస్తున్నావని మాత్రం అడుగుతున్నాను''

''ఎందుకు అనేది అర్థంలేని ప్రశ్న. నా జీతం నా యిష్టంవచ్చినట్టు ఖర్చుపెట్టుకునే అధికారం నా కుంది. ఒక్క మాట అడుగుతాను. మీరు సూటిగా జవాబు చెప్పండి. మీకు నా వ్యక్తిత్వం మీద నమ్మకం వుందా లేదా?''

''సంపూర్ణంగా వుంది. వుంది కాబట్టే ఆ రోజు నువ్వు అడగగానే ధైర్యంగా సత్యని నీ వెంట పంపగలిగాను.''

నేను అప్రయత్నంగా చప్పున సత్య వైపు చూచాను! సత్య పుస్తకం టీపాయి మీద గిరాటుకొట్టినట్టు పడేసి హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చిన దానిలా అక్కడ నుంచి లేచి వెళ్ళిపోయింది. సత్య పడేసిన ఆ పుస్తకం టీపాయి మీద గాకుండా, నా ముఖాన విసిరిగొట్టి వెళ్ళినట్టుగా ఫీలయాను నేను. సుభద్రమ్మగారు విస్మారంగా అన్నారు.

''రవీ! కష్టంలోవున్న వాళ్ళని ఆదుకోవటం తప్పని నేను అనటంలేదు. కానీ ఆ ఆదుకోవటం అనేది మనమీద మనం మసి పూసుకోవటం కాకూడదు. మంచి మనసుతో నువ్వు నిష్కల్మషంగా వున్నావనుకుంటే చాలదు. అది ఎదుట వాళ్ళదృష్టిలో ఎలా ఉంటుందో ఆలోచించాలి.

''చూసేవాళ్ళ దృష్టిలో వంకరగా వుంటే నేనేం చేస్తాను! పొరుగువాడికి సాయపడు అన్న దృష్టిలోనే నేను కుసుమకి సాయం చేస్తున్నాను. అది మీ అందరిదృష్టికి వికృతంగా తోస్తే నేనేం చేయలేను. మీకు భయపడి కుసుమకి రహస్యంగా సహాయం చేయాల్సిన ఖర్మ నాకు లేదు.

''రవీ! ఎంత పరాయిగా మాట్లాడుతున్నావ్? మనిద్దరిమధ్యావున్న అనుబంధమిక ఇంతేనన్న మాట? నీ విషయంలో ఏదయినా పొరపాటుగా కన్పిస్తుంటే వేలెత్తి చూపే అధికారం పెద్దదాన్నిగా నాకు లేదన్న మాటేనా? యిదేనా నువ్వు నాకు చెప్పేది?''

''మిమ్మల్ని నేను తల్లి కంటే ఎక్కువగా చూసుకుంటున్నానని మీకు తెలుసు.''

''నాకు తెలుసు! అందుకే వుదయం భాస్కరం, శాంతి వచ్చి ఈ విషయంలో గొడవచేసి నన్ను దులపరించినట్టు మాట్లాడేస్తుంటే నేను సహించలేకపోయాను.''

"శాంతి!" ఆశ్చర్యంగా చూసాను.

"శాంతి యిప్పుడు మన భాగస్వామి అన్న సంగతి నీకు తెలుసు. 'నువ్వు కుసుమకి డబ్బు యిచ్చే విషయం భాస్కర్ చేస్తున్న అభూతకల్పన అనుకున్నాను. సూర్యాన్ని పిలిచి అడిగితే నిజమేనన్నాడు. వాడు కూడా బీరబడ్డాడేమోననుకున్నాను. నువ్వు యిస్తున్నానని ఒప్పుకున్నావు. ఇది నాకు ముందే తెలిసి వుంటే ఎంత బాగుండేది! ఇప్పుడు విషయం చాలా మారిపోయే స్థితి వచ్చింది."

"అంటే!" అనుమానంగా చూసాను.

"శాంతి యీ డబ్బు లెక్కలు చూసేటందుకు వేరే మనిషి పెట్టుకుందిట? నీకేమైనా అభ్యంతరమా!"

"నాకేం అభ్యంతరం లేదు. పైపెచ్చు శ్రమ తగ్గినందుకు సంతోషిస్తాను కూడా!"

"అయితే రేపు భాస్కరం అతన్ని తీసుకు వస్తాడు."


"ఆల్ రైట్, అలాగే!"

"రవీ! నిన్ను బాధ పెట్టటం అనేది నా వుద్దేశ్యం కాదు."

"నేను బాధ పడ్తున్నానని ఎవరు అన్నారు?"

"తల్లి మనను ఆ మాత్రం గ్రహించలేదా?"

నేను చప్పున మొహం తిప్పుకున్నాను. నేను బాధ పడుతున్న మాట నిజమే!....



కానీ పత్రిక భారం నిర్వహించటానికి మరో వ్యక్తి వస్తున్నందుకు కాదు సత్య ప్రవర్తన నాకు భరించలేనంత బాధగా, ఆగ్రహం తెప్పించేట్లుగా వుంది. ఈ విషయం ఆవిడకి నేనెలా చెప్పను!

* * *

మర్నాడు—నేను ఆఫీసులో కూర్చుని పని చూసుకుంటుండగా భాస్కరం వచ్చాడు.

"హలో!" అంటూ నిన్న ఏమీ జరగనట్టే పలకరించాడు

నేను విష్ చేసాను.

"కొత్త ఎకౌంటెంట్ వచ్చాడు."

"ఏదీ?"

భాస్కరం అతన్ని బైట నిలబెట్టి వచ్చారు కాటోలు. కలవటానికి గుమ్మం దగ్గరకి వెళ్ళాడు.

నేను ముఖ్యమైన కాగితం మీద సంతకాలు పెడుతున్నాను. ఏ కాగితాలైనా సంతకం పెట్టాల్సి వస్తే అవి ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చదవటం నాకు అలవాటు. ఇప్పుడు కూడా ఆ అలవాటు ప్రకారం ఆ కాగితాలని తదేకంగా పరిశీలిస్తున్నాను.

భాస్కరం-అతను లోపలికి వచ్చారు. కాగితాలు చదవటం పూర్తి చేసేస్తున్న నేను తలెత్తకుండానే వారిని కూర్చోమని చేత్తో సౌంజ్ఞ చేసాను.

వాళ్ళు కూర్చోలేదు.

నేను సంతకం పెట్టడం పూర్తయింది.

"ఈయనే మన కొత్త ఎకౌంటెంట్." భాస్కరం పరిచయం చేసాడు.

"గ్లాడ్ టు మిట్...." తలెత్తి అనబోయిన నేను మాట మధ్యలో ఆగిపోయాను. నా ఎదురుగా నిలబడి వున్న వ్యక్తి ఎవరో కాదు—గోపాలం! నాకు ఒక్కసారి చెప్పలేనంత ఆశ్చర్యంతో పాటు సంతోషం కూడా కలిగింది.... ఇక్కడకి రాబోయే వ్యక్తి గోపాలం అయివుంటాడని నేను కలలో కూడా అనుకోలేదు. ఒక్కంగలో వెళ్ళి అతన్ని గాఢంగా కౌగలించుకోవాలని అనిపించిం. కానీ ఎలాగో తమాయించుకున్నాను. చివరికి నవ్వుతూ చిలిపిగా అన్నాను.

"డియర్ మిష్టర్ ఎకౌంటెంట్! వెరీ వెరీ గ్లాడ్ టు మీట్ యూ! ఈ రూపేణా అయినా నువ్వు నాకు దగ్గర అవుతున్నావు." అంటూ చేయి జాచాను. గోపాలం కూడా నవ్వాడు. కానీ అతని నవ్వులో జీవం లేదు. అతను నా చెయి అందుకోలేదు. స్నేహపూరితంగా, ఆనందంగా ముందుకు వెళ్ళిన నా చెయ్యి గోపాలం అందుకోక పోవటంతో మెల్లగా క్రిందకు వాలిపోయింది...

—(సశేషం)

● "దేవుడు ముందుగా పురుషుణ్ణి సృష్టించాడు. తరువాత స్త్రీని సృష్టించాడు. పురుషుణ్ణి సృష్టించిన అనుభవంతో స్త్రీని పరిపూర్ణతతో సృష్టించాడు తెలుసా?" అన్నది భార్య

"కాదు-" అన్నాడు భర్త. "దేవుడికి సలహాలేమీ అవసరం లేదు కనుక ముందుగా స్త్రీని సృష్టించలేదు!"

రిటైర్డ్ సిషన్స్ జడ్జి శ్రీ బండ సీతారామమోహనరావు పరిశీలించిన కేసు.



కథారూపం: వ్యాస్‌చంద్

క్రేనడియన్ యింజన్ తగిలించి వున్న మెయిలు రైలు పట్టాలను అదరగొడుతూ, రైలు పట్టాలు ప్రక్కనే నడుస్తున్న వెంకమ్మను దాటి పోయింది. దాని అరుపుకు ఆమె చెవులు గింగుర్లెత్తాయి. ఆవేగానికి రేగిన గాలి దుమారం ఆమెను ఆపాదమస్తకం ఆవరించింది. ఎడమ చేతిలో అన్నం మూట వున్నందువల్ల, కుడిచేత్తో కళ్లుమూసుకుంది. కానీ దాని విసురుకు తట్టుకోలేక పోయి, ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది.

రైలు వెళ్లి పోయిన మరునిముషానికి గాని యిటు తిరిగి చూడలేక పోయింది వెంకమ్మ. అప్పటికే అది దూరంగా కనుపిస్తున్న స్టేషన్‌లోకి ప్రవేశిస్తూంది—అదే వేగంలో.

"అబ్బ! నిముషంతో ఎంత దూరం ఎల్లిందీ!!" మనసులోనే ఆశ్చర్యపోయింది.

ఆశ్చర్యంలో బాటు స్టేషనులో లీలగా కనుపిస్తున్న దృశ్యానికి తన ఆలోచనలు మరో వైపుకు మళ్లాయి. అవి జీవిత వమస్యను తలెత్తే బాధతోకూడు కొన్న ఆలోచనలు!

"ఎంతో.... ఈ రైలు లాంటి కొన్ని రైళ్లు యింత తొందరగా ఎక్కడికి పోతాయో యిక్కడ ఆగకుండా. అగకుండా పోయ్యే రైళ్లు కూడా యిక్కడ ఆగితే ఎంత బాగుండును ... మావకు ఎంతో కూలీ దొరుకుతూంది. లింగు లింగుమంటు వచ్చే పాసింజరు రైళ్లు, ఎప్పుడో ఒకటీ అరా వస్తాయి. వాటి సంపాదనే కూడు జరిగిపోతుంది. ఇవి కూడా ఆగితే గుడ్డకు కూడా లోటుండదు . . ."

ఆనాలో చితంగా ఆలోచిస్తున్న వెంకమ్మ తృప్తిచెందుతూ దృష్టినంతా స్టేషన్ వైపు ... నిచ్చింది. పోర్టరుసూరన్న అందించిన లైన్ క్లియర్ అందుకుంటూ మాయమైంది మెయిలు. మెయిలు బదులుగా క్రింద పడేసిన దాన్ని అందుకొని స్టేషను మాస్టరు రూములోకి నడిచాడు సూరన్న. అప్రక్కనే బిక్కు బిక్కుమంటు వెళ్లిపోతున్న మెయిల్ ను చూస్తూ విలుచున్న వెంకమ్మ భర్త, రైల్వేకూలి ముత్యాలు, అలవాటు ప్రకారం వెంకమ్మ వస్తున్న వైపుకు చూశాడు. ఆమె రాకను గమనించటంతో చెట్టు క్రిందకు వచ్చాడు. ఉస్సురుమంటూ చతికిల బడ్డాడు.

మెయిలు వెళ్లిపోవటం, తన కళ్ళనిండా, ఒంటి నిండా దుమ్ము కొట్టుకు పోవటం. దాని అరుపుకు చెవులు గింగుర్లెత్తటం, సూరన్న లైన్ క్లియర్ అందించటం.పడిసేదాన్ని అందుకోవటం, వెళ్లిపోతున్న మెయిల్ ను ముత్యాలు నిరుత్సాహంగా చూడటం ఆ వెంటనే తను వస్తున్న వైపు చూడటం. చెట్టుక్రింద చతికిల బడటం అక్కడనుంచి తను మరింత వడిగా నడవటం—ఇదంతా వెంకమ్మ—ముత్యాలు జీవితంలో దిన చర్యలా జరిగిపోతుంది.


ముత్యాలు చెట్టుక్రింద చతికిల బడగానే మరింత వడివడిగా అడుగులువేసింది వెంకమ్మ.

ముత్యాలుతో బాటు తానూ చెట్టుక్రింద చతికిలబడింది. అన్నంమూట విప్పి మావ ముందు వుంచింది. వెంటనే ఏదో జ్ఞాపకం వచ్చినట్టు స్టేషన్ మాస్టరు గదివైపుకు నడిచింది.

"ఇంకా నువ్వు రాలేదేందా అని చూస్తున్న ..మెయిలుతోటి నువ్వు రావల్సిందేగా...." అంటూ మంచినీళ్ళ చెంబు అందించాడు సూరన్న—ఆమె వ్రేళ్లను తాకుతూ.

ముత్యాలను పెళ్ళి చేసుకున్నప్పటి నుండి సూరన్న మంచినీళ్ళు అందిస్తూ, తనవ్రేళ్ళు రోజూ స్పర్శించటం కూడా ఆమె దినచర్యలో అదోచర్య. ఆచర్యతో బాటు అమాయకంగా మందహాసం చేయటంకూడా మరో చర్య.

మంచినీళ్ల చెంబుతో ముత్యాలుదగ్గరకు వచ్చింది. అప్పటికే అతను మూటలో



వున్న పచ్చడి అన్నం ఆవురావురంటూ తింటూ వున్నాడు. వెక్కిళ్ళు రాబోతున్నాయి. చెంబు అందించింది. గట గటా త్రాగాడు నీళ్ళు.

మూటలో కట్టితెచ్చిన అన్నం మెతుకు మిగల్చకుండా భర్తీ చేశాడు ముత్యాలు.

అంతవరకు ఆనాలోచితంగా వున్న వెంకమ్మ అతనిభోజనం ముగిసిందన్న విషయం స్ఫురించగానే, ఏదో తెలియని భయం ఆమెలో నిలువెల్లా తొంగి చూసింది.

ప్రక్కకు తిరిగి ఎంగిలిచేతిని కడుక్కున్నాడు ముత్యాలు. మాసిపోయికంపు కొడుతూ తన భుజాన వ్రేలాడుతున్న తుండుతో చేతులు, మూతి తుడుచుకున్నాడు. ఏదో జ్ఞప్తికి వచ్చినవాడిలా జేబులు వెతుకుతూ. చివరకు చెవిదగ్గర మంచి సగంకాల్చి ఆర్పిన బీడీముక్కను తీసి, అంటించాడు. గట్టిగా దమ్ములాగి వెంకమ్మ ముఖంమీద పొగ వదులుతూ, చిరుదరహాసం చేశాడు. ఆమె ఏదో నిర్ధారణ చేసుకున్నట్లు సమాధానం లేనివానిలా వుండిపోయింది. ముత్యాలు చిరుదరహాసం నిముషంలో క్రమంగా మారిపోయి, అతని ముఖం భీకరంగా తయారైంది.

అయినా తను మారకూడదనుకుంది. కానీ, రాబోయే ప్రమాదం—తనచెంపలు ఛెళ్ళుమవటం—ఒక్క సారిగా స్ఫురించింది. అలా యిప్పటికి రెండు మూడు పర్యాయాలు జరిగాయి. ఆ స్టేషనులో పలచగా వున్న జనం తనవైపే ఆశ్చర్యంగా చూశారు. సిగ్గుతో కుదించుకుపోయిందప్పుడు. ఆ తర్వాత యధారీతిగా అతనికోర్కె తీర్చింది. ఈ రోజు సనేమిరా ఎదురు తిరగా లనుకుంది. గతం జ్ఞప్తికివచ్చి యధావిధిగా తయారైంది.

మారు మాటాడకుండా పమిట క్రింద దాచిన నాటుసారా బుడ్డీని అందించింది. అంతవరకు ముత్యాలుముఖంమీద తాండవమాడుతూన్న భయంకరం మటుమాయమైంది. సన్నగా నవ్వుతూ అందుకున్నాడు. మూతతీసి గటగట త్రాగేశాడు.

"ఇలాగే రోజూ తెస్తే నువ్వంత మంచి నాకీ లోకంలో ఎవరుంటారే?" మాటలకు మొదలయ్యాడు కాళీ సీసా అందిస్తూ.

వెంకమ్మ సమాధానం యివ్వలేదు. అన్నంతెచ్చిన మూటను, సీసాను తీసుకోని లేవబోయింది.

"ఏహే! కూకో....మంచి పట్టుమీదున్నపుడు లేచిపోతావు." తన బలమైన హస్తాన్ని ఆమె భుజంమీద వేశాడు. కుక్కిన పేనులా వుండిపోయింది వెంకమ్మ. కానీ కొంచం దూరంగా జరిగింది అతనికి అనుమానం రాకుండా

క్షణక్షణానికి అతనికళ్ళు ఎర్రబడుతున్నాయి. అకారణంగా పేలుతున్నాడు.

"ఏంటికోయ్ సుక్కెక్కిచ్చావేంటి?" సూరన్న వెంకమ్మవైపు క్రీగంటచూస్తూ అన్నాడు

"ఏహె పో....నా పెళ్లాం నేనూ ఆడుకొంటే మాత్రం నీకెందుకు పో.... రా...." బాగా తూలుతున్నాడు ముత్యాలు. కొంచం బిగ్గరగానే అరిచాడు.

"జీవితాంతం దాని గతంతే లే...." అంటూనే వెళ్ళిపోయాడు.

"నీ గతి చెప్పు....పెళ్ళాం ...చేతిలో ....దెబ్బలుతినే నా యా....లా...."


బాధతో కుమిలిపోతూ, అదమరచి సూరన్న వెళ్ళినవైపే చూస్తున్న వెంకమ్మ చెంప ఛెళ్లుమంది. బిత్తరపోతూ చూసింది. ముఖం బురబుర పొంగినట్లయింది.

"ఏందోసేయ్.... వాడినే .... చూస్తున్నావ్...." గద్దించాడు.

గమనిక

పజిల్ క్లూ పంపేవారు "జ్యోతి" లోని కూపనునే వాడాలి. కాగితం పై వ్రాసి పంపిన "క్లూ" అంగీకరించబడదు.

—మేనేజర్



నీళ్లనిండిన కళ్ళతో కిమ్మనకుండా తలదించుకుంది

"అలా చూకో ఏ నా యాలు ఏమంటా దొపేయ్ "అంటూనే మురికి తుండుసు తలక్రింద పెట్టుకుంటూ నేల మీద వాలపోయాడు.

వెంకమ్మ ఆలోచనఇలేని మనస్సుతో కన్నీరు కార్చుతూ మోకాళ్ళమీద తల ఆన్చింది.

* * *

కుండలోవి నీళ్ళను చేతిలో కాళ్ళమీద పోసుకు తడుపుకొని, గుడిసెలోకి అడుగు పెడుతూ, 'ఒసేయ్ లచ్చి కూడెట్టవ తొరగా ఎల్లాలి' అన్నాడు సూరన్న.

అప్పటికే కంచం ముందేసుకొని అనాలోచితంగా సంకటిముద్దలు మింగుతున్న లచ్చి, నిశ్చలంగా సూరన్నవైపు చూపింది. సూరన్న గమనించలేదు ఆమెకు ఎదురుగా చతికిలపడ్డాడు.

"తొరగా కానియ్యి " అంటూనే లచ్చి ముఖంలోకి చూశాడు

అమెలో మార్పులేదు

"ఆదేందే అలా సూత్తావ్ కూ దెట్టవే తొరగా ఎల్లాలి "తను వెళ్ళవలసినపని జ్ఞప్తి వచ్చి ఆత్రంగా అడిగాడు

''ఎల్లకపోతే రానకారేలు మునిగి పోతాయా!'' లచ్చిగొంతు పెద్దది. విర చుకు పడింది.

సూరన్న రానున్న పరిస్థితి గ్రహిం చాడు.

''అబ్బ! ఎందుకే అనవసరంగా ఇరు సుకు పడతావ్. ఎక్స్‌ప్రెస్ వస్తదే.... తొరగా ఎల్లాలి....'' బ్రతిమిలాడుతున్న ట్లుగా అడిగాడు.

''ఏ యాటలన్నీ ఎవరిదగ్గర ఆడాలో అడు. నాకు నేర్పొద్దులే....ఎక్స్‌ప్రేసంట ....మువ్వు ఎక్సపేసులాగ కూడుతిని ఎల్లా లిగా....'' ఈర్ష్య స్పష్టంగా ఆమెకళ్ళల్లో మాటలో కదిలింది.

''ఏందే....నీ యవ్వారం .... వచ్చిన కాడమంచి సూత్తుండా...కూడెయ్యవే...'' ఓర్పు నశించింది సూరన్నలో.

''ఏ కొక్కుడికేనా .... ఆ ఎంకికి కూడానా....'' గిన్నెలో సంకటిని కొపంతో బలంగా పిసికేస్తూ అంది.

ఎదురుపాటుతో లచ్చి ముఖంలోకి చూశాడు.

''నీ యవ్వారమంతా తెలుత్తూనే ఉంది తే రోజూ. అది కూడుమూట సాకెట్టుకు రావటం ...పేమికు లిద్దరూ ఆ వంతెన గట్టుదగ్గర కులకటం....''

లచ్చిమాటలు పూర్తికాక ముందే లేచి వెళ్ళి కాలితో ఎగిరి తన్నాడు. ఆ తాకిడికి దూరంగా వెళ్ళిపడింది.

''నచ్చినోడా...'' అంటూ శోకాలు ప్రారంభించింది.

''దాని పేరెత్తావంటే మళ్ళీ తంతా.... నిన్ను కూనీ చేసేస్తా జాగర్త....'' అరి చాడు సూరన్న.

లచ్చి ఉక్రోషం పట్టలేక పోయింది. ''దాన్ని మరిగి నన్ను కూనీసేత్తావా.... సెయ్ .... నచ్చినోడా ....'' అంటూనే గిన్నెలోని సంకటి ముద్దన్ని సూరన్న ముఖానికి, బట్టలకి అతుక్కుపోయేలా విసి రేసిం దతని మీదకు.

సూరన్నకు కోపం కట్టలు త్రెంచు కుంది. రాక్షసుడిలా ఆమెను చితక బాదాడు. ''నీకులమే అంతేనోసేయ్....'' అంటూ తువ్వున లచ్చిమీద ఉమ్మేసి, బయటవున్న నీళ్ళకుండ దగ్గరకు నడి చాడు-వెనుకనుంచి లచ్చి ఏడుపు మూలుగు వినిపిస్తున్నా లెక్కచెయ్యకుండా!

మైలుదూరం నడచిన తర్వాత రైల్వే లైను ప్రక్కనున్న సిమెంటు అరుగు దాటి వంతెనమీద కూలబడింది వెంకమ్మ. ఆమె మనసంతా వికలమై వుంది. జీవి తంలో ఎక్కడుంది తనకు తృప్తి?

దూరంగా సూరన్న రావటం లీలగా కనుపించింది. వెంకమ్మ ఆలోచనలన్నీ ఆతనివైపుకు మళ్లాయి. లచ్చి ఎంత అదృష్టవంతురాలు? ఇంట్లో ఆమెదే పెత్తనం. సూరన్న పెళ్ళాం మాటకు ఎదురాడడు. తన బ్రతుకే బజారుపాలైంది

వడివడిగా వస్తున్న సూరన్న దగ్గరవుతూ వున్నాడు. అంత దూరాన్నుండే వెంకమ్మను చూశాడు అతను. ఆమె అతనికంట పడగానే మరింత వడివడిగా నడక ప్రారంభించాడు. వెంకమ్మ ఎంత మంచిదీ? అలాటిది తన పెళ్ళాం అయి వుంటే ఎంత బాగుండేదో?! మనసులోనే అనుకున్నాడు.

"ఏంటే ఎంకీ..ఇంటికెళుతున్నావా?" కొద్ది దూరం నుంచే పరామర్శించాడు సూరన్న.

ఆ చోట కూర్చోవటం, సూరన్న రావటం, పరామర్శించటం. అవునన్నట్లు సమాధానం వెంకమ్మ చెప్పటం వా రిద్దరి జీవితంలో చాలా రోజులనుంచి అలవాటైపోయింది

కానీ ఈ రోజు వెంకమ్మ సమాధానం చెప్పలేదు. సమాధానం చెప్పి వుంటే నవ్వుతూ వెళ్ళిపోయే వాడు సూరన్న. అలా జరుగకపోవటంతో ఆమె దగ్గరకువచ్చి, లైన్ క్లియర్ లేని రైలులా ఆగిపోయాడు సూరన్న.

వెంకమ్మ తల దించేసుకుని వుంది. సూరన్న అర్థంకానట్లు 'ఏంటే....ఎంకీ ....అలా వున్నావ్....'' సౌమ్యంగా అడిగాడు, మళ్ళీ ఏదో గొడవ వచ్చిందనే ఊహించుకుంటూ.

అప్పటికీ సమాధానం రాలేదు.

సూరన్న చుట్టుప్రక్కల పరికించాడు. ఎవ్వరూ మసలుతున్న జాడలేదు, మరింత దగ్గరయ్యాడు.

వెంకమ్మ తలెత్తిచూసింది, కళ్ళనిండా నీళ్ళు వూరుతున్నాయి.

ఆమె ఏడ్వటం ఎన్నోమార్లు చూచాడు గానీ, ఈసారి ఏదో ఆప్యాయత, ఆత్మీయత కనుపిస్తుందా కన్నీటిలో అతనికి.

"ఛ.. ఎందుకే .. ఏడుత్తూంటా....'' అంటూనే ఆమెప్రక్కన కూర్చొని, కన్నీరు తుడిచాడు.

వెంకమ్మ బావురు మంటూ అతని భుజాలమీద వాలిపోయింది.

సూరన్నకు మతిపోయింది. తన శరీరానికి ఎన్నాళ్ళనుంచో పరితపించిపోతున్న వెంకమ్మ శరీరం అతుక్కుపోయింది. అతనికి మాటలురావటం లేదు. వణుకుతున్న చేతులతో మరింత దగ్గరకు లాక్కున్నాడు.

"ఎందుకే అంత ఏడుపు....'' అతని స్వరం బొంగురుపోయింది.

"మావా.... ఆడిబాధ పడలేను....'' మెల్లగా అంది వెంకమ్మ.

"మరి . ?'' సూరన్నకు ఏం మాట్లాడాలో తోచటం లేదు.

"నీ యిష్టం....''

గతుక్కుమన్నాడు సూరన్న. కళ్ళు గిర్రున తిరిగినై.

ఎక్కడా కలయిక లేకుండా సమంగా పోతున్న రైలుపట్టాలు ఎక్కడో దూరంగా కలసిపోయినట్లు కనుపిస్తున్నాయతనికి.

"ఒసేయ్ ...ఇక్కడుంటే ఎవరైనా చూస్తారు, తూముకిందకు పోదాం....రా .'' అంటూ లేచాడు.

వర్షాకాలంలో కూడా ఎండుబారి వెలవెలా బోతున్న క్రిందనున్న కాలువ తూములోకి నడిచారిద్దరూ.

(సశేషం)

- భార్యా భర్తలు విడాకులు కోరుతూ కోర్టుకు వెళ్ళారు ఒకర్నొకరు చూసుకోనంత ద్వేషంతో ఉన్నారు. ఎలాగైనా రాజీ చేద్దామని ప్రయత్నించిన న్యాయాధికారి ప్రయత్నాలు వ్యర్థమైనవి, ఇక చేసేది లేక "సరే - మీ మీ ఆస్తిపాస్తులన్నీ చెరి సమానంగా పంచుకోండి.'' అన్నాడు.
"మాతో ముగ్గురు పిల్లలు, భాగాలు ఎలా?'' అన్నది భార్య.
"మీలో మీరే నిర్ణయించుకోవాలి'' అన్నాడు న్యాయాధికారి,
ఆమె ఒక్కక్షణం ఆలోచించి అన్నది : "సరే వొచ్చే సంవత్సరం నాలుగో సంతానాన్ని కని మళ్ళీ వొస్తాము....రావయ్యా ఇంటికి!'' న్యాయాధికారితో అని భర్త చెయ్యి పట్టుకొని బరబరా లాక్కువెళ్ళింది.



మీ ప్రశ్నలకు

శ్రీమతి సూర్యకాంతం

జవాబులు

ప్ర: సూరేకారం గారూ! రేపు దీపావళికి మీరు చాలా అవసరం ఉన్నారు. మీ బరువులో సగం పంపిస్తారా!

తాడాల రామకృష్ణ, పిఠాపురం.

జ: బావుంది. బావుంది అమ్మో! నా బరువులో సగం మీ ఊరే పంపస్తే ఎలా? ఆంధ్రదేశంలో నీ బోటి అల్లుళ్ళూ, అబ్బాయిలూ, తమ్ముళ్ళూ చాలామంది ఉన్నారు. చాలా ఊళ్ళు పంపాలిగా అందుకాస్త గోరుతో గిల్లి పంపుతా. అందుకో అబ్బాయ్. సరేనా. ఏం సరే అను. అదీ అదీ అలా ఒప్పుకోవాలి. అందుకే మంచోడివంటాను దీపావళికి టపాకాయలు తప్పక పంపించూ. మర్చిపోకేం ఉంటామరి.

ప్ర: మై డియర్ అత్తా,

అమ్మా! అని పిలవగానే తల్లి కొడుకును చంకనెత్తుకొని ఆప్యాయతగా పాలిస్తుంది కదా! అలాగే నిన్ను నేను ఇంత ముద్దుగా అత్తా అని పిల్చానుగదా. నీ బిడ్డను నాకిచ్చి పెళ్ళిచేస్తారా. ఇది నీ అల్లుని కోరిక కాదనవుసుమా!

ఎమ్. శంకర రెడ్డి. బెల్లంపల్లి.

జ: నీ అంత వయస్సువాళ్ళకికూడా పాలిస్తారా! పాలుత్రాగే పాపడూ! అప్పుడే పెళ్లిదాకా పోయిందే ఆలోచన! యిక చదువు గిదువు అక్కరలేదు. సరాసరి పెళ్ళి చేసుకుని బిడ్డల్ని కనెయ్యడమే! గుడ్! కలికాలంలే బాబూ.

ప్ర. a. మీరు దొరసానమ్మలా ప్రాక్టీస్ చేస్తే?

b. మీ అంత లావవ్వడానికి ఏం చెయ్యాలండి?

c అమావాస్య, ఆదివారం, అర్ధ

రాత్రి 12 గంటలకు దొంగ ప్రవేశిస్తే -

సి. ఎచ్. రామ్‌ప్రసాద్, బి. జగన్నాథ్
కాశీబుగ్గ.

జ: a. మంచి ప్రాక్ పంపిస్తే తప్పక సంతోషంగా తొడుక్కుంటాను.

b. గంటకు 260 గుంజీలు తియ్యాలి. గంటకి 10 సేర్లు పాలు త్రాగాలి.

c. నువ్వన్నావుగా మీదికి విన్ను దోత్తే పోలా దెబ్బకు పరుగో పరుగు. అవునా!

ప్ర. అత్తయ్యగారు మీకున్నంత హాస్తినాకుంటే నా హాస్తిలో సగం బంగ్లాదేశ్ కు విరాళం ఇచ్చేవాడిని. మీరు బంగ్లాదేశ్ కు విరాళం ఎంత ఇచ్చారో సెలవిస్తారా?

సి. ఎచ్. రామమూర్తి, బెల్లంపల్లి

జ. హస్తి అంటే ఏనుగు నాకు ఏనుగులు లేవు బాబూ ఉంటే ఆలాగే ఇద్దును. అర్ధరూపాయి, విరాళం. అయినా చేసినవి చెప్పకూడదు. దానం ధర్మం వగైరా చెయ్యడమే తప్ప చెప్పకూడదంటారు పెద్దలు.

ప్ర: ఏమండీ! శ్రీమతిగారు ఇదివరకు మీరు నటీమణులు మాత్రమేనా? లేక నిర్మాతలు కూడానా?

వి. జయచంద్ర ప్రకాష్, పలమనేరు.

జ: నటిమణిని మాత్రమే నాయనా.

సినిమా

పద్మనాభమూ!
మిడతంబొట్లూ

అక్టోబరు నెల విడుదలకు గాను వురకలు వేస్తున్న రేఖ అండ్ మురళీ ఆర్ట్స్ వారి "మిడతంబొట్లు" పేరు చెప్పగానే మనకు జ్ఞాపకము వచ్చేది మిడతంబొట్లు లాంటి పద్మనాభం!

శ్రీ పద్మనాభం హాస్యనటుడిగా పరిశ్రమలో ప్రవేశించి, ఆ స్థానాన్ని యీనాటికీ సురక్షితంగా కాపాడు కొంటున్నప్పటికీ, ప్రేక్షకులందరి దృష్టిలో శ్రీ పద్మనాభం స్థానము, హోదా ఒక మామూలు హాస్య నటుని కంటె కొన్ని వందల రెట్లు ఎక్కువ— అందుకు కారణం ఆ వ్యక్తిలో వుండే కళాపిపాస, జ్ఞానంకోసం అన్వేషణ.

తన విజ్ఞాన పరధిని విశాలం చేసుకోవాలని- తన కార్యకలాపాలను విస్తృతం చేసికోవాలని ఆశించిన శ్రీ పద్మనాభం కొన్నేళ్లక్రితం నిర్మాత, కొన్నాళ్ళక్రితం దర్శకుడూ అయాడు.

నిర్మాతగా చాలా చిత్రాలు తీశారాయన. అందులో "దేవత" లాంటి చిత్రాలు కనక వర్షం కురిపించటంతో ఆయనకు కొత్త జీవితం లభించింది.

దర్శకుడుగా యింత వరకు "శ్రీ రామ కథ" "కథానాయక మొల్ల" "మిడతంబొట్లు" చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇందులో "మొల్ల" చిత్రం విజయవంతం అయింది, ఆయనకు మంచి పేరు తెచ్చింది. రేపో, మాపో విడుదల కానున్న "మిడతంబొట్లు" కూడా విజయవంతం అయే సూచనలున్నాయని విన్నవారు కన్నవారు అంటున్నారు.

నటునిగా ఆనందంగా వున్న శ్రీ పద్మనాభం ఎందుకు దర్శకుడయాడు?

"నటునిగా నా ఒక్క పాత్రకే రూపకల్పన చేయగలుగుతాను. కాని దర్శకునిగా అన్ని పాత్రలకు మెరుగులు దిద్దగలుగుతానన్నది ఆశ. ఒక వ్యక్తి చేతిలో యిన్ని పాత్రలు తీర్చిదిద్దబడటం ఎంతో ఆనందదాయకం కదా!' అంటారాయన.

ఇంతవరకు తాము దర్శకత్వం వహించిన మూడు చిత్రాలు గురించి చెబుతూ, "కథానాయిక మొల్ల" విషయంలో చాలా శ్రమ పడవలసి వచ్చిందనీ, ఆ చిత్రం కథ కోసం అందుకు సంబంధించిన ప్రాచీనగాథల కోసం ఎన్నెన్నో ప్రాచీన చారిత్రాత్మక గ్రంథాలు తిరగవేయవలసి వచ్చిందని శ్రీ పద్మనాభం అన్నారు. బహుశా, మొల్ల అంతగా విజయవంతం



శ్రీ పద్మనాభం

కావటానికి శ్రీ పద్మనాభం బహుముఖ ప్రజ్ఞ, కృషి ఎంతగానో దోహదకారి అయివుండొచ్చు.

* * *

పాతాళభైరవి పద్మనాభంకు 1971 పద్మనాభంకూ ఎక్కడా పోలికలేదు. "కృషితో నాస్తిదుర్భిక్షం" అన్న నానుడి నూటికి నూరుపంతులు నిజంచేసిన శ్రీ పద్మనాభం యీనాడు యీస్థాయిని అందు కోగలిగారంటే కేవలం కృషి, చిత్తశుద్ధి మాత్రమే కారణం.

ఇంతవరకు శ్రీ పద్మనాభం దాదాపు 200 చిత్రాల్లో నటించారు. "మాయాలోకం" చిత్రంలో రెండున్నర దశాబ్దాల క్రితం 'కెరీర్' ఆరంభించిన శ్రీ పద్మనాభం ఎన్నెన్నో పాత్రలను పోషించారు. ఆయన వేసిన పాత్రలు ఎంతగానో జనాదరణ పొందాయి.

"ఇన్నింట్లో మీకు నచ్చిన చిత్రం. మీకు నచ్చిన పాత్ర ఏవి?"

"నాకు బాగా నచ్చిన చిత్రం "పాతాళభైరవి" నా పాత్రవరకు నాకు బాగా నచ్చినది యిటీవలి చిత్రం "మాయిలవేల్పు" అంటారు శ్రీ పద్మనాభం.

* * *


శ్రీ పద్మనాభం దర్శక, నిర్మాత అయాక యితర చిత్రాలలో సాధ్యమైనంత తక్కువగానే నటిస్తున్నాడు.

దానికి కారణం ఏమిటి ?

"దానికి కారణం ఒకటే. వచ్చిన చిత్రాలన్నింటిలో నటించాలన్నది నా ఆశయంకాదు. ఉన్నంతలో ముచ్చటైన పాత్రలే వేసి, ప్రజలలో చిరకాలం నిలవాలన్నది నా ఆకాంక్ష" అంటారాయన.

భవిష్యత్తులో కూడా దర్శకుడిగా, నిర్మాతగా, నటుడిగా మూడు హోదాలలో పరిశ్రమలో వుండాలని ఆశిస్తున్న శ్రీ పద్మనాభం, ముమ్ముందు యింకా వినోదాత్మకమైన చిత్రాలనే దర్శకత్వం వహించాలని ఆశిస్తున్నాడు.

' త్త జంట భరణీకుమార్, లత



జగపతి ఆర్ట్సు పిక్చర్సు "దసరా బుల్లోడు" 200 వ రోజు సందర్భంగా మదరాసు 'ఆబట్స్ బరీ' లో జరిగిన ఉత్సవంలో నిర్మాత-దర్శకుడు : శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ B. Sc. కుమారి వాణిశ్రీ.

రెండు ముఖ్య భూమికలు పోషిస్తున్న యీ చిత్రంలో హాస్య పాత్ర మిడతం బొట్లు శ్రీ పద్మనాభం పోషిస్తున్నారు. "విధి చేతులో మనుషులు కీలుబొమ్మలు" అన్న సందేశం యీ చిత్రానికి ఒక ముఖ్యోద్దేశం.

జానపధాలు బాక్సాఫీస్ దగ్గర పల్టీలు కొడుతున్న యీ రోజుల్లో "మిడతం బొట్లు." కేవలం జానపదంగా గాక, ఒక కొత్త తరహా వినోదంగా ప్రేక్షకులను ఆకర్షిస్తుందనటంలో అతిశయోక్తిలేదు.

సెప్టెంబర్ 11 న సి. ఐ. డి. రాజు వస్తున్నారు!

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి 'సి ఐ డి. రాజు' చిత్రం సెప్టెంబర్ 11 న విశాలాంధ్ర అంతటా విడుదల కానున్నది, శ్రీ విఠలాచార్య కథ. సమర్పణలతో. శ్రీ బి. వి. శ్రీనివాస్ నిర్మాతగా శ్రీ ... పబడిన దా ... దర్శకత్వాన నిర్మి... యీ చిత్ర... అన్నపూర్ణ ఫిలింసుద్వారా ఆంధ్రప్రదేశ్



డి. వి. ఎన్. వారి "చిన్ననాటి స్నేహితులు"లో
వాణిశ్రీ. శోభన్‌బాబు

లోనూ, భానూ మూవీస్ ద్వారా ఓల్డు మైసూర్‌లోనూ విడుదల కానున్నది.


విజయచంద్ర, విజయలలిత, జ్యోతి **లక్ష్మి**, రాజబాబు, సత్యనారాయణ, **నాగయ్య**, ముక్కామల, రావు గోపాల **రావు**, పి, హెచ్. కృష్ణమూర్తి. కె. వి. **చలం**, జయచంద్ర, సాయికుమారి, కల్పన, వనజ. ప్రభృతులు నటించిన ఈ **చిత్రానికి ప్రఖ్యాత** నవలా రచయిత శ్రీ **టెంపోరావ్** సంభాషణలు వ్రాశారు. **సంగీతం**: సత్యం. కూర్పు. గోవింద స్వామి. ప్రెస్ రిలేషన్: గోటేటి శ్రీ రామారావు.

'తాసిల్దారుగారి అమ్మాయి'

సత్య చిత్రవారి 'తాసిల్దారుగారి అమ్మాయి' యిప్పటికి పద్నాలుగు రీళ్ళ చిత్రం పూర్తయింది. చిత్రంలోని ఆరు పాటలలో మూడు పాటలు చిత్రీకరించబడ్డాయి. ఇందులో రెండు పాటలు శోభన్‌బాబు. జమునలపై చిత్రీకరించారు.

శ్రీ కె. యస్. ప్రకాశరావు దర్శ


SBR PICTURES
నా తమ్ముడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
నిర్మాత: సూరవరపు భాస్కరరావు
రచన: ఆచార్య ఆత్రేయ
సంగీతం: పెండ్యాల
NAVRANG




కేంద్ర ప్రభుత్వపు డిప్యూటీ ఎడ్యుకేషన్ మినిష్టరు శ్రీ డి పి యాదవ్ నుండి అవార్డు అందుకుంటున్న "మనసు జారితే " నాటక రచయిత శ్రీ విజయబాబు నవంబరు 'జ్యోతి' సంచిక నుంచి వీరి నాటకం దారావాహికంగా ప్రచురితమవుతుంది

కత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శోభన్ బాబు, జమున, చంద్రకళ నాగభూషణం, రాజబాబు, రావి కొండలరావు, సాక్షి రంగారావు నిర్మల, ఝాన్సీ, నూతన నటి వరలక్ష్మి మొదలగు వారు నటీ నటులు

శ్రీయుతులు సత్యనారాయణ, సూర్య నారాయణగారలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం కె వి మహాదేవన్ ఛాయ ఎస్, వెంకటరత్నం ఆర్టు మోహన్ సహకార దర్శకుడు రాఘవేంద్ర రావు, శేఖర్, వి సత్యనారాయణరెడ్డి,

అక్టోబరు మాసంలో ఈ చిత్రం లక్ష్మి ఫిలింస్‌ద్వారా విడుదలకానున్నది


తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు
శ్రీ వేంకటేశ్వర వైభవం
సమర్పణ: దర్శకత్వం: వ్యాఖ్యాత: లీజ్ రైట్స్:
M చంద్రమౌళిరెడ్డి - PD ప్రసాద్ - K జగ్గయ్య - డాల్టన్ పిక్చర్స్
లక్ష్మీ ఫిలింస్

షర్మిలా టాగోర్‌తో ఇంటర్వ్యూ!

నిజాలు మాత్రమే చెప్పండి! అబద్ధాలు చెప్పకండి!

[ప్రఖ్యాత హిందీ తార షర్మిలా టాగోర్ చాలా విచిత్రమైన నటి. బెంగాలీలో, రవీంద్రనాథ టాగోర్ మనుమరాలిగా పుట్టి, అటు బెంగాలీ చిత్రాల్లోను, యిటు హిందీ చిత్రాల్లోను నటిస్తుంది. ఒకవర్గం ప్రేక్షకులలో ఆమె, తాను నటించిన "ఈవెనింగ్ ఇన్ పారిస్" వంటి అర్ధనగ్న చిత్రాలతో ప్రసిద్ధి కెక్కినా, మరోవర్గం ప్రేక్షకులలో "ఆరాధన", "అనుపమ" వంటి చిత్రాల ద్వారా ఖ్యాతి గాంచింది. "జ్యోతి" కోసం ప్రత్యేకంగా జరుపబడిన ఈ యింటర్వ్యూ....]

విలేఖరి: ముందుగా ఒక్కమాట. ఏవేవో జవాబులు యివ్వటం యీనాడు తారలందరికీ రివాజు అయిపోయింది. మీరు కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పకపోయినా ఫరవాలేదు గాని, అసత్యాలు, అతిశయోక్తులు మాత్రం పలుకవద్దని కోరుతున్నాను.

షర్మిలా: నా వరకు నాకు అతిశయోక్తులకు తావులేదు. మీకు నచ్చని జవాబులు ప్రచురించకండి.

ప్రశ్న: క్రికెట్ స్టార్ పటౌడీ నవాబును పెళ్ళాడారు గదా! అతను మిమ్మల్ని ప్రేమించాడా? మీరు అతణ్ణిప్రేమించారా? ముందు ఎవరు ప్రేమించారు?

జవాబు: చాలాకాలంగా నేను పటౌడీ అభిమానిని. అలాగే ఆయన కూడా నా చిత్రాలు చూస్తారు. అలా అభివృద్ధి చెందింది మా ప్రేమ.

ప్ర: నవాబుకు ఒకకన్ను లేదటగా!

జ: అంతకంటె పెద్ద హృదయం వుంది.

ప్ర: మీ అబ్బాయిది ఎవరిపోలిక?

జ: అందం నాది, తత్వం మా వారిది.

ప్ర: మీకు క్రికెట్ వచ్చా?

జ: కొద్దో గొప్పో వచ్చు.

ప్ర: మీ వారికి సినిమాల్లో నటించాలనే సరదా వుందా?

జ: నటించటం మాట దేవుడెరుగు. చూడాలన్న సరదాకూడా తక్కువే.

ప్ర: 'ఈవెనింగ్ ఇన్ పారిస్' అనే చిత్రంలో నటించి, మీ నిర్మాతకు దుస్తుల ఖర్చువిషయంలో చాలా పొదుపు చేశారుట?

జ: లాభాలుకూడా బాగానే వచ్చాయి.

ప్ర: మీ అసలుపేరు?

జ: షర్మిలా టాగోర్, కాని అంతా నన్ను రింకూ అని పిలుస్తారు.

ప్ర: మిమ్మల్ని చాలామంది 'సెక్స్ సింబల్' అంటారు గదా?

జ : అనికోశవ్వంది దానివలన నాకు లాభమూ లేదు నష్టమూ లేదు.

ప్ర : మీకు బెంగాల్ చిత్రంలో నటించటం యిష్టమా? లేక హిందీ చిత్రాల్లో నటించటం యిష్టమా?

జ : పేరుకోసం బెంగాల్ చిత్రాల్లోను, డబ్బుకోసం హిందీ చిత్రాల్లోను నటిస్తాను.

ప్ర : నిజంగా మీ వయస్సెంతో చెప్తారా?

జ : సుమారు పాతిక.

ప్ర : మీ అభిమాన దర్శకుడెవరు?

జ : సారీ. చెప్పలేను. తక్కినవారికి కోపాలొస్తాయి.

ప్ర : మీ యింట్లో అల్లాను పూజిస్తారా? రాముణ్ణి పూజిస్తారా?

జ : మా యింటికొచ్చి చూడండి.

ప్ర : మీకు భారతీయ నాగరికత అంటే యిష్టమా? పాశ్చాత్య నాగరికత అంటే యిష్టమా?

జ : రెండూ! అదికొంత ఇదికొంత.

ప్ర : మీకు సొట్టబుగ్గలన్నా యన్న ఆక్షేపణ వినేవుంటారు?

జ : నా అభిమానులు నా అందానికి ఆ సొట్టబుగ్గలే కారణం అంటారు.

ప్ర : మన సంఘంలో 'సెక్స్' ఒక రకంగా నిషేధం. ఎందుచేత?

జ : 'సెక్స్' నిషేధం అని నేను అనుకోను. అశ్లీలత మాత్రం నిషేధమే.

ప్ర : మీ రేం చదివారు?

జ : స్కూల్లో చదివింది తక్కువే. ఆ తరువాత సంఘంలో ప్రతి రోజూ నేర్చుకున్న విద్య బాగానే వుంది.

ప్ర : భారతీయ చిత్రాలు మీకు నచ్చుతాయా?

జ : మన నిర్మాతలు కేవలం డబ్బు కోసమే యీ వృత్తి కొనసాగించినంత వరకు నాకు నచ్చవు.

ప్ర : కళాత్మక చిత్రాలు తీసే సత్యజిత్ రాయ్‌లాంటి వారుమాత్రం డబ్బుతో పనిలేకుండా చిత్రాలు తీస్తున్నారని మీ రంటే, అది మీ భ్రమే అవుతుంది.

జ : సత్యజిత్‌రాయ్ గారి విషయం వేరు. ఆయన తీసిన చిత్రాలు కొన్ని డబ్బు చేసుకున్నాయి. కొన్ని చేసుకోలేదు. అయినా ఆయనలో ఆ కళాపిపాస రవంతయినా చలించలేదు.

ప్ర : మీరు యిటీవల చూసిన మంచి చిత్రం ఏది?

జ : బెంగాలీలో శ్రీ సత్యజిత్ రాయ్ తీసిన "ప్రతిద్వంది" అనే చిత్రం నాకు నచ్చింది.

ప్ర : మీ భవిష్యత్తు గురించి ఏమి ఆలోచించారు?

జ : అదేపనిగా ఆలోచించవలసిన గడ్డు స్థితిలో నా భవిష్యత్తు ఉందని నేను అనుకోవటం లేదు.

ప్ర : యావజ్జీవితం సినిమాల్లో నటిస్తారా?

జ : లేదు. మరి కొన్నాళ్ళుమాత్రమే

ప్ర : మీరు సినిమాల్లో నుంచి విరమించే రోజు వస్తే ఏం చేస్తారు?

జ : ఏమీ చేయను. ఆయన ఆడే 'క్రికెట్ మాచ్'లు చూస్తూ ఆనందంగా, హాయిగా కాలం వెళ్ళబోస్తాను.


డైరెక్టర్: కె.యస్.ఆర్.దాస్
సంగీతం: సత్యం, కెమెరా: కన్నప్ప